
జనగామ జిల్లా

సమగ్రాభివృద్ధికి చర్యలు

అందరి సహకారంతో అభివృద్ధి దిశగా జనగామ

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

వివరాలు 2లో...



'జనగామ జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం. అందుకనుగునంగా అధికారులు, సిబ్బందిదో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్ధేశం చేస్తున్నాం. రైతురుణ మాఫీ మొదటి, రెండు విడతల్తో అర్హులకు అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం. రైతులకు సబ్సిడీ విత్తనాలు, రైతు బంధు పథకం జీవిత బీమా పథకం , తదితరవి అర్హులైనం అందరికి అందజేస్తున్నాం.' అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివరించారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పలు విషయాలు వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

నవతెలంగాణ-జనగామ

పాలకుర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా...

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

వివరాలు 2లో...

పాలకుర్తిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం
- ప్రతీ ఎకరాకు సాగు నీరు అందిస్తా
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం
- పర్యాటక పనులను అర్ధాంతరంగా మధ్యలోనే వదిలేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

బిఆర్ఎస్ పాలకుల తప్పిదాలే పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, రైతులకు శాపాలుగా అరాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రజల గొంతుకగా నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ పేదలకు కార్మిక వర్గాలకు కరదీపికగా నిలుస్తున్న ప్రజాపత్రిక 'నవ తెలంగాణ' దినపత్రికకు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం 'నవతెలంగాణ'తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే కమిషన్ల కక్కుర్తికోసం సుమారు 20ఏళ్లుగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తికాలేదని ఆరోపించారు. పాలకుర్తి, చెన్నూరురిజర్వాయర్ల పేరుతో ఓట్లు దండుకొని మూడు పర్యాయాలు పాలకుర్తి నియోజకవర్గాన్ని పాలించారు తప్ప చేసింది మాత్రం శూన్యమన్నారు. పాలకుర్తి నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తిచేసి నియోజకవర్గ రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. ప్యాకేజీ 6 లో పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లతో పాటు వరద కాలువ, ఉపకాలువ పనులు పూర్తి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. 15 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు మోక్షం కలగలేదని, తొర్రూరు మండల కేంద్రంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు దష్టి పెట్టలేదని అన్నారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే లక్ష్యమన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు కార్పోరేట్ వైద్యం తరహాలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సహకారంతో తొర్రూరు మండలంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ ఫౌండేషన్ సొంతస్థలం70 ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టి అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీకి సాహసపేతమైన నిర్ణయం తీసుకొని రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేసి రైతుల మన్ననలు పొందిన ఏకైక ప్రభుత్వం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

రుణమాఫీలో దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని ,విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయిలో నాణ్యమైన విద్యను అందించేందుకు పాలకుర్తి నియోజకవర్గానికి సమీకత గురుకుల పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉండని తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పుల మండలాలతో పాటు స్టేషన్ మండలంలో జె.చొక్కారావు దేవాదులవరద కాలువల మరమ్మతుకు తమ సొంత ఖర్చులతో చెట్లను తొలగించి రైతాంగానికి సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. పర్యాటక పనులను పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాని దేనని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పాలకుర్తి నియోజకవర్గం లోని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని సర్వతో ముఖాబి. వృద్ధిగా అభివద్ధి చేసి, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రానికే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు.

సిటీస్కానర్ మరమ్మతులకు గ్రహణం

- కమిషన్ల కక్కుర్తితో అధికారుల నిర్లక్ష్యం
- ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు రిఫరల్ చేస్తున్న వైద్యులు
- డబ్బులు చెల్లించలేక అవస్థలు పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత ఐదేళ్లుగా సిటీ స్కానర్ పనిచేయడం లేదు. దీంతో పట్టణంలోని ప్రైవేట్ సిటీ స్కానింగ్ సెంటర్ల నిర్వహణ డబ్బులు దండుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఐ ఏరియా ఆసుపత్రి నుండి జిల్లా ఆస్పత్రిగా అప్గ్రేడ్ అయినప్పటికిని ఆ స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని విమర్శలు ఉన్నాయి. జిల్లా ఆస్పత్రికి జిల్లాలోని నలుమూలలతో పాటు సిద్దిపేట, యాదాద్రి సూర్యపేట జిల్లాల ల ప్రాంతాల పలు గ్రామాల నుంచి ప్రజలు వైద్య శివాల కోసం వస్తుంటారు. వీరికి ఆశించిన వైద్య సేవలు అందడం లేదు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స తప్ప చిన్న దానికి కూడా వరంగల్ హైదరాబాదుకు రెఫరల్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనికి తోడుగా ఆసుపత్రిలో గత ఏడు సంవత్సరాలుగా సిటీ స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు.

డబ్బులు దండుకుంటున్న ప్రైవేట్ సిటీ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు...

జిల్లా ఆస్పత్రిలో ఉన్న సిటీ స్కానింగ్ మిషన్ పనిచేయకపోవడంతో సిటీ స్కాన్ అవసరం ఉన్న రోగులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రతి చిన్న దానికి కూడా సిటి స్కాన్ నిర్వాహకులు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఆస్పత్రుల్లోని సిటీ స్కాన్ మిషన్ పనిచేయకపోవడంతో ప్రైవేటులో పుట్టగొడుగుల స్కానింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు నిర్మించిన అధిక ధరలతో పేద ప్రజలు అవస్థలు పడుతున్నారు.

మిషన్ కక్కుర్తి కోసం వైద్యుల రిఫరల్...

కమిషన్ల కక్కుర్తి కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తహతహలాడుతున్నారు. అవసరం ఉన్న లేకున్నా సిటి స్కాన్ కోసం వైద్యులు రిఫరల్ చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. రోగిని సిటీ స్కానింగ్ కోసం రిఫర్ చేసిన డాక్టర్‌కు కనీసం రూ.1000 కి రూ. 300 కమిషన్ అందుతుంది. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తమఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

అనేకమార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం...

సిటీ స్కాన్ కోసం పేద ప్రజలు డబ్బులు చెల్లించలేని పరిస్థితిని చూసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిటీ స్కాన్ రిపేర్ కోసం అనేకమార్లు ఆందోళన చేపట్టారు. స్కానింగ్ మిషన్ ను రిపేర్ చేయించి పేదప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలని అ నేక విన్నవించ్నిప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. గత ఏడు సంవత్సరాల నుండి ఇదే బతుకమ్మ నెలకొంది.

ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి : ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య



జిల్లా ప్రభుత్వఏరియా ఆస్పత్రిలో వెంటనే సిటీ స్కానింగ్ మిషను ఏర్పాటు చేయాలి. జిల్లా ఆస్పత్రికి జిల్లాలోని పలు గ్రామాలతోపాటు ఇతర జి ల్లాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం వస్తారు. గత ఏడేళ్లుగా స్కానింగ్ సేవలు లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. పేదలు స్కానింగ్ కోసం డబ్బులు చెల్లించలేక వైద్యానికి దూరమవుతున్న పరిస్థితి కూడా ఉంది.

అనేకమార్లు సిటీ స్కానింగ్ కోసం విన్నపాలు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యం అని చెప్పవచ్చు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు స్పందించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ను వెంటనే ఏర్పాటు చేయాలి.

జనగామ జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

- అందరి సహకారంతో అభివృద్ధి దిశగా జనగామ
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లా ప్రజల, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు అధికార సిబ్బంది సహకారంతో అభివృద్ధి దిశగామా జిల్లా ముందుకు సాగుతుం దన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలు ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతిసంక్షేమ పథకాలు ప్రజలకు అందెందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలోని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేందుకు చర్యలు సాగుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యంతో పాటు వ్యవసాయరంగంలో ప్రభుత్వం తీసుకు వస్తున్న పలు నూతన మార్పుల ఫలితాలను ప్రజలకు అందిస్తున్నాం.

వ్యవసాయ శాఖ ప్రగతి నివేదిక..

రైతురుణ మాఫీ : రైతులను అప్పుల బాదనుండి ఋణ విముక్తి చేయుట కొరకు రైతు రుణమాఫీ కింద రెండు విడతలలో రూ.1.5 లక్షల వరకు ఋణం కలిగిన 43793 మంది రైతులకు రూ.330 కోట్ల34 లక్షలు మాఫీ చేయనైనది. మూడు విడుదల లో క్రమంగా పూర్తిస్థాయితో రైతు రుణమాఫీ పథకం ప్రయోజనాలను జిల్లా రైతులు పొందనున్నారు.

సబ్సిడీ విత్తనాలు : వానాకాలం రైతులకు భూసారం పెరుగుదల కొరకు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగ విత్తనాలను 2247 మంది రైతులకు, 1148.7 క్వింటాళ్ళ, 64 లక్షల 9 వేల రూపాయల సబ్సిడీతో పంపిణీ చేశారు.

రైతు బంధు పథకం : రైతులకు పంట పెట్టుబడి సహాయం క్రింద యాసంగి పంట కాలానికి 179735 మంది రైతులకు 202.04 కోట్ల రూపాయలు ఇవ్వనైనది. రైతు

జీవిత బీమా పథకం : రైతు భీమా పథకం ద్వారా 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల చనిపోయిన 503 మంది రైతు కుటుంబాలకు.25 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది.

విద్యాశాఖ ప్రగతి నివేదిక : సమాజ అభివృద్ధిలో మూలం విద్యా అని ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తూ అన్ని వర్గాల పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఆంగ్ల విద్య బోధనతో పాటు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నారు. జనగామ జిల్లాలో పాఠశాల విద్యాశాఖ కింద 641 పాఠశాలలు వివిధ యాజమాన్యం కింద నిర్వహింపబడుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్‌పాఠశాలలు, బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ తదితర పాఠశాలలో మొత్తం 75135 విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా 4వ స్థానంలో నిలిచింది.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు

మన జిల్లాలో 536 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ లను ఏర్పాటు చేసి 291 పాఠశాలలను గుర్తించి 9కోట్ల 38 లక్షల 72 వేలతో 278 పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్స్, విద్యుదీకరణ పనులు, మైనర్స్ రిపేర్స్, బాలికలకు నూతన టాయిలెట్స్ నిర్మాణం పనులను పూర్తి చేశాం. మిగతా 13 పాఠశాలల్లో పనులు తుది దశలో ఉన్నాయి. డిజిటల్ విద్య అమలు పరచేందుకు 125 పాఠశాలలను ఎంపిక చేసి ఫేజ్-1,2 లలో 399 ఐఎఫ్‌పి బోర్డ్‌లను ఏర్పాటు చేయడం జరిగినది.

ఏకరూప దుస్తులు : ఈ విద్యా సంవత్సరంలో 32,965 మంది విద్యార్థులకు 2 జతల చొప్పున ఏకరూప దుస్తులు కుట్టించుటకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా వారు 65,930 యూనిఫామ్‌లు కుట్టి రూ.49,44,750లు ఆదాయం పొందారు.

బడిబాట : విద్యార్థుల నమోదును పెంచడానికి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2024-25 విద్యా సంవత్సరానికి 2024 జులై 31న జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో బడిబాటను ప్రారంభించగా ఈ విద్యా సంవత్సరంలో అదనంగా 5,893 మంది విద్యార్థులు నమోదయ్యారు.

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు : జిల్లాలో 497 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి లభించగా, 777 మంది ఉపాధ్యాయులకు బదిలీ జరిగినది.

అక్రమ భూ పట్టాలపై అధికారుల సర్వే...

- శ్రీపతిపల్లిలో కబ్జాకు గురైన భూములపై విచారణ -ఎమ్మెల్యే కడియం ఆదేశంతో కదిలిన అధికారులు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

"అక్రమ భూ పట్టాలను రద్దు చేయాలి" అనే శీర్షికన నవతెలంగాణ లో ప్రచురితమైంది. ఈ విషయమై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియ మొదలుపెట్టారు. చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలో 1990 - 91లో భూమిలేని నిరుపేదలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరించి భూములు ఇచ్చిందని, సర్వే నంబర్ 44, 45, 61, 62, 63, 66, 68,69- ఏ సర్వే నంబర్ లోని సీలింగ్ భూమిని తమకు ఒక్కో ఎకరం చొప్పున 40మంది కుటుంబాలకు ఇచ్చారని తెలిపారు. గతంలో ఈభూమిలో తమ కుటుంబీకులు వ్యవసాయం చేసి అపరాలు కూడా పండించారని, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక, పూట గడవకపోవడంతో బ్రతుకుతెరువు కోసం వలసలు వెళితే ఇంతటి అన్యాయం జరిగిందని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని బాధితులు నీల రాజు, నీల లింగయ్య పోతుగంటి పోషయ్య బుధవారం విలేకరులతో మాట్లాడారు. తాము పండించే పంటసాగు కూడా ధ్వంసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. తమ భూసమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు సహకరించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.





పర్యాటకరంగ కేంద్రంగా పరుగులు తీస్తున్న పాలకుర్తి







- పర్యాటకరంగా కేంద్రాలుగా పాలకుర్తి, బమ్మెర, వల్మిడి
- రూ. 22.50 కోట్లతో అభివృద్ధి
- మహాకవుల స్మృతిలో టూరిజం హబ్
- పర్యాటకంగా సాహితి క్షేత్రాలు
- పనుల పూర్తికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

పర్యాటక రంగ కేంద్రంగా పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించేందుకు పాలకుర్తి పరుగులు తీస్తుంది. మహాకవుల స్మృతిలో పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. సాహితీ వేత్తలు కళాకారులు మేధావులకు పుట్టినిల్లు పాలకుర్తి. మహా భాగవతాన్ని తెలుగు లోగిళ్ళకు పరిచయం చేసిన సహజకవి పోతన రామాయణాన్ని రచించిన వాల్మీకి మహాముని పుట్టిన గడ్డ రెండో భద్రాద్రిగా పేరుందిన వల్మిడి సాహితీ సౌంభాలను వెదజల్లిన పాలకుర్తి తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు పుట్టినగడ్డ అన్ని కలగలిగిన పాలకుర్తి ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివద్ధి చెందుతుంది. జనగామ జిల్లాను పర్యాటకంగా మార్చే క్రమంలో జనగామ జిల్లాలోని పెంబర్తి, క్విలాశాపూర్, జఫర్‌గడ్‌తో పాటు పాలకుర్తి, వల్మిడి, బమ్మెర ప్రాంతాలను టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేసేందుకు 2018 ఏప్రిల్ 28న శ్రీకారం చుట్టారు. జనగామ జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రూ.40 కోట్ల నిధులను మంజూరు చేశారు. టూరిజం ప్యాకేజీలో పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పాలకుర్తికి రూ.10 కోట్లు, బమ్మెరకు రూ.7.50 కోట్లు, వల్మిడికి రూ.5 కోట్ల నిధులను కేటాయించారు. పర్యాటక పనులు పూర్తి చేసి టూరిజం హబ్‌గా తీర్చి దిద్దేందుకు అధికారులతో పాటు కాంట్రాక్టర్లు అహర్నిశలు కృషి చేశారు. పర్యాటక పనుల్లో బమ్మెరను బాసర తరహాలో అభివృద్ధి చేసి అక్షరాభ్యాస కేంద్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. 2018 సెప్టెంబర్ 10న రూ. 7.50కోట్లతో టూరిజం ప్యాకేజీ లోని పర్యాటక పనుల్లో పోతన స్మృతి వనం, పోతన సమాధి పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. మహాకవుల పుట్టినిల్లు పాలకుర్తి, బమ్మెర, వలిమిడి ప్రాంతాల్లో పర్యాటక పనులు వేగంగా జరగడంతో పర్యాటకరంగం దిశగా పాలకుర్తి ప్రాంతం అడుగులు వేసింది. బమ్మెరలో పోతన స్మారక మందిరం, పాలకుర్తిలో సోమనాథుడి కళ్యాణ మండపం, వల్మిడీలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం పురోగతిని సాధించడంతో పాటు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా జిల్లాలోని పాలకుర్తి, బమ్మెర, వల్మిడి, జఫర్‌గడ్, పెంబర్తి, ఖిలాషాపురంలో గల సాహితీ క్షేత్రాల్లో పర్యాటక పనులు ముమ్మరంగా పూర్తికావడంతో పర్యాటకుల సందర్శనానికి పనులు పురోగతికి నిదర్శనంగా ఉన్నాయి. బమ్మెరలో ఫుడ్‌కోర్టు భవనంతో పాటు అక్షరాభ్యాస కేంద్రం, పోతన హంపి థియేటర్, సమాధి వద్ద అభివద్ధి పనులు వేగంగా జరిగాయి. పాలకుర్తిలో కళ్యాణ మండపం తో పాటు ఆలయ అభివద్ధి, సోమనాథ మెమోరియల్ ట్రస్టు పనులు పూర్తయ్యాయి. వలిమిడి ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావడంతో 2023 సెప్టెంబర్ 4న ఆలయాన్ని ప్రారంభించారు.

బమ్మెరలో టూరిజం పనులను పూర్తిచేయాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పర్యాటకుల సందర్శన కోసం టూరిజం ప్యాకేజీలో బమ్మెరలో పర్యాటక పనులను వెంటనే పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. సాహితీ వేత్తలకు, కవులకు, కళాకారులకు పాలకుర్తి ప్రాంతం పుట్టిని ల్లుగా మారిందన్నారు. 30 శాతం పనులు మాత్ర మే బమ్మెరలో మిగిలి ఉన్నాయని ఫలిత గతిన పూ ర్తి చేసేందుకు దృష్టి పెట్టాలని సూచించారు. పో తన విగ్రహఏర్పాటుతోపాటు అక్షరాభ్యాస కేంద్రా నికి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలకుర్తి ప్రాంతం పర్యాటకంగా అభివద్ధి చెందితే తెలంగాణకు, ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. పనుల పురోగతిలో జా ప్యం జరగకూడదు అని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సహ కారంతో పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటకకేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తి
- కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. 9 వ సంతాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగుడుతున్న కార్మిక కర్షక పేద వర్గాల దినపత్రిక నవ తెలంగాణకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నవతెలంగాణతో మాట్లాడుతూ బిఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకా రంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను స్థానికసంస్థల ఎన్నికల్లో ఎగురవేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు స్థాయి నుండి మండల, నియోజకవర్గ స్థాయి వరకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సైనికులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపయోగించేది లేదని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఉన్నారని తెలిపారు.

ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి ప్రత్యేక గౌరవ దక్కే విధంగా కృషి చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లే విధంగా కార్యకర్తలు, సోషల్ మీడియా విస్తతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. పార్టీ కోసం కార్యకర్తలందరూ సమన్వయంగా పనిచేయాలని, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ప్రత్యక్ష, పరోక్షంగా నిలిచిన కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

స్టేషన్ ఘన్‌పూర్ సీఐ జి. వేణు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్రం కొత్త రూల్స్ ప్రవేశపెట్టిందని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు కఠినతరంగా ఉంటాయని స్టేషన్ ఘన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు. 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలి పారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక 'నవతెలంగాణ'. నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి, అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక 'నవతెలంగాణ'. బడుగులు, కార్మిక, కర్షక పక్షపాతిగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక 'నవ తెలంగాణ'కు 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది, విలేకరులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

అమలులోకి వచ్చిన కొత్త రూల్స్

సాధారణ నేరం : మునుపటి జరిమానా రూ.100, ప్రస్తుత జరిమానా రూ.500లు

రెడ్‌లైట్ ఉల్లంఘన : మునుపటి జరిమానా రూ.100, ప్రస్తుత జరిమానా రూ.500లు

అథారిటీ ఆదేశాల ధిక్కరణ : అధారిటీ, ఆదేశాలను ధిక్కరించడం మునుపటి జరిమానా రూ. 500, ప్రస్తుత జరిమానా రూ.2వేలు

డ్రైవింగ్ లైసెన్స్ : లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ మునుపటి జరిమానా రూ. 100, ప్రస్తుత జరిమానా రూ.5వేలు

అతివేగం : అతివేగం మునుపటి జరిమానా రూ. 400, ప్రస్తుత జరిమానా రూ.1000లు

ప్రమాకర డ్రైవింగ్ : ప్రమాదకరమైన డ్రైవింగ్ మునుపటి జరిమానా రూ. 1000, ప్రస్తుత జరిమానా రూ.5వేలు

మద్యం మత్తులో డ్రైవింగ్ : మద్యం ప్రభావంతో డ్రైవింగ్ మునుపటి జరిమానా రూ.2వేలు, ప్రస్తుత జరిమానా రూ.10వేలు

రేసింగ్ : రేసింగ్, స్పీడింగ్ మునుపటి జరిమానా రూ.500లు, ప్రస్తుత జరిమానా రూ.5వేలు

హెల్మెట్ ధరించకపోతే : హెల్మెట్ ధరించకపోవడం మునుపటి జరిమానా రూ.100 ప్రస్తు త జరిమానా రూ.1000, మూడు నెలలైతే లైసెన్స్ రద్దు

సీటుబెల్టు : సీటు బెల్టు ధరించకవడం మునుపటి జరిమానా రూ.100, ప్రస్తుత జరిమానా రూ.1000లు

అత్యవసర వాహనాల నిరోధన : అత్యవసర వాహనాలు నిరోధించడం మునుపటి జరిమానా నిర్దిష్ట జరిమానా లేదు. ప్రస్తుత జరిమానా రూ.10వేలు

ట్రిపుల్ రైడింగ్ : ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ జరిమానా రూ.1200లు

డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడితే : డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఉపయోగించడం.. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు జరిమానా పెంపు

ఓవర్‌లోడ్ : ద్వి చక్ర వాహనాలపై ఓవర్ లోడ్ మునుపటి జరిమానా రూ.100 ప్రస్తుత జరిమానా రూ.2వేలు

ఇన్సూరెన్స్ : ప్రమాద బీమా లేకుండా వాహనం నడిపితే మునుపటి జరిమానా రూ.1000లు ప్రస్తుత జరిమానా రూ.2వేలుగా తెలిపారు.

ప్రమాదకరంగా కరెంట్ తీగలు చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-తరిగొప్పుల



ప్రమాదకరంగా మారిన విధ్యుత్ లైన్ అని తెలిసిన పట్టించుకొని విధ్యుత్ శాఖాధికారుల కారణంగా ప్రజలు గాలితో కూడిన వర్షం కురిసినప్పుడు భయంతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాకాలం కావటంతో కరెంట్ తీగల నుండి చెట్లకు విద్యుత్ సరఫరా సులభంగా పాకుతుంది.మండల పరిధిలోని అక్కరాజుపల్లి బస్ స్టాండ్ నుండి గ్రామంలో గల మూడు బాటల వరకు దాదాపు కిలో మీటరు మేర రోడ్డు పక్కన గత ప్రభుత్వం హరిత హరం లో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి త్రీ పేజ్ విద్యుత్ తీగలు చెట్లకు ఆనుకుని ఉన్నాయి. త్రీ ఫేజ్ విద్యుత్ తీగలు కావడంతో గాలి వేసిన, వర్షం కురిసిన చెట్ల కదలికలకు విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి మంటలు ఏర్పడుతున్నాయి. కావున ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విధ్యుత్ వైర్ల బారిన మూగ జీవాలు పడితే అవి మరణించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. సంబంధిత విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న తాకలాలు లేవు. ఎటువంటి మానవ, పశు ప్రమాదం చోటు చేసుకోక ముందే సంబందిత అధికారులు శ్రద్ధ వహించి విధ్యుత్ వైర్లను సరిచేయాలని స్దానికులు కోరుతున్నారు.

ప్రజలకు రుణపడి ఉంటా : మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

అభివృద్ధే ప్రధాన లక్ష్యం - గ్రామాల్లో ప్రత్యేక గ్రంథాలయాల ఏర్పాటు



నవతెలంగాణ-లింగాలఘనపురం

నాకు రాజకీయ జన్మనిచ్చిన లింగాల ఘనపూర్ మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని మండల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా సేవలందిస్తానని గ్రామీణ పల్లె ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు విద్యాభ్యాసం కోసం గ్రామాలలో సొంత ఖర్చులతో ప్రత్యేక గ్రంథాలయాలను ఏర్పాటు చేశామని తాజా మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి 'నవతెలంగాణ'తో మాట్లాడారు. జెడ్పీటీసీగా ప్రజలు ఎన్నడూ లేని విధంగా నన్ను గెలిపించినందుకు కతజ్ఞుడే ఉంటాను. ఈ ఐదేళ్లకాలంలో నా శక్తి వంచన మేరకు నా సేవలు అందించాను. సుమారు రూ.1 కోటితో అభివృద్ధి కార్యక్రమాలు నా నిధుల ద్వారా చేశాం. అంతే కాకుండా అన్ని గ్రామాల్లో సర్పంచ్ లకు వెన్నుదన్నుగా ఉంటూ సుమారు రూ.3 కోట్లకు పైచిలుకు (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా సీసీ రోడ్లు మంజూరు ఇప్పించటం గానీ, కమ్యూనిటీ భవనాలు ఇప్పించటం వంటి పనులు తీసుకువచ్చాను. ముఖ్యంగా గ్రామాల అనుసంధానం కొరకై బీటీ రోడ్ల మంజూరి ఇప్పించడంలో నేను ప్రముఖ పాత్ర పోషించిన విషయం తెలిసినదే. చాలా మంది నిరుపేదలకు వైద్యంఅందించే విషయంలో ఎల్ఓసీలు, సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించడం కోసం తన వంతు కృషి చేశానన్నారు.

మండలంలో జిడికల్‌లో స్వయంభుగా వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ వీరాచల శ్రీరామచంద్రస్వామి దేవస్థానం పనులు సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకురావడం జరిగిందని ఇంకా అభివృద్ధి పనులు ఉన్నాయి.యువత భవిత కోసం స్వంత ఖర్చులతో ఓపెన్ జిమ్‌లు, లైబ్రరీలు ఏర్పాటు చేశామని. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మరింత అభివృద్ధికి నా పాత్ర ఉంటుందన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మంత్రులు, ముఖ్యమంత్రితో మాట్లాడి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా అహర్నిశలు పాటుపడతానని అన్నారు. అంతకముందు ఉన్న జెడ్పీటీసీల కంటే కొంత మెరుగగానే నేను పని చేసిన అని చెప్పడంలో సందేహమే లేదు. నాకు రాజకీయ జన్మనిచ్చిన ఈ మండలానికి నేను ఇంకా రుణపడి ఉన్నాను అన్నారు.

మండల ప్రజలకు ఏ ఆపద వచ్చినా, మండల అభివృద్ధి విషయమైనా ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఎల్లపుడూ మీకు కతజ్ఞుడనై ఉంటా అని తెలియజేస్తున్నా. రానున్న రోజుల్లో ప్రజా జీవితంలోనే ఉంటా. కాంగ్రెస్ పార్టీ నాయకులుగా నా సేవలు అందిస్తా. ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసే బాధ్యత భవిష్యత్తులో తీసుకుంటా.

రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన చిల్పూర్‌గుట్ట

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పురాణ వివరాల ప్రకారం వెంకటేశ్వర స్వామి తన వివాహం అంగరంగ వైభవంగా జరుపుకోవడం కోసం కుబేరుని వద్ద ధనం అప్పుగా తీసుకున్నాడని, ఆ అప్పును తీర్చలేక వెంకటేశ్వరస్వామి ఎంతో గుబులు(బుగులు) చింతతో, కుబేరుడు అప్పు తీర్చలేకపోయానన బాధతో చిల్పూర్‌గుట్టకి వచ్చి గుహ ప్రాంతంలో తపస్సు చేశారని పురాణాలు చెబుతున్నాయి. స్వామి వారు అప్పుతీర్చలేక గుబులుతో ఇక్కడ వెలియడంతో బుగులు వెంకటేశ్వరస్వామి అనిపిలుస్తారు. కొండమీద భాగంలో గుహప్రాంతంలో స్వామివారి పాదాలగుర్తులు ఏర్పడ్డాయి. తద్వారా పాదాలు ఉన్న చోటును 'పాదాల గుండు' పేరుతో పిలుస్తుంటారు. అంతేకాకుండా అఖండ దీపం వెలిగించే వారని పురాణాల్లో చెబుతున్నారు. ఈ ఆలయంలో స్వామివారి దర్శించి, ఆలయంలో ఉన్నటువంటి అఖండ దీపంలో నూనె వేసి దీపం వెలిగిస్తే ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి, రుణ బాధలు తీరుతాయని భక్తులు భావిస్తారు.


తెలంగాణలో రెండో తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన పుణ్యక్షేత్రం

రాష్ట్రంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ గుగులు వెంకటేశ్వర స్వామి జనగామ జిల్లాలోని చిలుపూరు మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరు గాంచింది. 1400 ఏళ్ల కిందట స్వామివారు కాలుమోపినట్లు చెబుతుంటారు. గుహలో దాచుకున్న స్వామివారిని మునులు, రుషులు పూజించేవారు. ఈ విషయం తెలుసుకున్న నాటి రాజు 14 వ శతాబ్దంలో స్వామివారి పాదాలు విడిచి పాదాల గుండు వద్ద ఆలయం నిర్మించారు. భక్తుల రాక పెరుగుతుండడంతో 1999లో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట జరిగింది.

శ్రీ వైష్ణవ సాంప్రదాయంతో నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఈ ప్రాంత భక్తకోటిజనులకు ఇలవేల్పుగా మారాడు.

ప్రతీయేటా కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు

ప్రతీయేటా కన్నుల పండువగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. వారంరోజులపాటు ఆలయ పరిసర ప్రాంతమంతటా స్వామివారి నామస్మరణతో మార్మోగుతుంది. ఉత్సవాల ప్రారంభం నుంచి పరమపద ఉత్సవం, దీక్షా వస్త్ర ధారణ, వెంకటధారణ, అంకురార్పణ ద్వారా తోరణ పతాకపూజ, గరుడముద్ద, ఎదుర్కోళ్లు, స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం, మహాపూర్ణ హారతి, చక్రస్నానం, పండితుల సన్మానంతో వారం పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.



భక్తులకు సకల సౌకర్యాలు ...

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు సకల విధాల సౌకర్యాలు కల్పనలో చలువ పందిళ్ళు, రవాణా సౌకర్యార్థం, నిత్యం ప్రయాణ ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నగరానికి కేవలం120 కిలోమీటర్లు, వరంగల్ జిల్లా కేంద్రానికి సుమారు 30 కిలోమీటర్లు, ఉమ్మడి స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్-వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై చిన్నపెండ్యాల గ్రామం స్వామివారి ముఖద్వారం నుంచి, 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి నిత్యం ఆర్టీసి బస్సు సౌకర్యమే గాక, ప్రైవేటు వాహనాల సౌకర్యం కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంది. అంతేగాక అవసరమైన వైద్య సేవా శిబిరాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఏర్పాట్లు కూడా ఉన్నాయి.

సందర్శకులను ఆకట్టుకునేలా పున: నిర్మాణ పనులు

చిల్పూర్ గుట్టకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మికతోపాటు ఆహ్లాదాన్ని పంచే విధంగా చర్యలు చేపట్టారు. చిల్పూర్ గుట్ట పై భాగంలో భక్తులకు మెరుగైన వసతుల్లో భాగంగా సత్రాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, నూతన శోభను సంతరించుకునేలా రంగులు అద్దారు. రాష్ట్రంలో ప్రముఖ దివ్య క్షేత్రంగా చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకొంటోంది. కాగా ఈ ఆలయాన్ని తిరుమల ఆలయం నమూనాతో నిర్మింబడుతుంది.

ముర్రుపాలు తాగించకపోతే న్యూమోనియా

- శిశువుకు పాలు పట్టకపోతే రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం
- తల్లిపాల వారోత్సవాల్లో ఐసిడిఎస్ శాఖ విస్తృత ప్రచారం
- ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది
- శిశు వికాస ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ ఫ్లోరెన్స్



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వా రోత్స వాలను ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ ప్ర జల్లో గూడు కట్టుకున్న మూఢనమ్మకాలను పటాపంచలు చేసేలా వారిలో అ వగాహన కల్పించే ముఖ్యఉద్దేశ్యంతో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి నట్లు సిడిపిఓ ఫ్లోరెన్స్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై తల్లిపాల ప్రాముఖ్యతపై ఆమె **'నవతెలంగాణ'** ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవతెలంగాణ : తల్లిపాల ప్రాముఖ్యత ఏంటి ?

సీడీపీఓ : ముర్రు బిడ్డకు ఇచ్చే మొదటి కానుక. ఈ కానుక వల్ల బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగే అవకాశం ఉంటుంది.

నవతెలంగాణ : శిశువు పాలు తాగడం వల్ల తల్లి సౌందర్యం చెడిపోతుందని ప్రచారం వాస్తవమేనా ?

సీడీపీఓ : ఇదంతా కేవలం అపోహ. శిశువుకు పాలు తాగించడం వల్లే తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శిశువుకు తల్లిపాలు తాగించకపోతే రొమ్ముల్లో పాలుచేరి గడ్డలు కట్టి క్యాన్సర్‌గా మారేప్రమాదముంది.

నవతెలంగాణ : తల్లి మురుపాలు తాగకపోతే శిశువులో కనిపించే అనారోగ్య సమస్యలు ఏంటి ?

సీడీపీఓ : తల్లి శిశువు పుట్టిన వెంటనే మర్రిపాలు తాగించకపోతే శిశువులో నిమోనియా లాంటి ప్రమాదకరమైన వ్యాధి ప్రబలే అవకాశం ఉంది. సకాలంలో శిశువుకు వైద్యం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదకరమైన పరిస్థితి తలెత్తుతుంది.

నవతెలంగాణ : తల్లిపాల వారోత్సవాలు భాగంగా మీ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు ?

సీడీపీఓ : తల్లిపాల వారోత్సవాలు భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామ గ్రామాన బాలింతలకు విస్తృతమైన అవగాహన కల్పించాం. తల్లిపాలను తాగడం వల్ల బిడ్డకు జరిగే మంచి పాలను తాగించకపోవడం వల్ల జరిగే లాభనష్టాలపై ప్రచారం కల్పించాం. అంగన్వాడి సిబ్బంది వద్ద ఉన్న సమాచారం మేరకు బాలింతల ఇంటికి వెళ్లి వారికి పౌష్టికాహారం ఎలా అందుతుంది పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జరిగే లాభాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ : మీ పరిధిలో అంగన్ కేంద్రాలు ఎన్ని, ఎంతమంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారు ?

సీడీపీఓ : నియోజకవర్గ పరిధిలో స్టేషన్ ఘనపూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి, చిల్పూర్ కలిపి 255 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. 1800 గర్భిణీలు, 1094 బాలింతలు ఉన్నారు.

నవతెలంగాణ : శిశువుకు ఎన్ని సంవత్సరాల వరకు తల్లిపాలు తాగించాలి ?

సీడీపీఓ : 0 నుండి 6 ఏళ్ల వయసున్న పిల్లలకు తల్లిపాలు తాగించడం మంచిది.

నవతెలంగాణ : కాన్పు జరిగిన ఎంతసేపట్లో శిశువుకు ముర్రుపాలు పట్టించాలి ?

సీడీపీఓ : కాన్పు జరిగిన వెంటనే అరగంటలోపు శిశువుకు ముర్రుపాలు తాగించాలి. దీనివల్ల శిశువుకు బలమైన ఆహారం అందడంతో పాటు తల్లి స్పర్శ తగిలి శిశువు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుంది. శిశువులో ఐక్యూ పెరిగే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు.

నవతెలంగాణ : ఐసిడిఎస్ ద్వారా అలాంటి సేవలు అందిస్తున్నారు

సీడీపీఓ : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు శిశువులకు కౌమారదశ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం ఇలా అన్ని దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే మా లక్ష్యం.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

- తీరనున్న స్కావెంజర్ల సమస్య
- బడి శుభ్రత బాధ్యత 'ఆదర్శ కమిటీ'లకు అప్పగింత
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు

నవతెలంగాణ-జనగామ

సర్కారు బడుల బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్ర భుత్వ బడుల్లో నాణ్యమైన విద్య-ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే మౌలిక వస తుల కోసం అమ్మ ఆదర్శ కమిటీలకు బాధ్యతలు అప్పజెప్పగా.. తాజాగా ఆయా పాఠశాలల్లో పరిశు భ్రత బాధ్యతలు సైతం వారికే అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సర్కారు బడుల్లో స్కావెంజర్లు లేక అపరిశుభ్రత నెలకొంటుంది. ఎట్టకేలకు ఈ సమస్యకు పరిష్కారం లభించింది. జిల్లాలో మొత్తం 508 ప్రభుత్వ పాఠశాలలుఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 341, ప్రాథమికోన్నత పాఠశాలలో 64, హైస్కూల్స్ 103 ఉన్నాయి. జిల్లాలో 520 మందికి పైగా స్కావెంజర్లు పనిచేసే అవకాశంఉంది.దీంతో పాఠశాలలలో విద్యుత్‌తో పాటు ఆరోగ్యం భద్రత కల్పించినట్లయిందని చెప్పవచ్చు.

నిధులు విడుదల.....

ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు విడుదల చే స్తూ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఒక పాఠశాలలో 30లోపు విద్యార్థులు ఉంటే రూ.3వేల గ్రాంట్ విడుదల చేయనుంది. 31 నుంచి 100 లోపు విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలకు రూ.6వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500 వరకు ఉంటే రూ.12వేలు, 501 నుంచి 750 వరకు ఉంటే రూ.15వేలు, 750 మందికి మించి ఉన్న పాఠశాలలకు రూ.20వేల చొప్పున గ్రాంట్ విడుదల చేయను న్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఈ మొత్తాన్ని 10 నెలలకు సంబం ధించి ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

స్కావెంజర్ల నియామకంతో ఇబ్బందులు దూరం....

కొద్ది నెలల క్రితం పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెం జర్లను తొలగించా రు. అప్పటి నుంచి బడుల్లో అప రిశుభ్రత నెలకొంటుంది. పాఠశాల ఆవ రణలో నాటిన మొక్కలకు నీరు లేక ఎండిపోతున్నాయి.చాలా పాఠశాలల్లో టాయిలెట్స్' నిరుపయోగంగా మారాయి. స్కావెంజర్లను నియమిస్తే తరగతి గదుల శుభ్రత, పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచే అవకాశం ఉంటుంది. అమ్మఆదర్శ కమిటీలకు ఈ భాధ్యతలు అప్పజెప్పడంతో పాఠశాలలు మరింత పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉంటుంది.

ప్రసిద్ధ శ్రీరామాలయం.. జీడికల్ దేవాలయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం జనగాం సమీపంలోని జీడికల్ గ్రామంలో ఉన్న ఒక ప్రసిద్ధ శ్రీరామ ఆలయం. ఒక స్థానిక కథనం ప్రకారం, ఆలయ ఉనికి 'త్రతయుగ' నాటిది, ఇక్కడే రాముడు ప్రవాసంలో ఉన్నప్పుడు, రాక్షస మారిచాను బాణంతో కాల్చి చంపాడని చెబుతారు, అతను బంగారు జింకల వేషంలో వస్తాడు. మరిచా రాముడి క్షమాపణ కోరినప్పుడు, ఆయనను ఆరాధిస్తానని వాగ్దానం చేసినప్పుడు, తరువాతి ఈ ఆలయంలోని కొండపై 'స్వయంభు'గా ఉద్భవించటానికి అంగీకరిస్తాడు. శ్రీ రాముడి పాడుకా లేదా బంగారు జింక మరణించిన ప్రదేశం, స్థానికంగా ప్రసిద్ధి 'లేడీ బండా', ప్రతి భవనం, ఇది ఒక రాయి లేదా మట్టితో లేదా సహజ రాతి శిల లోపల ఉన్న చెరువుతో అయినా, లార్డ్ శ్రీ రాముడు బంగారు జింకల కోసం తన వెంట పడేటప్పుడు ఈ స్థలాన్ని సందర్శించినట్లు ఆధారాలు విసిరాడు. స్థానిక పురాణాలు లార్డ్ శ్రీ రామా అయితే తన వనవాసులో, భరద్వాజ్ సలహా మేరకు మలయావతి నదికి ఎదురుగా ఉన్న అందమైన కొండ చిత్రకూట్ వద్ద బస చేశాడు. ప్రకతి వైభవం, ప్రశాంతత గురించి మాట్లాడటానికి చాలా ఎక్కువ, ఇది భారతదేశంలోని అనేక ఋషులకు నిలయంగా మారింది. ఒక రోజున, శ్రీ రాముడి అంకితభావంతో ఉన్న భార్య ఒక



అందమైన బంగారు జింకను తీసుకువెళ్ళి, తన గుడిసె ఇంటి తోటను అలంకరించి, తన ఉనికి కోసం ప్రభువును అభ్యర్థిస్తుంది. జింకను చనిపోయినట్లుగా లేదా సజీవంగా తీసుకురావడానికి తనను తాను సాహసించి, సీత దేవిని విడిచిపెట్టి, తన లేకపోవడంతో ఆమెను రక్షించడానికి తన సోదరుడు శ్రీలక్ష్మణుడిని అప్పగించాడు. ప్రభువు చేత బంగారు జింకను వెంబడించినప్పుడు, స్వామి పొందుతాడు దానిని సజీవంగా తీసుకురావడానికి విసిగిపోయి, దానిపై బాణం వేసి, బాధించి, రాతిపై పడేలా చేస్తుంది. కింద పడిపోయిన తరువాత జింక తనను తాను మానవ రూపంగా మారు స్తుంది, అది ప్రభువును కోపగించు కుంటుంది, అతని వివరణపై అతని పేరు చిత్రరాధ అని అర్థం, కౌషిక మహారాషి చేత శపించబడ్డాడు మరియు శ్రీ రామస్ బాణం ద్వారా విముక్తి పొందాడు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

తహసీల్దార్ శ్రీనివాస్


నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలలతో పాటు వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలను తహసీల్దార్ శ్రీనివాస్, పాలకుర్తి లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, గూడూరులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లో ఎంపీడీఓ రాములు వేరువేరుగా సందర్శించి భోజన తయారీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

విద్యారంగంలో దూసుకెళ్తున్న SAGE హైస్కూల్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రిన్సిపాల్ రోహన్‌రెడ్డి సారథ్యంలో **SAGE** హై స్కూల్ (**CBSE**) విద్యారంగంలో దిన దిన ప్రవర్త మానంగా అభివృద్ధిలో దూసుకెళ్తూ ముందుకు సాగుతోంది. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహ దారిపై జనగామ పట్టణ సమీపంలో యశ్వంతపూర్ గ్రామం సమీపంలో 2012లో స్థాపించబడిన ఈ ఉన్నత పాఠశాల అప్పటి నుండి ఇప్పటివరకు 100శాతం ఉత్తీర్ణతతో తోటి పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ చదివిన విద్యార్థులు నీట్, జేఈఈ మెయిన్స్‌లలో, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ప్రతిభ చూపుతున్నారు. త్వయ్యాండోలో (CBSE) సేజ్ పాఠశాల విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ప్రైజ్ దక్కింది. 2019లో ఈ రాష్ట్రస్థాయి అవార్డు రావడం గర్వించదగ్గ విషయం. విద్యతోపాటు సామాజిక సేవలో కూడా **SAGE** (CBSE) హై స్కూల్ యజమాన్యం ముందు వరుసలో ఇతరులకు స్ఫూర్తి నింపుతుంది. అనాథ పిల్లలకు బట్టలు అందిస్తోంది. రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి పెయింటింగ్ చేయించింది. కరోనా సమయంలో దాదాపు 10 గ్రామాల్లో కూరగాయలను సరఫరా చేశారు. 2018లో సీబీఎస్సీ పదవ తరగతి మొదటి బ్యాచ్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించింది. అప్పటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం కూడా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూనే ఉంది. ప్రధానరహదారిని ఆనుకొని సుశాలమైన ప్రాంగణంలో అందమైన శాశ్వతమైన భవనంలో కొనసాగుతున్న ఈ CBSE హైస్కూల్లో హై క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు.



విద్యార్థులకు యోగ, నత్యం, సెమినార్లు, ఎస్సే రైటింగ్, క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లలను అన్ని రంగాల్లో రాణించే విధంగా, క్రికెట్, కోకో, కబడ్డీ, వాలీబాల్ వంటి ఎన్నో ఆటలను ఆడిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. సైన్స్ ఫెయిర్, ప్రయోగశాల, గ్రంథాలయం వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల కొరకు యాజమాన్యం రవాణా సౌకర్యాన్ని కల్పించింది.

'నవతెలంగాణ' దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమ స్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తున్న 'నవతెలం గాణ దినపత్రిక'. ప్రతిరోజు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం నెలకొన్న సమస్యలను సేకరించి ప్రచురించడమే కాకుండా సమస్యల పరిష్కారమయ్యేంతవరకు దానిపై దృష్టిసారిస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దినపత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా నవ తెలంగాణ పత్రిక యాజమాన్యం, పనిచేస్తున్న సిబ్బందికి కుటుంబ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- రిజ్వాన్‌బాషా షేక్, కలెక్టర్ జనగామ

ప్రజలకు అండగా 'నవతెలంగాణ'



రాజకీయాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననాలు పొందే విధంగా వార్తలు రాసేది 'నవ తెలంగాణ' దినపత్రిక మాత్రమే ఈ రోజుల్లో ఒ క్కోపత్రిక ఒక్కో పార్టీకి కొమ్ముకాసే విధంగా పనిచే స్తున్నాయి ఈ పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు కొమ్ము కాసే విధంగా కాకుండా ప్రజల సమస్యలను పరిష్క రించే విధంగా వారిని చైతన్యం చేసే విధంగా 'నవ తెలంగాణ' దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- డాక్టర్ కడియం కావ్య, వరంగల్ ఎంపీ

వార్షికోత్సవ ప్రత్యేక శుభాకాంక్షలు....



శ్రామిక వర్గాన్ని చైతన్యవంతం చేసే పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక ప్రధానంగా సమాజంలోని కార్మికులు, రైతులు, యువకులు,అట్టడుగు వర్గాలు, మహిళల గొంతుకగా పనిచేస్తూ పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నం అవుతున్న సమస్యలను ప్రమాదాలను పసిగట్టి శ్రామిక ప్రజానీకానికి అందించి, చైతన్య పరుస్తున్నది. కార్పోరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తల రూపంలో ప్రచారం చేస్తున్నది నవ తెలంగాణ దినపత్రిక. రాబోయే రోజుల్లో మరింత పదునుగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాం. నవ తెలంగాణ పత్రికకు 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- కడియం శ్రీహరి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే

మహిమాన్విత క్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం





నవతెలంగాణ-లింగాలఘణపురం

రెండవ భద్రాద్రి పేరుగాంచిన ప్రతి ఏటా రెండు పర్యాయాలుగా రాములోడి కళ్యాణంతో పావనమైన పుణ్యక్షేత్రం. సీతమ్మ కోరిందని మాయలేడిని వెంటాడుతూ శ్రీరాముడు పాదంమోపిన పవిత్ర ప్రాంతం జీడికల్. బంగారు జింకరూపంలోని మారీచుడు రామ బాణంతో ప్రాణాలు వదిలిన ప్రదేశం లేడిబండ గా ప్రసిద్ధి గాంచిన ప్రాంతం. రాముడు బాణం ఎక్కుపెట్టిన చోట బండపై అదిమిన పాదాల గుర్తులు రాముడి చరిత్రకు తరతరాల జాడలయ్యాయి. స్వయంభూ మూలవిరాటుగా దశరథ తనయుడు కొలువైన జీడికల్ రామాలయం ప్రస్తుతం బ్రహ్మోత్సవాలకు ముస్తాబువుతుంది. జానకిదేవితో శ్రీరామకళ్యాణ మ హోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. కార్తీక చవితి సం దర్భంగా కళ్యాణానికి సుమూర్తం సమీపిస్తోంది. ఈ ఆలయం స్వయంభూ రామచంద్రమూర్తికి శ్రీరామ న వమి, కార్తీక చవితిరోజుల్లో కళ్యాణం జరిపిస్తుం టారు.

రామయ్య మీసాలతో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకత. గర్భాలయంలో 40అడుగు లోతైన పాలగుండంలోని జలం తీర్థంమవుతుంది. లేడిబండపై రాముడి బొటనవేలు ముద్రిక నుంచి నీరు ఉబికి రావడం విశేషం.నైజాం కాలంలో స్వామి వారిని నమ్ముకున్న నవాబు కు మగ సంతానం కలిగిందని ఆ భక్తి తోనే కార్తీక మాసంలో జరిగే కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించినట్లు చరిత్రాక ఆధారాలున్నాయి.వీరాచలం ప్రదేశం లో తపస్సు చేస్తున్న వీరుడుకి దర్శనమిచ్చి ఆ వీరుడి కోరిక మేరకు వీరాచలం కొండ పై స్వామి వారు కొలువైయ్యారని పురణా గాథలు చేపుతున్నాయి.

గుట్ట పై పాలగుండం.. జీడిగుండం

శ్రీ వీరాచల క్షేత్రం లో గుట్ట పై పాలగుండం, జీడిగుండం రెండు ఉన్నాయి. వీటిలో స్నానం చేస్తే పాపాలు పోతాయని భక్తుల నమ్మకం ఈ ఆలయానికి రావడానికి జనగామ డిపో,ఆలేరు బస్సు స్టేషన్ , మోత్కురు, నుండి ప్రత్యేక బస్సులు ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి.

అన్నదాతకు కేంద్ర ప్రభుత్వ ఆదరణ కరువు

- **డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ కల్లేనా !**
- **పంటలకు మద్దతు ధర అమలు ప్రాతిపదికేది ?**
- **పేరుకు మాత్రమే 'రైతు' దేశానికి వెన్నెముక**
- **పంటల ధరలు తామే నిర్ణయించాలి : రైతులు**

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అహర్నిశలు శ్రమిస్తూ, ఆరుగాలం కష్టపడుతున్న రైతుకు ప్రభుత్వ ఆదరణ కరువవుతోంది. ఎందరు పాలకులు, ఎన్ని ప్రభుత్వాలుమారినా దోపిడీ పదాన్ని రైతుల దరిచేరకుండా చేయలేని పరిస్థితి. పేరుకు మాత్రమే రైతు దేశానికి వెన్నెముక. అచేతనమవుతున్నాడనే పదానికి నిదర్శనం రైతు. అప్పులు చేసి, పెట్టుబడులు తెచ్చి, కుటుంబం యావత్తు సాగు పనులు చేసుకున్నా, చేతికొచ్చే సమయానికి ప్రకతి వైపరీత్యాలు వెంటాడి, వేటాడి బతుకు భారం చేస్తున్నాయి. మరోవైపు తాము ఆశించిన మద్దతు దక్కక దళారుల దోపిడితో బక్కచిక్కుతున్న రైతుబతుకు ప్రశ్నార్థకమవుతుంది. తాము పండించే పంటకు తామే ధర నిర్ణయించిన రోజున మా బతుకుల్లో వెలుగులు నిండుతాయన్న అభిప్రాయాలను అన్నదాత నుండి వినిపిస్తున్నాయి.

రైతు బాగుంటే రాజ్యం బాగుపడుతుంది

భూమిని నమ్ముకున్న వాడు ఎన్నడూ చెడిపోడని రైతు విశ్వాసం. రైతన్నలు లాభాపేక్షకు లేకుండా వ్యవసాయం చేస్తారు. పదిమందికి అన్నం పెట్టాలని స్వభావం కలిగినవాడు రైతు. రైతన్న లేకపోతే ఐదువేళ్లు నోట్లోకి పోయేది కష్టం. రైతులు ఆరుగాలం ఎండనకా, వాననకా లెక్క చేయకుండా చెమటోడ్చి శ్రమిస్తారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తారు. ఏది ఏమైనా ఎన్నికష్టాలు వచ్చినా వ్యవసాయాన్ని ఏనాడు విడువక, పూర్వం నుంచి విడదీయని బంధం రైతునైజం. వ్యవసాయ సాగుతో నాగరికతనేర్పి, వ్యవసాయాన్ని జాతి సంస్కృతిగా తీర్చిదిద్దే శ్రమజీవి రైతన్న. నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక ఏటికి ఎదురీతుతున్నారు.



డాక్టర్ స్వామినాథన్ కమీషన్ కల్లేనా..!

సంక్షోభంలో ఉన్న రైతును ఆదుకోవడానికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పెంచనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రతిపాదనల్లో చేర్చినా అమలుకు నోచుకోలేదు. సేద్యానికి అయ్యే వాస్తవిక వ్యవసాయానికి అదనంగా కనీస మద్దతు ధరను ప్రతీయేటా 50శాతం పెంచుతామన్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. వ్యవసాయ శాస్త్రవేత్త ఎం ఎస్.స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు కలగానే మిగిలిపోయింది. గడిచిన ఏళ్ళుగా రైతుల బాగోగులే పట్టించుకోకుండా కేంద్రప్రభుత్వం రైతుల ప్రయోజనం గాలికొదిలేసింది.

అతివృష్టి, అనావృష్టితో ఆర్థిక ఇబ్బందులు

ఎదుర్కొంటున్నా వ్యవసాయాన్ని మాత్రం మరువడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలే గానీ, పాలకు లు మాత్రం ఎరువులు, విత్తనాల ధరల విపరీతంగా పెంచుతూ మద్దతు ధర స్వల్పంగా పెంచడం దారుణమని రైతు ఆవేదన చెందుతున్నాడు. పంట చేతికొస్తే పరమానందంగా ఉండే రైతన్న.. పదిమందికి సాయంచేస్తారు. రైతు తాను సృ ష్టించుకున్న రాజ్యానికి తానేరాజుగా భావిస్తాడు. దుక్కిలో పశువుల పాదం పెడితే పాడిపంటలు సమృద్ధిగా పండుతాయనే భావనతో పశువులను దైవంగా పూజిస్తారు. కాలం మారుతున్న కొద్ది ప్రభుత్వాలు, పాలకులు మార్పు, సేంద్రీయసాగును మరిచిపోయి రసాయన ఎరువుల వాడకం మొదలుపెట్టి నేడు ధరణి కలుషితమయ్యే స్థాయికి వచ్చింది ప్రభుత్వాలు రసాయనాల వాడకంను నియంత్రించాలి.

ఎరువుల ఫ్యాక్టరీలకు అనుమతించకూడదు. ఎల్లప్పుడూ పుడమి పులకించేలా పేడ, చెరువు మట్టి ఎరువులుగా వాడేలా అంతటా చర్యలు తీసుకో వాలని, ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలనిఆశిస్తున్నారు. రైతుకు కావలసిన సాగునీరు, నాణ్యమైన కరెంటు, విత్తనాలు కొరత లేకుండా అందిస్తూ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి, రైతన్నలకు చేతులెత్తి నమస్కరించి గౌరవించాలని, ముఖ్యంగా రైతు పండించిన పంటకు తానేమద్దతు ధర ప్రకటించుకునే స్వేచ్ఛా వాతావరణ మార్పులతో, పదికాలాలపాటు పంట లు పండిస్తూ చల్లగా ఉండగలుగుతాననేది రైతుకు భరోసా.

పంటల మద్దతు ధరపై చట్టం చేయాలి : రాపర్తి సోమయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతం. రైతులు పండించిన పంటకు మద్దతు ధర లభించక తీవ్రంగానష్టపోతున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలనేది రైతు సంఘంగా ప్రధాన డిమాండ్.

ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి : ఎల్లారెడ్డి, రైతు



రైతుల పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి. విత్తనాలు ఎరువుల నియంత్రించాలి. వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలి. వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలి. రైతులను సమా జంలో గౌరవించాలి.

అతివృష్టి, అనావృష్టిలో ఆదుకోవాలి : కొండం రాజారెడ్డి,

అతివృష్టి అనావృష్టితో నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా నష్టపరహారం ఇచ్చి ఆదుకోవాలి. రైతులకు నాణ్యమైన కరెంటు, సాగునీరు, ఎరువులు, విత్తనాలు అందించి ప్రోత్సహించాలి. అన్నం పెట్టే రైతన్నల కు అండగా నిలవాలి. వ్యవసాయం ఉద్యోగంగా భావించే వి ధంగా మెరుగైన అవకాశాలు కల్పించాలి.

నేటికీ ప్రారంభానికి నోచుకోని లెదర్‌పార్కు



- 28 ఏళ్లుగా దళిత నిరుద్యోగుల ఎదురు చూపు
- దళితుల జీవనోపాధిపట్ల పాలకుల నిర్లక్ష్యం
- శిథిలావస్థలో లెదర్ పార్కు భవనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చర్మకారులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నిర్మించిన లెదర్‌పార్క్ భవనం ప్రారంభానికి నోచుకోకముందే శిథిలావస్థకు చేరుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో 117ఎకరాల్లో రూ.275 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో లెదర్ పార్క్ ఏర్పాటుచేస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన హామీ, ప్రత్యేక రాష్ట్రంలోనూ నెరవేరని దుస్థితి. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలోని చర్మకారులు, దళితనిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే దిశగా 'లెదర్ ఇండస్ట్రీయల్ డేవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' (లీడ్‌కాప్) ఆధ్వర్యంలో మినీ లెదర్‌పార్క్ ఏర్పాటుకు నాడు టీడీపీ ప్రభుత్వం హయాంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి, శివునిపల్లి శివారు ప్రాంతంలో సుమారు 25ఎకరాల స్థలంలో మినీ లెదర్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతంలో యుద్ధప్రాతిపదికన లెదర్‌పార్క్ నిర్మించడంతో పాటు, 50మంది నిరుద్యోగులను ఎంపికచేసి, చర్మ ఉత్పత్తులైన బూట్లు, కోట్లు, చేతిసంచులు, బెల్టులు కుట్టడంలో చెన్నై (మద్రాస్), హైదరాబాద్ మహానగరంలో 40రోజులపాటు ప్రభుత్వం తరపున శిక్షణ కూడా ఇప్పించారు.

మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందిన అనంతరం వారు చాగల్, రాఘవాపూర్, తాటికొండ, జానకిపురం, శివునిపల్లి, నమిలిగొండ, చిల్పూర్‌గ్రామాలతో పాటుగా మిగిలిన గ్రామాలను కలుపుకుని, మహిళలు, పురుషులు కలిపి మొత్తంగా 300 మందికి పైగా శిక్షణ తరగతులు కూడా నిర్వహించారు. దీంతో లెదర్ పార్కు ప్రారంభం అవుతుందని అందరూ ఆశించారు. కానీ వారికలకలగానే మిగిలిపోయింది. నేటి వరకు ఆ పార్కు ప్రారంభానికి నోచుకోలేదు.

అనంతరం ఎమ్మెల్యేగా తాటికొండ రాజయ్య ఎన్నికైనప్పటి నుండి ఇప్పటివరకు ఆ పార్కులో ఎలాంటి పురోగతి కానరాలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గతం నుంచి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా లెదర్‌పార్కు భవనం28 ఏండ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో లెదర్ పార్క్ పై ఆశలు వదులుకున్న పలువురు నిరుద్యోగులు రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రూ.10లక్షలతో 2003లో భవన నిర్మాణం పూర్తి చేశారు. 2004లో ఈ ప్రాంతానికి చెందిన దళితులు, చర్మకారులు వృత్తి నైపుణ్యం కోసం చెన్నైలో మూడుదశలుగా 120 మందికిపైగా శిక్షణ ఇప్పించారు. ప్రతీ ఎన్నికల్లో లెదర్ పార్కు ప్రారంభిస్తామన్న హామీతో ప్రజల్లోకి వెళ్తూ, 27ఏండ్లుగా కాలయాపన చేస్తూ వచ్చారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని చర్మకారులు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

రాజకీయంలో ఎంతో అపార అనుభవం, పాలనదక్షత ఉన్నటువంటి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హయంలోనైనా లెదర్ పార్కుకు మోక్షం కలుగుతుందో వేచి చూడాలి మరీ...!

ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నాం : గాదె కుమారస్వామి, మాస్టర్ ట్రైనర్, నమిలిగొండ గ్రామం , స్టేషన్ ఘన్‌పూర్.



నియోజకవర్గంలో ఎలాంటి చిన్న, పెద్ద పరిశ్రమలు లేకపోవడంతో దళిత యువకులు, చర్మకారులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా శిక్షణ తీసుకున్న వారు సైతం ఆశ వదులుకొని కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. దళితులను అనిరంగాల్లో అభివృద్ధి చేస్తామంటున్న పాలకులు మా పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు. మాకు ఉపాధి కల్పించడమే కాకుండా ప్రభుత్వమే మూడు ఎకరాల భూమి ఇవ్వాలి.

శిక్షణ పొందిన వారికి నెలకు రూ.20,000 ఇవ్వాలి

ఆరూరి కుమార్ , మాస్టర్ ట్రైనర్, శివునిపల్లి



మేము కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో ప్రభుత్వం ఆశ చూపితే శిక్షణ పొందినం. ఇప్పటికీ చాలా యేండ్లు గడుస్తున్నా మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడు. మళ్లీ అదే కూలినాలీ చేసుకుని బతుకుతున్నాం.మాపై దయతో నెలకు రూ.20వేలు అందించి ఆదుకోవాలి.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి : గుర్రం శ్రీనివాస్, శివునిపల్లి, నిరుద్యోగి



ప్రభుత్వం ఇచ్చిన మాట నమ్మి ఉద్యోగం వస్తదని శిక్షణ తీసుకుంటే నేర్చు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కూలి చేసుకుని బతుకుతున్నాం. మా కార్మికులందరికీ ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాల ని కోరుతున్నాం.

నియోజకవర్గ ప్రజలకు ఉపాధిని కల్పించాలి

మునిగేల రమేష్, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి



మినీలెదర్ పార్క్ ద్వారా వేలాదిమందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న పాలకులు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. ఇప్పటికైనా తక్షణమే స్టేషన్ ఘన్‌పూర్‌లో మినీ లెదర్ పార్క్ ను ప్రారంభించి చర్మకారులను, దళిత నిరుద్యోగ యువతను ఆదుకోవాలి.

జనగామలో 'మినరల్' దోపిడి....

- భగీరథ నీరొచ్చినా ఆగని వ్యాపారం
- స్వచ్ఛత పేరుతో అదనపు వసూళ్లు
- అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్లు
- నల్లాలకే మోటర్లు - గ్రామాల్లోనే అదే పరిస్థితి

నవతెలంగాణ-జనగామ

మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరందిస్తాం. ప్రతి ఇంటికి అవసరమైన మేరకు అందజేస్తాం. ప్రజల ఆరోగ్యానికి ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుంది. ఇది ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాట. కానీ మినరల్ వాటర్ పేరుతో వ్యాపారులు చేస్తున్న దోపిడి మాత్ర ఆగడం లేదు. వారి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా జరుగుతుంది. మిషన్ భగీరథ నీరువచ్చినా మినరల్ వాటర్ ప్లాంట్ల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. మిషన్ భగీరథపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ అధికారులు విఫలమవుతున్నారు. మిషన్‌భగీరథకు ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తుండగా స్థానికంగా నీటికోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు.

మిషన్ భగీరథ మొదటి దశలోనే జనగామ జిల్లాకు నీరందించాలని ప్రణాళిక రూపొందించారు. రూ.840 కోట్లతో 11 మండలాలు 740గ్రామాలకు పైగా నీరందించాల్సి ఉండగా మొదటివిడత పనులు శరవేగంగా నడుస్తున్నాయి. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో నీరందిస్తామని అధికారులు చెబుతున్నారు. బచ్చన్నపేట, జనగామ, నర్మెట, లింగాలఘనపురం జనగామ పట్టణం, దేవరుప్పులలోని పలు గ్రామాలు, పాలకుర్తిలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీరందిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికి పైపులైన్లు వేసే పనులు పూర్తిచేశామనిపించారు. ఒక వైపు మిషన్ భగీరథ నీరు అందుతుండగా మరో వైపు మినరల్ వాటర్ అమ్మకాలు జోరుగానే సాగుతున్నాయి.

మినరల్ దోపిడి ...

జనగామ పట్టణంలో 50 వాటర్ ప్లాంటుకు పైగానే ఉన్నాయి. వీటిలో 90 శాతం ప్లాంట్లకు అనుమతి లేదు. పట్టణానికి చీటకోడూర్ రిజర్వాయర్ నుంచి ప్రతీ రోజు ప్రజలకు అందుతున్నాయి. శుద్ధి చేసిన నీరు అయినప్పటికిని ప్రజలు ఆ నీటిపైన అవగాహన లేకపోవడంతో వాటిని ప్రజలు తాగడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించాలి కానీ మిషన్ భగీరథ నీటిని కేవలం ఇతర అవసరాలకు వాడుతుండగా మినరల్ వాటర్‌నే సేవిస్తున్నారు. 20 లీటర్ల నీటికి రూ.10లు చొప్పున విక్రయింస్తుండగా 20 లీటర్ల కూల్‌క్యాన్‌ను రూ.40 రూపాయలకు విక్రయిస్తున్నారు. జనగామ పట్టంలోనే ప్రతీ రోజు లక్షల రూపాయల నీటి వ్యాపారం జరుగుతుంది. పట్టణంలోనే కాకుండా బచ్చన్నపేట, నర్మెట, రఘునాథపల్లి, లింగాలఘనపురం, దేవరుప్పుల మండల కేంద్రాల్లో కూడా వాటర్‌ప్లాంట్లు ఉన్నాయి. గ్రామాలకు వెళ్లి విక్రయిస్తున్నారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో కూడా మినరల్ వాటర్ ప్లాంట్ల దోపిడి కొనసాగుతుంది. గతంలో ఎమ్మెల్యేలు తమ సొంత నిధులతో గ్రామాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా పలువురు వ్యాపారులు ఆయా పార్టీల్లో ఉన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తున్న క్రమంలో వాటర్ ప్లాంట్లను మూసి వేయాలి. కానీ మూసివేయడం లేదు.

దీంతో ప్రజలు అలవాటుగా మినరల్ వాటర్ ప్లాంట్ల నుండి కొనుగోలు చేసిన నీటినే సేవిస్తున్నారు. ఇక వ్యాపారులు మిషనర్ భగీరథ పైప్‌లైన్లకు మోటర్లు బిగించి నీటిని తోడుతున్నట్లు తెలుస్తుంది. ఆ నీటినే శుద్ధి చేసిన నీరుగా విక్రయిస్తున్న పరిస్థితి.

కోట్లల్లో నీటి వ్యాపారం ......

ఇక నీటి వ్యాపారం కోట్లల్లో జరుగుతుంది. ఒక్క జనగామ పట్టణంలోనే ఏటా రూ.8 నుండి రూ.10 కోట్ల రూపాయల నీటి వ్యాపారం జరుగుతుంది. పట్టణంలో 19 వేల కుటుంబాలు ఉండగా ప్రతి రోజు ఒకొక కుంటుంబం ఒకటి నుండి రెండు క్యాన్ల వాటర్ వినియోగిస్తుంది. ఒక క్యాన్ వాటర్ ధర 10 రూపాయలు. అంటే రోజుకు లక్షా రూ.50వేలు తాగునీటి కోసం ఖర్చు చేస్తున్నారు. నెలకు



రూ.45 లక్షలు ఖర్చు చేస్తుండగా ఏడాదికి 6 కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నారు. ఇలా వాటర్ ప్లాంట్ల వ్యాపారం మూడుపూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

స్వచ్ఛమైన నీటి పేరుతో అదనపు వసూల్లు ...

మినరల్ వాటర్ వ్యాపారులు కొత్త రకం వసూళ్లకు తెరలేపారు. స్వచ్ఛమైన నీటి పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 20 లీటర్ల నీటిని రూ.10లకు విక్రయించేవారు. ఇప్పుడు రూ.30 నుండి రూ.40లకు ఒక క్యాన్ విక్రయిస్తున్నారు. టాటా వాటర్‌కు మించి స్వచ్ఛమైన నీరు అంటున్నారు. తాగునీటి ద్వారానే ప్రజలు రోగాల బారిన పడుతుండడంతో భయపడుతున్న వీరంతా తాగు నీటి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారు. వాటర్‌ప్లాంట్ల యజమానులు రసాయనాలను విచ్చవిడిగా కలుపుతుండడంతో ప్రజలు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న సంఘటనలు లేకపోలేదు.

వాటర్ ప్లాంట్లకు అసలుకే అనుమతి లేకపోగా స్వచ్ఛమైన నీటి పేరుతో వసూలు చేయడం అంటే వ్యాపారులు ఎంతకు తెగించారన్నది అర్థంకాని పరిస్థితి.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

- కార్యకర్తలకు అండగా అందుబాటులో ఉంటా
- సామాజిక సేవే ప్రధాన లక్ష్యం
- కాంగ్రెస్ నేత, దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ నేత, దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి అన్నారు. 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని విజయ పథంలో నడిపిస్తూ, అన్ని ఎన్నికల్లో కీలక పాత్ర వహిస్తూ ముందుండి నడిపిస్తున్న మన జన నేత పార్టీ పిలుపు మేరకు అని కార్యక్రమంలో విజయవంతం చేశామన్నారు. లింగాలఘనపూర్ కాంగ్రెస్ కార్యకర్త ప్రతినోట వినిపిస్తున్న మాట. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన నేనున్న అని వెన్నంటే ఉంటూ తనకు తోచిన సహాయ, సహకారాలు అందిస్తూ జనమే నా బలం అంటున్నారు. కాంగ్రెస్‌కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్ద తు మీకే ఉంటుందని కోరుకుంటున్నాం. కాంగ్రెస్ పార్టీని బ్రతికించుకున్న వాళ్ళకి విలువ ఇవ్వాలని బతకడానికి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి కాదన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎన్నో అటుపోట్లు ఎదురుకొని అవమానాలుభరించి పార్టీ జెండా పట్టుకుని పని చేసిన కార్యకర్తలు కంటికి రేపలా కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు.

మండల పరిధిలో సామాజిక సేవ కార్యక్రమాలు ,అభివద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యకర్తలకు అనారోగ్యం సమస్యలు వస్తే ఆసుపత్రికి తరలింపు, సిఎంఆర్ఎఫ్ సహాయం ఇప్పించడం తనవంతు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని పార్టీ నిర్ణయం మేరకు పని చేస్తున్నట్లుగా తెలిపారు.

సమీకృత నియోజకవర్గ మార్కెట్ ఏర్పాటుకు కృషి

మహంకాళి ఆలయం నిర్మాణం భూమి పూజ -సముద్రాల పాఠశాల అకస్మిక సందర్శన -ఓ చోట... అసహనం..మరోచోట ఆగ్రహం...



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ కేంద్రంలో శివుని పల్లి, స్టేషన్ ఘనపూర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 627 సర్వేనెంబర్ లోని 3ఎకరాల ఒక గుంట ప్రభుత్వ భూమి కలదని, క్రీడా ప్రాంగణం ఉన్నదని, ఇందులోనే రోడ్డు ఓవర్ బ్రిడ్జీ వచ్చిందని, కొంత ఆక్రమణకు గురైందని, ఓపెన్ ల్యాండ్ కూడా ఉందని, దాదాపుగా 2ఎకరాలు మిగిలి ఉందని, ముందుగా ఏంటంటే 3.1 ఎకరాలకు పూర్తిగా హద్దులు నిర్ణయించాలని, జీపీ నిధుల నుంచి ముళ్లపొదలు, చెట్లు తొలగించాలని 2ఎకరాల భూమిని ఇకముందు ఆక్రమణకు గురి కాకుండా, నియోజక వర్గ కేంద్రంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు. రెండు వైపులా దారి ఉన్న కారణంగా ప్రజలకు వీలుగా ఉంటుందని అన్నారు. దాదాపు రూ.5కోట్ల వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదిస్తున్నామని, ప్రజలు



సహకరించాలని అన్నారు. ఈ పనులన్నీ వారంలోపు హద్దులు ఏర్పాటు చేసి, ఏలాంటి నిర్మాణం ఉన్నా తొలగించి, వినియోగానికి వీలుగా సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం నిర్వహణపై స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహంకాళి ఆలయానికి శంకుస్థాపన

మండలంలోని సముద్రాల గ్రామంలో శ్రీ మహంకాళి దేవాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన ధర్మకర్త, నిర్మాణ కర్త కుందూరి నాగమణి, సోమిరెడ్డి ఆహ్వానించగా, బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం



శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు కుందూరి వెంకట్ రెడ్డి, బెలిదే వెంకన్న, మాజీ



సర్పంచ్ గుండె విమల నర్సయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

సముద్రాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మధ్యాహ్న భోజనం సరిగ్గా పెడుతున్నారా..? కోడి గుడ్డు ఇస్తున్నారా... అని అడిగారు. స్వాతంత్ర్య దినోత్సవం ఎందుకు జరుపుకుం టారు... మహాత్మా గాంధీ ఎవరు... ఆగష్టు 15న జెండా పండుగ వేడుక ఎందుకు చేసుకుంటాం.. అనే ప్రశ్నలకు విద్యార్థులిచ్చిన సమాధానంతో అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలని హెచ్చరించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు తీరు మార్చుకోక పోతే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్

- జిల్లాలో 539 ప్రభుత్వ పాఠశాలలు
- ఒక్కో పాఠశాలకు రూ.600 నుండి ఆ పై మాటే
- ప్రతి ఏటా సుమారు కోట్లలో బిల్లుల మాఫీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 539 ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు ప్రతినెలా సుమారుగా రూ. 600 నుండి రూ.1000 రూపాయల వరకు కరెంటు బిల్లు వస్తుంటాయి. ఈ లెక్కన ప్రతినెలా సుమారు కోట్లల్లో విద్యుత్ బిల్లులు మాఫీ అవుతాయి. జిల్లాలో మెజారిటీ పాఠశాలలో వేల రూపాయల బిల్లులు ప్రభుత్వానికి చెల్లించాల్సివుంది.

రైతులకు, ప్రజలకు ఇస్తున్నట్లుగానే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 539 ఉన్నాయి. ఒక పాఠశాలకు ప్రతినెలా 600 నుండి 1000 రూపాయల వరకు ఆపై కరెంటు బిల్లు వస్తున్నాయి. ఈ లెక్కన ప్రతినెల కోట్ల విద్యుత్ బిల్లులు మాఫీ అవుతాయి. ఏటా జిల్లాలో సుమారు కోట్లల్లో మాఫీ అవుతుంది. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అతిపెద్ద సమస్య కరెంటు బిల్లు ఒకటి. సకాలంలో కరెంట్ బిల్లు కట్టకపోవడంతో జిల్లా నుండి వందల కోట్లలో బిల్లులు పెండింగ్ ఉన్నాయి. ఫలితంగా చాలావరకు ప్రభుత్వ పాఠశాలలకు కరెంటు నిలిపివేశారు. కరెంటు లేక ఫ్యాన్లు తిరగక ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉక్కపోతలోనే చదువు కొనసాగిస్తున్నారు. ఎండాకాలంలో పరిస్థితి చెప్పనక్కర్లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా తీసుకొస్తున్న సంస్కరణలు, బోధన సౌకర్యాలతో విద్యుత్తు వాడకం పెరుగుతుంది. కంప్యూటర్ విద్య, ఇంటర్నెట్, వినియోగం ప్రస్తుతం తప్పనిసరి అయింది. మరోపక్క పాఠశాలల నిర్వహణ నిధులు సరిపోక బిల్లులు బకాయిలు పేరుకుపోతున్నాయి. జిల్లాలోని మెజారిటీ పాఠశాలలు వేల రూపాయల బిల్లులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. కాగా సీఎం ప్రకటనతో జిల్లాలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అవసరాల కోసం ప్రతీ పాఠశాలకు ప్రభుత్వం కొంత గ్రాంట్ పంపిస్తుంది. సర్కారు బడులకు ప్రభుత్వం ఏటా విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ. పదివేల నుంచి రూపాయల 75 వేల వరకు నిర్వహణకు అందిస్తుంది. వచ్చే నిధులు జాతీయ పండుగలు, కంప్యూటర్ల నిర్వహణ, స్టేషనరీలు, చిన్నచిన్న మరమ్మత్తులు, నెట్ చార్జీలు, తాగునీరు వంటి సదుపాయాలకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఇందులో విద్యుత్తు బిల్లులు చెల్లిస్తే మిగిలిన వాటికి ఒక పైసా కూడా మిగలడం లేదని ఆందోళనలో ఉన్నారు. దీంతో పెద్ద మొత్తము బిల్లులు బకాయిలుగా పెరిగిపోతున్నాయి. మన ఊరు - మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల కార్యక్రమాల ద్వారా జిల్లాలో సర్కార్ బడుల్లో ఫ్యాన్లు, లైట్లు, బోర్ పంపులు ఏర్పాటు చేశారు. ఇంతకుముందే డిజిటల్ విద్యలో భాగంగా ప్రొజెక్టర్లు,



కంప్యూటర్లు పాఠశాలలో ఉన్నాయి. మరోవైపు అధికారులు పాఠశాలలకు కేటగిరి-7 కనెక్షన్ ఇచ్చారు. పాఠశాలలో సెలవుల్లో మినహా విద్యుత్తు వాడకంతప్పనిసరి కావడంతో బిల్లులు పెరుగుతున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గదులు, డిజిటల్ తెరలు, విద్యార్థులు ఎక్కువ ఉండడంతో బిల్లు ఎక్కువగానే వినియోగించే అవకాశం ఉంది. వీటితో పోల్చితే కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలకు వచ్చే కరెంటు బిల్లులు ఎక్కువే.. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ నిర్వహణ నిధులు సరిపడా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొందరైతే సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాజా ప్రకటనతో విద్యాలయాల్లో కరెంటు తిప్పలు తప్పినట్లైంది.

సాంకేతిక విద్యకు ఎంతో దోహదం : జి కొమురయ్య , విద్యాశాఖ మండల నోడల్ అధికారి



అవసరాల కోసం విడుదల చేసే ప్రత్యేక నిధులు జాతీయ పండుగలు, కంప్యూటర్లు, ల్యాబ్ ల నిర్వహణ, స్టేషనరీలు, త్రాగునీరు తదితర సదుపాయాలను సరిపోవడం లేదు. విద్యుత్ బిల్లులు చెల్లిస్తే మిగిలిన వాటికి ఒక పైసా కూడా మిగలని పరిస్థితి. ఏదేమైనా విద్యుత్తు బిల్లులు మాఫీ చేయడం మంచి పరిణామం.

అతిపెద్ద సమస్య కరెంటుకే : ఎం. సంపత్, ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్టేషన్ ఘన్‌పూర్



ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అతిపెద్ద సమస్య కరెంటు బిల్లు ఒకటి. సకాలంలో కరెంట్ బిల్లులు కట్టకపోవడంతో విద్యుత్ అధికారులు కనెక్షన్ నిలిపివేస్తారు. కరెంటు లేక ఫ్యాన్లు తిరగక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉక్కపోతల్లో చదువులు కొనసాగించేవారు. సీఎం ప్రకటనతో సమస్య తీరిపోయింది.

ప్రజల సమస్యలపై స్పందించి రాసేది 'నవ తెలంగాణ'



సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైనది . మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు సమాజంలో అరాచకాలు అసమానతలపైన నిర్భయంగా 'నవ తెలంగాణ' వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం .నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు:

- డీఎస్ వెంకన్న, ఆర్డీఓ స్టేషన్‌ఘన్‌పూర్

'నవతెలంగాణ' దినపత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



రాష్ట్రంలో అనేక పత్రికలు పనిచేస్తున్నాయి. వాటి వ్యాపారం రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి. వాటిలో 'నవ తెలంగాణ' పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు రాస్తూ ఉంది. 'నవ తెలంగాణ' పత్రికలో పనిచేసే విలేకరులు, సిబ్బంది, పత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- భీమ్ శర్మ, ఏసీపీ స్టేషన్ ఘన్‌పూర్

'నవతెలంగాణ' కు వార్షికోత్సవ శుభాకాంక్షలు



అంకితభావంతో పని చేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయు వు పట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పని చేస్తున్న పత్రిక నవ తెలంగాణ. ప్రజా కోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటి కప్పుడు నూతన ఉత్తేజంతో నవతెలంగాణ పాఠకులకు చేరువవు తోంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు.

- అయ్యల శ్వేత, ఎస్సై తరిగొప్పుల

ఆధునిక శాస్త్రీయ విధానంతో కూరగాయల సాగు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామీణ ప్రాంతంలో గతంలో ఇంటి పెరట్ల ల్లో కూరగాయలు సాగు చేసేది. ఇంటి అవసరాల కొరకు దొండ, కాకర, సొరకా యవంటి చెట్ల పాదులు పెంచే ది. దీంతోపాటు పశుసంపద దాదాపు భూమి ఉన్న ప్రతి రై తుకు ఉండేది. ప్రతి ఇంటిలో నూ పాడిసమృద్ధిగా ఉండేది. మారుతున్న ఆధునిక కాలమానం ప్రకారం ఇళ్లల్లో కూరగాయల పెంపకం తగ్గిపోయింది. అదే విధంగా భూమి ఉన్న రైతు కూడా నీటిసౌకర్యం కలిగి ఉన్నను కూరగాయలు పెంచుటలో ఆసక్తి చూపడం లేదు. వ్యవసాయంలో పశువుల సంఖ్య తగ్గడంతోపాటు పాడి పశువులు సంఖ్య కూడా దినదినము తగ్గిపోతున్న పరిస్థితి కొనసాగుతుంది. రైతులు కూడా తమఅవసరములకు దగ్గరలోని వారాంతపు సంతలోకి వెళ్లి కూరగాయ లు తెచ్చుకుంటున్న పరిస్థితి కొనసాగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో కూరగా యలు పెద్దమొత్తంలో పండించాలన్న లక్ష్యంతో మండలంలోని శాతాపురం గ్రామంలోని యువరైతు లోనే శ్రీనివాస్ కు ఆలోచన కలిగింది.

తమ సొంత భూమి రెండు ఎకరాల విస్తీర్ణంలో శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ ఎరువులతో బీర కూర గాయ సాగు కోసం భూమి లో బీర పాదుల సాల్ల వెంట కర్రలు పాతి జాలిని అమర్చారు. దీని ద్వారా తీగ జాలికి పాకడం వల్ల గాలి కి మంచి దిగుబడి వస్తుందని అంటున్నారు. భూమిపై తీగ పారిన దానికంటే, జాలి పైకి పారడం వల్ల పురుగు మందు పిచికారి చేయడం కూడా సులభంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

కర్బూజా, బంతి తోట పెంచిన అనుభవంతో : లోనే శ్రీనివాస్, రైతు, శాతాపురం



గత కొన్ని సంవత్సరాల నుండి కర్బూజా, పుచ్చ పడ్ల తోటలను సాగుచేసినాను. అదేవిధంగా బంతి పూలతోట కూడా సాగు కూడా మంచి ఫలితాన్ని యి చ్చింది. శాస్త్రీయంగా సేంద్రియ ఎరువులతో కూరగా యలు పండించాలన్న లక్ష్యంతో రెండు ఎకరాలలో బీర సాగు చేస్తున్నాం. జాలీలకు కర్రలకు రూ.1లక్ష వరకు ఖర్చయ్యాయి. విత్తనాలు ఎరువులు కూలీలతో మరో రూ.1లక్ష ఖర్చు అయింది. పెద్దమొత్తం కూరగాయలు అమ్ముకొనుటకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం ఉంటే బాగుండేది. ప్రభుత్వం కూడాపండ్లు, కూరగాయలు, పూలు సాగు చే సే రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు ఇస్తే బాగుంటుంది.

పని భారంలో వ్యవసాయ విస్తరణాధికారులు

- విస్తీర్ణం ఎక్కువ సిబ్బంది తక్కువ
- పని భారం తగ్గించేందుకు క్లస్టర్లను పెంచాలి

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయ పంటల సాగు వివరాలను గుర్తించడంతో పాటు క్రాప్ బుకింగ్, పంటల బీమా, రైతుబీమాలను నమోదు చేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు పని భారంగా మారింది. 5 వేల ఎకరాల విస్తీర్ణానికి ఒక ఏ ఈ ఓ ఉండాల్సి ఒక్కొక్క ఏ ఈ ఓ కు 7000 నుండి 14వేల విస్తీర్ణం ఉండడంతో వ్యవసాయ విస్తరణ అధికారులకు పని భారం తప్పడం లేదు. పాలకుర్తి మండలంలో భౌగోళిక విస్తీర్ణం 64 వేల ఎకరాలు ఉండగా, సాగుకు యోగ్యమైన విస్తీర్ణం 50 వేల ఎకరాలు అందుబాటులో ఉంది. 5, ఎకరాలకు ఒక ఏఈఓ పనిచేయాల్సి ఉండగా పాలకుర్తి మండలానికి పదిమంది ఏఈవోలు పనిచేయాలి. మండలంలో 10 క్లస్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అప్పటి వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కేవలం 7 క్లస్టర్లను ఏర్పా టు చేసి ఏఈఓ లపై పని భారాన్ని పెంచారు. ఏడు క్లస్టర్లుగా విభజించిన క్లస్టర్ల పరిధిలో ఉన్న గ్రామాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఒక్కో గ్రామానికి మధ్య సుమారు 10 నుండి 15 కిలో మీటర్ల దూరం ఉండడంతో ఏఈవోలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల వారీగా విస్తీర్ణాన్నిబట్టి రెండు, మూడు గ్రామాలతో క్లస్టర్లను ఏర్పాటు చేస్తే ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించడానికి దోహదపడతాయి. సాగు పంటల వివరాలను



నమోదు చేయించుకునేందుకు రైతులు ఏఈఓలను సహకరించకపోవడంతో ఏఈవో లే రైతులను వెతుక్కుంటూ వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. గడువులోగా భీమ చేయకపోతే రైతులకు నష్టంజరిగే పరిస్థితి ఉంది. ప్రభుత్వం అందించే పథకాలను రైతులకు చేరవేయడంలో ఏఈవోల పాత్ర కీలకమైంది. వీటి నన్నింటిని అమలు చేయాలంటే 5 వేల ఎకరాలకు ఒక్కో ఏఈఓ పనిచేయాలని జీవో ఉన్నప్పటికీ జీవోలకు విరుద్ధంగా పనిభారాన్ని అప్పగించారు. క్రాప్ బుకింగ్ పంటల బీమా, రైతు బీమా లకు రుణ మాఫీ తోడు కావడంతో ఏఈఓ లకు పని భారం మరింత ఎక్కువయింది.జిల్లాలోని పాలకుర్తి మండలం అతిపెద్దమండలంగా సాగు విస్తీర్ణంలో ఎక్కువగా ఉంది. సాగుకు సరిపడా సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు క్లస్టర్ల రీ ఆర్గనైజేషన్కు శ్రీకారం చుట్టి ఏఈఓలకు పనిభారాన్ని తగ్గించేందుకు పాలకుర్తి మండలంలో 10 క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ఏఈఓలు కోరుతున్నారు.

'నవతెలంగాణ'కు వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక 'నవతెలంగాణ' నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ. బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణకు 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది, విలేకరులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

- జొన్నగొని హరితసుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపీపీ, తరిగొప్పుల

ప్రజల గొంతుకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజా సమస్యలకు వేదికగా, ప్రజల గొంతుగా, నిలబడుతూ సమస్యల పరిష్కార దిశగా కథనాలను వ్రాస్తూ ముందుకు వెళ్తున్న దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పత్రికలో పనిచేస్తున్న 'నవతెలంగాణ' సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. మరెన్నో ఉన్న త శిఖరాలను చేరుకొని మంచి కథనాలతో ఇంకా ప్రజలకు దగ్గరవ్వాలి. ప్రగతి వైపు మాత్రమే దష్టి సారించాలి. ఉద్య మాలకు 'నవతెలంగాణ' ఒకసైన్యంగా ప్రశ్నించే గొంతుగా నిలబడాలి.

- గుజ్జు రవీందర్, ఎంఆర్ఐ, తరిగొప్పుల

ప్రశ్నించే గళంకు శుభాకాంక్షలు

ప్రజల పక్షాన ఉంటూ ప్రశ్నించే గళం వినిపించే పత్రిక 'నవ తెలంగాణ' దినపత్రిక యాజమాన్యం, సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. భవిష్యత్‌లో మరెన్నో వార్షికోత్సవా లు జరుపుకోవాలని కోరుతున్నామన్నారు.

- బిరెడ్డి జార్జిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.175 కోట్లు



స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు


ఆదర్శ నియోజకవర్గాన్ని తయారు చేయడమే లక్ష్యం

'నవతెలంగాణ'తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రూ.175 కోట్లతో పాలకుర్తి నియోజకవర్గ అభివద్ధికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధికి రూ.10 కోట్లు సీడీఎఫ్ నిధులు, 5 కోట్లు ఎస్డిఎఫ్ నిధులు, 160 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేశామని తెలిపారు. 10కోట్ల సీడీఎఫ్ నిధుల్లో రెండు కోట్లు ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి, కోటి రూపాయలు ప్రభుత్వ కార్యాలయాలకు, మిగతా నిధులు గ్రామాల్లోని పలు అభివద్ధి కార్యక్రమాలకు కేటాయించామని తెలిపారు. ఐదు కోట్ల ఎస్డిఎఫ్ నిధులను తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఒక్కో మండలానికి రెండుకోట్ల50లక్షల నిధులను కేటాయించామని తెలిపారు. రూ.160కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాలల అభివద్ధి, నియోజకవర్గంలోని సీసీ రోడ్డు నిర్మాణం, ఆరోగ్య శాఖలో సబ్ సెంటర్ల ఏర్పాటు కోసం భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల భవనాల కోసం, తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు డ్రైనేజీల కోసం కేటాయించామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సుమారు పదివేల మంది కి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తొర్రూరు మండలంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి సహకారంతో 75ఎకరాల స్థలంలో స్కిల్‌డెవలప్మెంట్ కోసం తమసొంత భూమిని కేటాయించారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో 14రకాల నైపుణ్యతలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.









అనుదినం... జనస్వరం

జయశంకర్-భూపాలపల్లి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ, స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచిక


జయశంకర్ భూపాలపల్లి

12 పేజీలు

గురువారం 15 ఆగస్టు 2024

www.navatelangana.com

భూపాలపల్లికి మహార్ధశ !



ఈనెల 3న గణపురం మండలం గాంధీనగర్ మైలారంలో ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు



- సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చుతున్నాం
- జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల అభివృద్ధి
- సీఎం సహకారంతో భారీగా నిధులు
- బైపాస్ రోడ్డు మంజూరు
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అడుగులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ
- గురుకులాలన్నీ ఇక ఒకేచోట..
- గణపురం మండలం మైలారంలో
- ఇప్పటికే భూసేకరణ పూర్తి
- సుమారు 200 పరిశ్రమలు ఏర్పాటు
- 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా భూపాలపల్లి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో ప్రత్యేక ఇంటర్వ్యూ...



వివరాలు.. 9లో..



నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, పేద సమస్యలను ప్రజల ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేస్తూ నిజాయితీగా పని చేస్తున్న నవతెలంగాణకు అభినందనలు. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారు పేరుగా ఉన్న నవతెలంగాణ దిన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

-శ్యామ్ సుందర్, ఎంపీడీఓ, మల్హర్‌రావు




ప్రభుత్వానికి తెలిసేలా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక

రాష్ట్రంలో అనేక పత్రికలు పని చేస్తున్నాయి. వాటి వ్యాపారం, రాజకీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయి. కానీ నవతెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా వార్తలు రాస్తోంది. నవతెలంగాణ మరింత అభివద్ధి చెందాలి. నవతెలంగాణ పత్రికలో పని చేసే విలేకరులు, సిబ్బంది, పత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

-ఇప్ప మొండయ్య, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్, మల్హర్‌రావు



కష్టజీవుల పక్షంగా నికరంగా 'నవతెలంగాణ' నిలబడుతోంది.

సజనాత్మ కతతో ఎప్పటికప్పుడు నూతన శీర్షికలతో జనబహుళ్యంలోకి వస్తూ ప్రజల పక్షాన రాజీలేని వార్తలు అందిస్తోంది. సబ్బండ వర్గాల సమస్యలను ఎత్తిచూపుతూ అధికారులకు ఒక మార్గనిర్దేశనంలాగా పని చేస్తోంది. ఇది మరింత ముందుకు సాగాలని, ప్రజల పక్షాన ఇలాగే వార్తలు ప్రచురించాలని మనసారా కోరుకుంటున్నాను.

నవతెలంగాణ-మల్హర్‌రావు

- వొన్న తిరుపతిరావు, తాడిచెర్ల సింగిల్ విండో డైరెక్టర్



అన్ని రకాల వార్తలతో ముందుకు..

నవతెలంగాణ 9సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళ, వాతావరణం మొదలైన రంగాల న్యూస్ అందిస్తున్నందుకు ధన్యవాదాలు. అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పించినందు కృతజ్ఞతలు. వాస్తవాలను చూపిస్తూ ప్రజలకు కండ్లకు కట్టినట్టు చూపించే పత్రిక నవతెలంగాణ. భవిష్యత్తులో మరింత ఉన్నతికి చేరుకోవాలి.

నవతెలంగాణ-మల్హర్‌రావు

-మల్కా భాస్కర్‌రావు, తాడిచెర్ల హైస్కూల్ పధానోపాధ్యాయుడు



ప్రజలకు ఉపయోగపడేలా నవతెలంగాణ కథనాలు

ప్రజలందరికీ ఉపయోగపడేలా మంచి వార్తలు, కథనాలు రాయాలి. అప్పుడే ప్రజల పత్రికకు ఇమేజ్ పెరుగుతోంది, ఆధరణ వస్తుంది. నవతెలంగాణ దిన పత్రికలో కూడా అలాంటి. వార్తలు రాస్తున్నారు. పత్రికను అందరికీ అందుబాటులో ఉంచాలి. నవతెలంగాణ పత్రికలో పని చేస్తున్న విలేకర్లు, సిబ్బందికి 9వవార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

-చింతలపల్లి మలహల్‌రావు, తాజా మాజీ ఎంపీపీ



ప్రజల శ్రేయస్సే నవతెలంగాణ లక్ష్యంగా

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజల కోసమే పని చేస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారుపేరుగా ఉన్న నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

- దండు రమేష్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

చిట్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ



నవతెలంగాణ-చిట్యాల

నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ చిట్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్, గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ నవతెలంగాణతో మాట్లాడారు. చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతుల పక్షాన ఉండి మార్కెట్ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి నిధులు మంజూరు చేయించి మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తానని తెలిపారు. మండల కేంద్రంలో మార్కెట్ స్థలం రెండు ఎకరాల పైన ఉందని తెలిపారు. అధునాతన పద్ధతులతో మార్కెట్ లో పాలకవర్గానికి చైర్పర్సన్‌కు ప్రత్యేక నూతన బిల్డింగ్ ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నవ తెలంగాణకు ప్రత్యేక తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి

మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ వ ఎండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-చిట్యాల

నవతెలంగాణ పత్రికకు మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ... నవతెలంగాణ పత్రిక పేదల పత్రిక అని అన్నారు. కార్మికుల కర్షకుల శ్రమ జీవుల పేద ప్రజల పక్షా న నిలబడి ఎన్నో కథనాలు రాసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ పత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


గ్రంధాలయ భవనాన్ని నిర్మించాలి



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో గ్రంధాలయాన్ని స్థాపించి సుమారుగా 40 సంవత్సరాలు పూర్తి అయింది. ఇప్పటికీ సొంత భవనం లేక గ్రామపంచాయతీ రూములోనే గ్రంథాలయ , నిర్వహణ నిర్వహించడం జరుగుతుంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పుస్తకాలు పూర్తిగా తడిసిపోయాయి బీరువాలు చిలుము పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత స్థలం గ్రంధాలయానికి ఉన్నప్పటికీ భవన నిర్మాణంలో పాలకులు పట్టించుకోకపోవడంతో నేటికీ గ్రంథాలయం సంత భవనాన్ని చిట్యాల మండల కేంద్రంలో నిర్మించ లేకపోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే అధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠకులు మరియు శాఖ గ్రంధాలయాల లైబ్రేరియన్ గంగాధరి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు అండగా నవతెలంగాణ దినపత్రిక



రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక. ఈ రోజుల్లో ఒక్కో పత్రిక ఒక్కో పార్టీకి కొమ్ము కాసే విధంగా పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు కొమ్ము కాసేలా కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా వారిని చైతన్యవంతం చేసేలా పని చేస్తున్న నవతెలంగాణ దినపత్రిక విలేకరులు, సిబ్బందికి తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- అక్కల బాపు యాదవ్, యువైఏపిఐ రాష్ట్ర అధ్యక్షుడు

యంత్రలక్ష్మికి నిధులొచ్చేనా?

వ్యవసాయ యాంత్రీకరణ
అమలులో నిర్లక్ష్యం
రైతుబంధుతోనే సరిపెట్టిన గత ప్రభుత్వం



సబ్సిడీ పరికరాల పంపిణీపై
దృష్టి సారించాలని కోరుతున్న రైతులు
నవతెలంగాణ-మల్హర్‌రావు

పంటల సాగులో ఖర్చుల తగ్గింపుతో పాటు పనులు వేగంగా చేసేందుకు యంత్రాలను వినియో గించాల్సి ఉంది. ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకానికి నిధులను కేటాయించకపోవడంతో ఈ పథకం స్వస్తి పలికినట్లేనా అనే సందేహం వ్యక్తమ వుతోంది. 2018 వర్షాకాల సీజన్ నుంచి రైతుబంధును గత ప్రభుత్వం అమలు చేసింది. పెట్టుబడి సాయం అందిస్తున్నామనే ఉద్దేశ్యంతో యంత్రాల కొనుగోలుకు సబ్సిడీకి నిధులను కేటాయించడం నిలిపివేశారు. ఫలితంగా రైతులు యాంత్రీకరణ వైపు మొగ్గుచూపాలంటే భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. వ్యవసాయ యాంత్రీకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రాయితీ నిధులను మంజూరు చేసేవి. రైతులకు ప్లవ్లు, నాగళ్లు, కేజ్వీల్స్, రోటవేటర్లు, గొర్రు, పాలథీన్ కవర్లు, పసుపు ఉడికించే యంత్రాలు, మక్కలు ఒలిచే యంత్రాలను 30 నుంచి 50 శాతం రాయితీపై అందించేవారు.గత ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో యంత్రలక్ష్మి పథకాన్ని ప్రత్యేకంగా అమలులోకి తీసుకొచ్చి భారీ సబ్సిడీపై ట్రాక్టర్లను రైతులకు అందిం చారు. ఓ దశలో మండల వ్యాప్తంగా 6 ట్రాక్టర్లను ఒకేసారి రైతులకు అందించారు.

ట్రాక్టర్ల కొనుగోలు భారం తప్పడంతో రైతులకు దుక్కి దున్నడానికి అనువైన మార్గం లభించింది. ప్రత్యేకించి మండలంలో వాణిజ్య పంటల సాగు ఎక్కువగా ఉండటంతో యాంత్రీకరణకు బడ్జెట్ కేటాయింపులో ప్రాధాన్యం దక్కేది. ప్రతి ఏటా రూ.2 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు రాయితీ పథకాలకు నిధులు మంజూరయ్యేవి. 2018లో యాంత్రీకరణ పథకం అమలును నిలిపివేయడంతో రైతులు రాయితీకి నోచుకోక ని ఆర్థిక భారం మోస్తున్నారు. గడచిన నెలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో లో యాంత్రీకరణకు నిధులు కేటాయి స్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కానీ వాటి అమలు కోసం మార్గద ర్శకాలు జారీ చేయక పోవడంతో పథకం అమలుపై స్పష్టత లోపించింది. ప్రభు త్వం స్పందించి యాం త్రీకరణ కోసం ప్రోత్సాహకాలను పునరుద్ధరిం చాలని పలువురు కోరుతున్నారు.

సన్నకారు రైతులను ప్రోత్సహించాలి
: అక్కల బాపు యాదవ్ (రైతు సంఘం నాయకుడు)

వ్యవసాయ యాంత్రీ కరణలో చిన్న, సన్నకారు రైతు లను ప్రోత్సహించాలి. 2018కి ముందు అమలు చేసిన రాయితీ పథకాలను పునరుద్ధరించాలి. ఎంతో మంది రైతులు యం త్రాలను కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు.


కార్మికులకు అండగా ఉన్న పత్రిక నవ తెలంగాణ



కార్మికులకు అండగా ఉన్న పత్రిక నవ తెలంగాణ అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ అన్నారు ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న పత్రిక అన్నారు.


కట్కూరి శ్రీనివాస్ (మార్కెట్ కమిటీ డైరెక్టర్)


వీరుల గుట్టలు.....!



- కాపురం గుట్టల్లో కాకతీయ సైన్యం తర్ఫీదు -రహస్య సైనిక స్థావరాలు
- శత్రువుల రాకను ముందే పసిగట్టేందుకు ఏర్పాట్లు - శత్రుదుర్భేద్యమైన కోటలకు నెలవు

సేనాని పోతుగంటి మైలి సారథ్యంలో....







రహస్య సైనిక స్థావరాలు శత్రువుల రాకను ముందే పసిగట్టేందుకు ఏర్పాట్లు, శత్రు దుర్భే ద్యమైన కోటలకు నెలవు సేనాని పోతుగంటి మైలి సారథ్యంలో సేనలు. చాటుతూనే ఉన్నా యి. కాకతీయుల రాజ్యాన్ని శత్రువుల నుంచి కాపాడే బలమైన సైన్యం కదలాడిన నేల అది. పచ్చని చెట్లు, ప్రకతి చెక్కిన చక్కని రూపాలు పులుముకున్న ఈ గుట్టలు నేటికీ ప్రత్యేకమే. మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామపరిధిలోని కాపురం ఆదివాసీ గిరిజన తండా సమీపంలో ఉన్న కాపురం గుట్టల ప్రత్యేకతపై నవ తెలంగాణ కథనం.

నవతెలంగాణ-మల్హార్‌రావు

కాకతీయుల కరవాలం పౌరుషానికి సాక్ష్యాలు, శత్రు దుర్భేద్యమైన కోటలు, చారిత్రక కట్టడాలకు నెలవు. వీరుల పాదం తాకి మురిసిన రాళ్లు నేటికి పౌరుషాన్ని నిలవలేకపోయాడు. లొంగిపోయి సంది చేసుకున్నాడు. కాని విజయంలో ముప్పుతిప్పలు పడటానికి కార ణం రామగిరి, ప్రతాపగిరి కోటల్లోని రహస్య దీంతో కాకతీయ సామ్రాజ్యం మొత్తం తిరిగిన పోతుగంటి మైలి చివరకు మల్హార్ రావు మం డలం కాపురం సరిహద్దులోని ఎత్తైన మూడు కొండలను గుర్తించి అక్కడే కాకతీయ సైనికుల రహస్య శిబిరాన్ని ప్రారంభించాడు. కొంతకాలం పాటు ఢిల్లీ చక్రవర్తులకు స్థావరాలని గుర్తించిన మాలిక్ కాఫర్ వాటిని ధ్వంసం చేపించాడు. దీం తో ఆందోళన చెందిన ప్రతాపరుద్రుడు మరో రహస్య స్థావరం ఏర్పాటు చేయాలని కాకతీయ సైన్యాధ్యక్షుడుని ఆదేశించాడు. కప్పం చెల్లించిన ప్రతాప రుద్రుడు కాకతీయ రాజ్యంలో ఏర్పడిన కరువు కాటకాలతో కొంతకాలం కప్పం చెల్లించక పోవడంతో ఆగ్రహించిన తుగ్లక్ కుమారుడు ఉల్లుఖాన్ క్రీ.శ. 1321 లో కాకతీయ రాజ్యంపై మరోసారి దండయాత్ర చేశాడు.

చరిత్ర...

భూపాలపల్లి జిల్లా.. మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపరిధి కాపురం గిరిజన తండా సరిహద్దుని అనుకొని కాపురం గుట్టలు ఉన్నా యి. అందులో ఒక గుట్టపై కాకతీయ రాజుల సై నిక స్థావరం ఉంది. అప్పట్లో కాకతీయ సైనిక అ ధికారులు ఈ ప్రాంతం శత్రు దుర్భేంద్యంగా ఉం టుందని భావించి ఇక్కడ రహస్య స్థావరం ఏర్పా టు చేశారు. ఇక్కడ కాకతీయ సైనికులకు కఠోర శిక్షణ ఇచ్చి వారికి యుద్ధ మెలుకువలు నేర్పించి యుద్ధానికి సిద్ధంగా ఉండేవారు. శత్రువుల దాడి నుంచి తప్పించుకోవడానికి స్థావరం చుట్టూ బలమైన రక్షణ గోడలను ఏర్పాటు చేశారు. స్థా వరం నిర్మించేందుకు అవసరమైన డంగు సున్నా న్ని గుట్టపైనే తయారు చేసేవాళ్లు. డంగు సు న్నం తయారు చేయడానికి ఉపయోగించిన రోళ్లు ఇంకా గుట్టపై చెక్కు చెదరకుండా ఉన్నా యి. సైనిక అవస రాల కోసం గుట్టపై బావులు తప్పించారు. ఈ నిర్మాణం రెండో ప్రతాప రుద్రుడి కాలం నాటిది. కాపరం గుట్ట రహస్య స్థావరానికి సమాంతరంగా పచ్చిమ దిశలో రామగిరి ఖిల్లా, తూర్పు దిశలో ప్రతాపగిరి ఖిల్లా ఉన్నాయి. క్రీ.శ. 1303 లో ఢిల్లీ చక్రవర్తి అల్లా ఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ బాపర్ కాకతీయ రా జ్యంపై దండెత్తాడు. మాలిక్ భావర్ దాడిని ముందే పసిగట్టిన కాకతీయ సామ్రాజ్య సైన్యా ధ్యక్షుడు పోతుగంటి మైలి తన సైన్యంతో హు జూరాబాద్ సమీపంలోని ఉప్పరపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎదుర్కొని పోరాడాడు. అప్పటికే రామ గిరి, ప్రతాపగిరి కోటల్లో ఉన్న సుశిక్షితులైన సైని కుల సాయంతో మాలిక్ భాఫర్ ని ముప్పు తిప్ప లు పెట్టాడు. అయితే మాలిక్ భాఫర్ మరోసారి దండయాత్ర చేశాడు. ఈ సారి కాకతీయ సైన్యాధ్యక్షుడు పోతుగంటి మైలి సాయంతో ప్రణాపరుద్రుడు ఢిల్లీ రాజుల దాడిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నాడు. దాడిని ఎదుర్కొవడంలో కాపురం గుట్టలో శిక్షణ పొందిన సైనికులు ముఖ్య పాత్ర పోషించారు. ఓటమిని అవమానంగా బావించిన ఉల్లుఖాన్ కొంతకాలంతర్వాత మరోసారి తన సైన్యంతో కాకతీయులపై దండెత్తాడు. ఈ దాడిలో కూడా ప్రతాపరుద్రుడి సైన్యం వీరోచితంగా పోరా డింది. కాని చివరికి ప్రతాపరుద్రుడు యుద్ధంలో ఓడిపోయి బందీగా పట్టుబడటంతో కాకతీయు ల పోరాటం ముగిసింది. తాము ముప్పుతిప్పలు పడటానికి కారణమైన కాపురం గుట్టపైన ఉన్న సైనిక స్థావరాలను తుగ్లక్ సేనలు ధ్వంసం చేశాయి. అలా దెబ్బతిన్న కాపురం గుట్టలు నేడు కాకతీయ చరిత్రకు సజీవ సాక్షాలుగా నిలుస్తు న్నాయి.

కట్టడాలని కాపాడాలి

అరుదైన కాకతీయ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉన్న మండలంలోని కాపురం గుట్టల్లో శిథిలావస్థలో ఉన్న ఆలయాలకు రక్షణ కరువవడంతో కొంత మండి గుప్త నిధులు లభిస్తాయనే ఆశతో అనేక మంది గుట్టపై తవ్వకాలు జరుపుతు న్నారు. దాంతో కొన్ని కట్టడాలు ధ్వంసం అయ్యాయి. చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉన్న కాకతీయ సంపదను కను మరుగు కాకుండా అధికారులు కాపాదాలని ప్రజలు,మేధావులు కోరుతున్నారు.

బావులు - గుహలు...

కొండలమీద కాపు కాసే సైనికుల దాహం తీర్చడానికి క్యాన్లను తలపించేలా రెండు బావులను నిర్మించారు. వర్షపు నీటిని ఓడీసీ పట్టేలా, పల్లంగా ఉన్నవైపు గోడ కెట్టారు. 'కాపు రంగుట్టల్లో సహజసిద్ధంగా ఏర్పడిన రెండు రాతిగుహలు న్నాయి. ఇక్కడి రెండు కొండలను కలుపుతూ 500 మీటర్ల మేర సహ జసిద్ధంగా ఏర్పడ్డ రాతిగోడ కనిపిస్తుంది..

కాపురం గుట్టపై బైరవి మాత ఆలయం....

మండలంలోని కాపురం గుట్టపై బైరవీ మాత అబ్బురపరిచే కొండలు తాడిచెర్ల నుండి7 కి.మీ. దూరంలో 'కాపురం' అనే గ్రాము ఉన్నది. ఆలయం కొలువై ఉంది అప్పట్లో యుద్ధ వీరులు బైరవీ మాతని తమ ఆరాధ్య దైవంగా పూజించేవాళ్లు.అమ్మ వారికి పూజలు చేసి జంతు బలులు ఇచ్చేవారు. యుద్ధానికి వెళ్లే ముందు సైనికులు బైరవీ మాత ఆలయంలో పూజలు చేసి యుద్ధానికి బయలుదేరేవాళ్ల గుట్టపై మరో పక్కలో ఉన్న శివాలయం, విష్ణు మూర్తి ఆలయం ఉన్నాయి.

అబ్బరపరిచే కొండలు...

తాడిచెర్ల నుంచి 7 కిలోమీటర్ల దూరంలో కాపురం అనే గిరిజన గ్రామం ఉంది. ఈ పల్లె సరిహద్దులో 5వేల వేకారాల ఆయకట్టు గల కాపురం చెరువు వద్దకు వెళ్తే కొద్దీ దూరంలోనే దట్టమైన అడవి, మూడు కొండలు కనిపిస్తాయి. శత్రు దుర్భే ద్యమైన ఈ కొండలు కాకతీయులకు సైనిక రహస్య స్థావ రాలుగా ఉపయోగించబడ్డాయి.ఇందుకు సంబంధించిన ఆ ధారాలు కపించాయి. ఇందులోని ఒక కొండపై విష్ణుమూర్తి ఆలయం నేటికి చెక్కు చెదరలేదు. ఆలయ నిర్మాణంలో ఉప యోగించే పెద్దరాతి స్తంభాలూ ఇక్కడ లభించాయి. కొండచుట్టూ సహజ సిద్ధంగా ఏర్పడిన రాతి గోడ ఎంతటి శతువునైనా నిలువరిస్తుంది.దీనికి పక్కనే కోట గోడలు బురుజాలు దర్శమిస్తాయి. కొండ పైభాగంలో సైనికుల అవాసాలుగా రెండు భారీ గుహలున్నాయి..



దక్షిణ కాశీగా 'కాళేశ్వరం'







నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ఓకే పానవట్టంపై రెండూ లింగాలతో దక్షిణ కాశీగా వెలుగొందుతుంది. తెలంగాణ రాష్ట్రం, జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం, దట్టమైన అడవి మధ్యలో, చుట్టూ రమ్యమైన ప్రకృతి రమణీయతల మధ్యన, పవిత్ర గోదావరి నది ఒడ్డున వెలసిన ఈ క్షేత్రం చాలా ప్రాచీనమైనది.

ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతీ నది ప్రవహించడం వలన త్రివేణి సంగమ తీరమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధిచెంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఇక్కడికి ప్రజలు తరలివస్తారు. దేశంలో ఎక్కడా లేని వి ధంగా కాళేశ్వరంలో ఒకే పానవట్టంపై లింగా కృతిలో యముడు, శివుడు కలిసి ఉండడం విశేషం. కాలుడు, ఈశ్వరుడు కొలువై ఉండ డంతో కాళేశ్వరంగా పేరు వచ్చిందని చెబు తారు. భక్తులు ముందుగా యమ లింగాన్ని, వెం టనే శివ లింగాన్ని అభిషేకిస్తూ, స్పర్శ దర్శనం చేసుకోవడం ఆనవాయితి.

త్రివేణి సంగమం

గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కాళేశ్వరంలో సంగమిస్తాయి. ఎందరో మునులు త్రివేణి సంగమాన ప్రాణాయామం, ధ్యానం, సంధ్యా వందనంతో తపస్సు చేసే శక్తిని పెంపొందించుకునే వారని స్కంధ పురాణం చెబుతోంది. పూర్వం కాకతీయుల గురువులు, ఆరాధ్యులు ఉండేవారని చరిత్ర చెబుతోంది. కాకతీయ రాజులు విజయాలు పొందినప్పుడు ప్రథమంగా కాళేశ్వర క్షేత్రాన్ని దర్శించుకునే వారని శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. నదులకు పన్నెండేళ్లకోసారి పుష్కరాలు వస్తాయి. అయితే కాళేశ్వరంలోని త్రివేణి సంగమానికి మాత్రం మూడు పుష్కరాలు వస్తుంటాయి. 2015లో గోదావరి పుష్కరాలు జరుగగా తిరిగి 2027లో, 2010లో ప్రాణహిత పుష్కరాలు నిర్వహించగా 2022లో పుష్కరాలు వస్తాయి, సరస్వతి నదికి 2013లో పుష్కరం రాగా 2025లో తిరిగి వస్తాయి.

స్థల పురాణం-విశిష్టత

గర్భగుడిలో రెండు శివలింగాలు ఉండటం ఈ దేవాలయ ప్రత్యేకత. ఈ రంధ్రంలో నీరు పోసి అభిషేకిస్తే ఆ నీరు అక్కడికి సమీపంలో ఉన్న గోదావరి, ప్రాణహిత సంగమ స్థలంలో కలుస్తుందని ప్రజల నమ్మకం.

Best Wishes!

ప్రజా సమస్యల సమస్యల పరిష్కారం కోసం

'నవతెలంగాణ' అలుపెరుగని కృషి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో ఉషోదయాన్ని నింపుతూ అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ.. పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న 'నవతెలంగాణ' యాజమాన్యానికి పాత్రికేయులకు, సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవ తెలంగాణ పత్రిక లక్ష్యసాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా వార్తా సేకరణ యంత్రాంగాన్ని ఏర్పరుచుకుని ప్రజల సహాయంతో వార్తను సచిత్రంగా వేగంగా చేరవేయగల యంత్రాలను సమకూర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలకు విశ్లేషణ యుక్తంగా పాఠకులకు అందించడాన్ని కొనసాగిస్తూనే స్థానిక వార్తలకు పెద్దపీట వేసింది. రాజకీయ బేధాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా వార్తా విలువ కలిగిన ప్రతి ఘటన నవ తెలంగాణ వార్తగా చూపెడుతూ వస్తున్నది. తెలంగాణ గడ్డ నుంచి వెలువడుతున్న ప్రధాన పత్రికల్లో 'నవతెలంగాణ' ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకుంది. నిజాయితీ నిబద్ధతతే పునాదులుగా పయని స్తున్నది. ప్రజల దృష్టితోనే వార్తా విశ్లేషణాలు వ్యాఖ్యానాలు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో విలువలకు కట్టుబడే వారా కథనాలు వెలువడుతున్నాయి. ఆర్థికంగా అట్టడుగునున్న ప్రజల గొంతుగా నిలు స్తున్న వెలుగుదీపిక అందరి 'నవతెలంగాణ పత్రిక' అని చెప్పవచ్చు. సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తున్నది. నవతెలంగాణ ప్రజలను చైతన్యవంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు శీర్షికలు ప్రచురిస్తూ కార్మికవర్గానికి బాసటగా నిలుస్తున్న పత్రిక నవతెలంగాణకు మనస్ఫూర్తిగా తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

జనం గొంతుక

'నవతెలంగాణ' దినపత్రిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేటి పరిస్థితుల్లో రకరకాల పేర్లతో కొత్తపుంతలు తొక్కుతోంది. జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు రక్షణ కవచంగా ఒకప్పుడు పత్రికలు నిలిచేవి. ఆ రోజుల నుంచి పాత్రికేయత కంటే పెట్టుబడిదే పైచేయిగా వేగంగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమవద్ద ఉన్న డబ్బు మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మరుగున పడేస్తున్న రోజులకు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అన్న నినాదంతో 40ఏండ్లపైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 'అనుదినం..జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుకగా నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగునున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 9వసంతాలు పూర్తి చేసు కుంది. మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థి తులూ నెలకొన్నాయి. ఇప్పుడున్న ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పుడంటే అప్పుడు మార్చుకొంటున్న దారిలోనే మీడియా సంస్థలూ నడుస్తు న్నాయి. పత్రికారంగంలో భీష్మ పితామహులుగా కీర్తిపొందిన ఎం.చలపతిరావు లాంటి వారు పత్రి కలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు.

నవతెలంగాణ ప్రస్థానం...

ప్రజల పక్షానే వార్తా విశ్లేషణలు, కథనాలు ప్రజాస్వామ్యం, లౌకిక విలువలకు పట్టం నిజాయితే పునాదులుగా పయనమై 'ప్రజాశక్తి' వారసత్వాన్ని కొనసాగిస్తూ 10వ వసంతంలోలో అడుగుతున్నది. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపైనా పాలకులు టాక్స్ పెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అను దినం.. జన స్వరం' అనే నినాదంతో 'నవతెలంగాణ' పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికి స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యా నాలు అందిస్తోంది. కేవలం ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో 'నవ తెలంగాణ' ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుని సంస్థ ఉద్యో గులు, సిబ్బంది త్యాగాలకోర్చి ప్రజల గొంతును కాపాడేందుకు ఒక యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకుంటూ వస్తూ తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని ముందుకు సాగుతోంది నవతెలంగాణ.



నైతిక విలువలతో కూడిన పత్రిక నవతెలంగాణ

నైతిక విలువలతో కూడిన పత్రిక నవ తెలంగాణ. ప్రజలకు సంబంధించిన వార్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల మద్దతు నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. ఎనిమిది వసంతాలు పూర్తి చేసుకుని 9వ వసంతంలోకి అడుగెడుతున్న నవతెలంగాణ పత్రికకు, యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. అభినందనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

సీఐ రామచంద్రరావు, మహాదేవపూర్



ప్రజల కోసం పనిచేసే పత్రిక 'నవతెలంగాణ'

ప్రజల కోసం పనిచేసే పత్రిక నవతెలంగాణ పత్రిక. గతంలో ప్రజాశక్తిగా అవతరించి తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొమ్మిది సంవత్సరాలుగా నవతెలంగాణ పత్రికగా అవతరించి ప్రజల కోసం పనిచేస్తు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తోంది. సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్న నవతెలంగాణ నేడు తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవ తెలంగాణ యాజమాన్యంతో పాటు పాత్రికేయులకు సిబ్బందికి, పాఠకులకు అభినందనలు. ధన్యవాదాలు.

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎంపీడీఓ కె వెంకటేశ్వర్లు, మహాదేవపూర్



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ వారధిగా నిలుస్తుంది. ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియ జేస్తూ ప్రజల మధ్య ప్రభుత్వ మధ్య వారిధిగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం జరుపుకునే సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు సిబ్బందికి శుభాకాంక్షలు.

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తిరుపతిరెడ్డి, మహాదేవపూర్



సమాజ స్ఫూర్తితో పని చేసే పత్రిక నవతెలంగాణ

సమాజ స్ఫూర్తితో నవతెలంగాణ పత్రిక పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక ప్రజల కోసం కార్మికుల కోసం ఉద్యోగుల కోసం విశేష కృషి చేస్తోంది. నాటి ప్రజాశక్తి నుండి నేడు నవతెలంగాణ పత్రిక వరకు ప్రజల కోసం విలువలతో కూడిన పత్రిక రాష్ట్రంలో అవతరించిందే నవతెలంగాణ పత్రిక. అనేక ఒడిదుడుకులు, రాజకీయ ఒత్తిళ్లు ఎదుర్కొంటూ ప్రజా గొంతుకగా నిలవడం ఒక్క నవతెలంగాణకే సాధ్యం. మరిన్ని విజయాలు పత్రిక సాధించి అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నాను. నవతెలంగాణ 9వ వార్షికోత్సవముగా పత్రిక యజమాన్యానికి, విలేకరులకు సిబ్బందికి, పాఠకులకు అభినందనలు.

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎస్సై కే పవన్ కుమార్, మహాదేవపూర్



కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల కోసం పనిచేస్తున్న పత్రిక

రాష్ట్రంలో నాడు ప్రజాశక్తి నేడు నవతెలంగాణగా అవతరించిన పత్రిక. కార్మికులు కర్షకులు, ఉద్యోగుల కోసం పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ. నేటి సమాజంలో పత్రికలు పనిచేయాలంటే కత్తి మీద సాము లాంటిది. అయినప్పటికీ ప్రజల కోసం పనిచేస్తూ పత్రిక నిలబడుతోంది. ఈ సందర్భంగా నవతెలంగాణ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, పాఠకులకు అభినందనలు.

నవతెలంగాణ-మహాదేవపూర్

డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, మహాదేవపూర్



పత్రికలు ప్రజల కోసం పనిచేయాలి

పత్రికలో ప్రజల సమస్య కోసం పనిచేయాలి.రాష్ట్రంలో ఉన్న పత్రికలలో నవతెలంగాణ ఒకటి. అన్ని సమస్యలను ఎదుర్కొని ముందుకు నడుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ పత్రిక. ప్రస్తుతం నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం ఉద్యోగులు కార్మికుల కోసం పనిచేస్తుంది. పత్రికలు ప్రజల కోసం పని చేస్తూ ప్రజల మద్దతు కోరాలి. ఈనేపథ్యంలో నవతెలంగాణ 9వ వార్షికోత్సవంగా సందర్భంగా యాజమాన్యానికి విలేకరులకు, సిబ్బందికి పాఠకులకు అభినందనలు.

నవతెలంగాణ-మహాదేవపూర్

లింగంపల్లి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు

రేషన్...ఆశలు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో అర్హులైన అనేక మంది రేషన్ కార్డుల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తు7న్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో త్వరలో ఈ ప్రక్రియకు ముందడుగు పడనుంది. తాజా నిర్ణయంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సాంకేతిక తప్పిదాలతో కొంతమంది పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగిస్తున్నా కొత్త పేర్ల నమోదు ప్రక్రియ మాత్రం ముందుకు సాగకపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొత్తగా వివాహమైన జంటలకు సైతం కొత్త కార్డులు అందడం లేదు. మరికొంత మంది పిల్లల వివరాలు కార్డులో నమోదు చేసుకునేందుకు ఏళ్లుగా మీసేవ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం నగదు కూడా చాలా. మందికి అందని పరిస్థితి. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఆరోగ్యశ్రీ, విద్యార్థుల స్కాలర్ షిప్ తోపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో క్షేత్ర స్థాయిలో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కార్డుల మంజూరుపై ఆరా తీస్తున్నారు. రేషన్ కార్డుదారులు రా7ష్టంలో ఎక్కడైనా సరుకులు పొందే వెసులు బాటు ఫోర్టబిలిటీ ద్వారా కల్పించింది. దీంతో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు సైతం కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.

మండలంలో ప్రస్తు తం రేషన్ కార్డులు కలిగిన వారు తమ పిల్లల పేర్లు కొత్తగా నమోదు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. గత 15 రోజులుగా మీసేవ కేంద్రాల్లో కొత్త పేర్లు నమోదు చేసుకునేందుకు ఆన్లైన్ ఆప్షన్ కల్పించడంతో మండలంలో పలువురు దరఖాస్తు చేసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో ప్రసుత్తం సంబంధిత వెబ్సైట్ తెరుచుకోవడం లేదు. తాజాగా రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడంతో కార్డుల మంజూరుకు మార్గం సుగమమం అయింది.అయితే దీనిపై పౌరసరఫరాల శాఖ నుంచి పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులు దరఖాస్తు చేసుకునే వీలుంది.

ఏళ్లుగా నిరీక్షణ..

మండలంలో 19 రేషన్ దుకాణాలు, ప్రస్తుతం 8,906 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో ఏఏప్ ఎస్ కార్డులు 1,385, ఏప్ ఎన్ సి కార్డులు 7,521,అన్ని గ్రామాల్లో కలిపి యూనిట్లు 24,700 ఉండగా, వీటి ద్వారా ప్రతినెలా 3,99,0,35 మెట్రిక్ టన్నుల బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నారు. కుటుంబ సభ్యుల్లో ఒక్కొకరికి ఆరు కిలోల బియ్యం చొప్పున ఉచిత బియ్యం అందజేస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దాదాపు 9,60 మంది ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వం 2021 జూలైలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది నిరుపేదలను గుర్తించి కొత్త కార్డులు జారీ చేసింది. అయితే అర్హులైన చాలా మందికి రేషన్ కార్డులు అందలేదు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబంలో వివాహం తర్వాత చాలా మంది ప్రత్యేక రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. భార్య పేరు పొందుపరచడం, కొత్తగా పిల్లల పేర్లు చేర్పించేందుకు కూడా దరఖాస్తు చేసుకుని ఏళ్ల నుంచి నిరీక్షిస్తున్నారు.

ప్రజల పక్షాన నిలిచే పత్రిక 'నవతెలంగాణ'



ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవ తెలంగాణ అని మాజీ జెడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ అన్నారు ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు రాజకీయ సమస్యలపై సుదీర్ఘ విశ్లేషణ ఉంటుందన్నారు.

గణపురం : మాజీ జెడ్పీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్,

ప్రజా సమస్యలు వెలికి తీసే పత్రిక నవ తెలంగాణ



ప్రజా సమస్యలు వెలికి తీసే పత్రిక నవ తెలంగాణ అని మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న అన్నారు. ప్రజా సమస్యలతో పాటు కార్మికుల సమస్యలు వెలికి తీసి ప్రజల్లో చిరస్థాయిలో నిలిచిపోయిన పత్రిక నవతెలంగాణ అన్నారు.

గణపురం : కొత్త వెంకన్న మాజీ సర్పంచ్ చెల్పూర్

ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవతెలంగాణ



ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవ తెలంగాణ అని అన్నారు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ మంచి కథనాలు రాస్తున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ అన్నారు.

గణపురం : మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు

ప్రజలకు వారధిగా ఉండే పత్రిక నతతెలంగాణ



ప్రజలకు వారధిగా ఉండే పత్రిక నవతెలంగాణ అని సొసైటీ వైస్ చైర్మన్ కావాటి రవీందర్ అన్నారు. ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యలు వెలికితీస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు నిలిచిపోయిందన్నారు.

గణపురచం : చేల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావాటి రవీందర్:

కార్మికులకు అండగా 'నవతెలంగాణ'



కార్మికులకు కర్షకులకు అండగా ఉన్న పత్రిక నవ తెలంగాణ అన్నారు నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు.

- నడిగొట్టి రాములు, కర్ర రఘుపతి ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు

పశువులకు సోకే వ్యాధుల పట్ల..

పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

పశు వైద్యశాలలో అందుబాటులో టీకాలు
పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్



నవతెలంగాణ-శాయంపేట

వర్షాకాలంలో పశువులకు, జీవాలకు సోకే వ్యాధుల పట్ల పాడి రైతులు, గొల్ల కురుమలు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై 'నవ తెలంగాణ'తో ఆయన ముచ్చటించారు. గొర్రెలకు నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని, వీటి నివారణకు బీటీ వ్యాక్సిన్‌లు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని తెలి పారు. గొర్రెలకు, మేకలకు గాలికుంటు వ్యాధి సోకితే, వీటి నివారణకు కూడా వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పశువులకు ముద్ద చర్మవ్యాధి (లంఫీ స్కిన్) వ్యాధి సోకినప్పుడు చర్మంపై కంతులు ఏర్పడతాయని, రైతులు తక్షణమే గమనించి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పంటల సీజన్ ప్రారంభం కావడంతో పశువులు పని చేసి అలసిపోయి ఉంటాయని, వర్షానికి తడిసి జ్వరం వచ్చిన, వెంటనే పశు వైద్యశాలలో చికిత్స చేయించాలని సూచించారు. మండల పరిధిలోని 24గ్రామాల్లో గొర్రెలు 28,000ఉండగా, మేకలు 3,200, గేదెలు 4,500, తెల్ల పశువులు 3,000 ఉన్నట్లు గుర్తించామన్నారు. పశువులకు, జీవాలకు వైద్య సేవలు అందించడానికి నేరేడుపల్లె, పెద్దకొడపాక గ్రామాలలో సబ్ సెంటర్లు, శాయంపేటలో పశు వైద్యశాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. జీవాలకు ఎలాంటి వ్యాధి సోకిన ఆలస్యం చేయకుండా చికిత్స చేయించు కోవాలని డాక్టర్ సునీల్ తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

నాటుసారా నియంత్రణకు చర్యలు
గంజాయి నియంత్రణకు ప్రత్యేక నిఘా
సైబర్ క్రైంపై యువతకు అవగాహన సదస్సులు
రౌడీ షీటర్లపై స్పెషల్ ఫోకస్
ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. శాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రమోద్ కుమార్ 'నవతెలంగాణ'తో పలు విషయాలపై ముచ్చటించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి, ప్రతినిత్యం నిఘా పెడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో 4జీపై కళాజాతా బందాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటుసారా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఇటీవల శాయంపేట రైతు వేదికలో నాటుసారా తయారీదారులు, విక్రయ దారులతో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఎక్సైజ్ అధికారులతో కలిసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసినవారు, విక్రయించిన వారి పేర్లు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచి పోతాయని హెచ్చరించినట్లు తెలిపారు. నాటు సారా కేంద్రాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని హెచ్చరి స్తున్నట్టు తెలిపారు. గుట్టల వద్ద, ఎస్సారెస్పీ కాలువల వద్ద, చెరువు శిఖం వద్ద, మద్యం దుకాణం ఎదు రుగా ఉన్న పొలాల్లో సాయంత్రం 4గంటల నుండి రాత్రి 7గంటల వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.



ఇటీవల సైబర్ క్రైమ్ నేరాలు పెరిగి పోయాయని, సైబర్ నేరాల బారిన పడకుండా గురుకుల పాఠశాల విద్యార్థులకు, జూనియర్ కళాశాల విద్యార్థులకు, యువతకు, ప్రతినెల సైబర్ క్రైంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రతిరోజు పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని శాయంపేట మండల పరిధిలో నేషనల్ హైవే పై వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మీద ప్రత్యేక ఫోకస్ పెడుతున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలను కోల్పోవద్దని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. భూతగాదా కేసులలో భూమి కాగితాలను వెరిఫికేషన్ చేసి, చుట్టుపక్క రైతులను విచారించి పోలీస్ స్టేషన్లో న్యాయం కోసం వచ్చే బాధితులకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించిన పత్రాలు లేని వారికి కోర్టును సంప్రదించాలని సూచిస్తున్నట్లు తెలిపారు.

శాయంపేట ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాక ఎంపీ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలను అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టామని, అదే తరహాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో జరగడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న రౌడీ షీటర్ల మీద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతిరోజు ఇద్దరు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలకు పాల్పడిన పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నట్లు చెప్పారు.

పీఏసీఎస్ అన్ని రంగాల్లో అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సహకారంతో ముందంజ
రైతాంగానికి రూ.9కోట్ల పంట రుణాలు చెల్లింపు
అవకాశం కల్పిస్తే రైతులకు సేవ చేస్తా
పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్

నవతెలంగాణ-శాయంపేట

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, తోటి డైరెక్టర్లు, కోఆపరేటివ్ అధికారుల సహకారంతో అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ అన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుసుమ శరత్ 'నవతెలంగాణ'తో పలు విషయాలపై ముచ్చటించారు. మండల పరిధిలోని 24గ్రామాల్లో 4,430 సభ్యత్వాలతో సొసైటీ కొనసాగుతున్నట్లు తెలిపారు. 2020 ఫిబ్రవరి 5న అప్పటి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. రైతులకు వర్షాకాలం, యాసంగి సీజన్ కు కలిపి ఏడాదికి రూ. 2 కోట్ల చొప్పున పంట రుణాలు ఇప్పించానని, తాను ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.9కోట్ల పంట రుణాలను రైతులకు అందించినట్లు తెలిపారు.

సబ్సిడీపై ఎరువులు

పీఏసీఎస్ ద్వారా రైతులకు సబ్సిడీపై యూరియా, డీఏపీ ఎరువులే కాకుండా, వరిధాన్యం విత్తనాలు కూడా అందించినట్లు తెలిపారు. రైతులు వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు కూడా అందించినట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

రైతులు పండించిన వరిధాన్యాన్ని మధ్య దళారీ వ్యవస్థ నుంచి కాపాడడానికి గ్రామాల్లోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో డీపీఓ సహకారంతో 9కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా మొక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మక్కజొన్న కొనుగోలు చేసి రైతులకు కష్టాలను తొలగించినట్లు తెలిపారు.



రైతులకు రుణమాఫీ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగు విడుతలలో 421మంది రైతులకు రూ.4కోట్ల50లక్షల రుణమాఫీ అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన రూ.1లక్ష, 1,50,000 రుణమాఫీలో 324మంది రైతులకు రూ.2కోట్ల27లక్షల రుణమాఫీ వర్తించినట్లు తెలిపారు. ఆగస్టు 15న అందించనున్న రెండు లక్షల రుణమాఫీలో కూడా మరికొంత మంది రైతులకు రుణమాఫీ వర్తించనున్నట్లు తెలిపారు.

అవకాశం కల్పిస్తే రైతులకు సేవ చేస్తా

పీఏసీఎస్‌లో జరిగే ఎన్నికల్లో రైతులు మరొకసారి అవకాశం కల్పిస్తే రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని చైర్మన్ కుసుమ శరత్ అన్నారు. పీఏసీఎస్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని, సొసైటీ అభివద్ధికి పాటుపడతానని, అర్హులైన వారందరికీ పంట రుణాలు అందజేస్తానని శరత్ హామీ ఇచ్చారు.



విశిష్ట రంగాల్లో రాణిస్తున్న రాజు

వృత్తి ఆర్ఎంపీ డాక్టర్..
ప్రవృత్తి ఎల్ఐసి అడ్వైజర్
9ఏళ్లుగా బీమా గ్రామం
ఎంపికలో క్రియాశీల పాత్ర
ఎల్ఐసీ నిధులతో 15సోలార్ లైట్లు, స్కూల్‌గేటు ఏర్పాటు
రాజును అభినందిస్తున్న గ్రామస్తులు



నవతెలంగాణ-శాయంపేట

గ్రామస్తులకు జీవిత బీమా ఆవశ్యకతను తెలియజేస్తూ బీమా పాలసీలను విక్రయిస్తూ బీమా గ్రామంగా ఎంపిక చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, భారతీయ జీవిత బీమా సంస్థ అందించే నిధులతో 15 సోలార్ లైట్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటు ఏర్పాటు చేసి పుట్టిన ఊరు అభివద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాడు అక్కపల్లి రాజు. వృత్తి ఆర్ఎంపీగా కొనసాగిస్తూనే, ప్రవృత్తి ఎల్ఐసి అడ్వైజర్‌గా విశిష్ట రంగాలలో సేవలు అందిస్తున్నారు.

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అక్కపల్లి రాజు గత 24ఏళ్లుగా గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తూ, గ్రామస్తులకు అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నాడు. 2002లో భారతీయ జీవిత బీమా సంస్థ పరకాల శాఖలో ఎల్ఐసి అడ్వైజర్‌గా చేరి గ్రామస్తులకు జీవిత బీమా పాలసీలపై అవగాహన కల్పిస్తూ, ఎవరికి అవసరమైన బీమా పాలసీలను వారికి విక్రయిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం చైర్మన్ క్లబ్ మెంబర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు రెండువేల పాలసీలను విక్రయించి, మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్, డెత్ క్లెయిమ్‌లను అందించినట్లు రాజు తెలిపారు. అత్యధికంగా ఒక్క పాలసీదారునికి రూ.50లక్షల పాలసీ చేశానని తెలిపారు.



9 ఏళ్ల పాటు బీమా గ్రామంలో ఎంపిక


గ్రామంలో ప్రతి ఏడాది 100పాలసీలు పూర్తి చేయడంతో భారతీయ జీవిత బీమా సంస్థ ఆ గ్రామాన్ని బీమా గ్రామంగా ఎల్ఐసీ అధికారులు గుర్తిస్తారు. కొప్పుల గ్రామంలో 2014 నుంచి ఇప్పటి వరకు వరుసగా 9సార్లు బీమా గ్రామం ఎంపిక చేయడంలో రాజు క్రియాశీలక పాత్ర పోషించాడు. దీంతో ఎల్ఐసీ గ్రామ అభివద్ధికి నిధులు కేటాయిస్తూ వస్తుంది.

చలివాగు బ్రిడ్జ్‌కి ఎల్ఐసి సోలార్ వెలుగులు

కొప్పుల గ్రామం వరసగా 9సార్లు బీమా గ్రామంగా ఎంపికకావడంతో 15సోలార్ లైట్లు అందించింది. వీటిని దేవాలయాల వద్ద, గ్రామపంచాయతీ కూడలిలో, నూతనంగా నిర్మించిన చలివాగు బ్రిడ్జిపై ఏర్పాటు చేయడంతో సోలార్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. బీమాగ్రామ్ నిధులతోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన గేటు ఏర్పాటు చేసినట్లు రాజు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎల్ఐసీ నిధులు కేటాయించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన రాజును స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

భూపాలపల్లికి మహర్దశ !

భూపాలపల్లికి మహర్దశ రానుంది. నియోజకవర్గంలో సమీకృత గురుకులాల తోపాటు పరిశ్రమల ఏర్పాటుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని ఇక్కడకు తీసుకురావాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు గణపురం మండలం మైలారం (గాంధీనగర్) గ్రామం వద్ద అధికారులు భూసేకరణ పూర్తి చేశారు. గణప సముద్రానికి ఎదురుగా గుట్టల మధ్యన ఉన్న సుమారు 200 ఎకరాలను అనువైన స్థలంగా గుర్తించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సెంటర్లో, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు సంబంధించిన నివేదికను కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఈప్రాజెక్టుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈ నెల 3న రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ(సీతక్క) హాజరై 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్కు కు శంకుస్థాపన చేశారు. ఇక్కడ 200 పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో సమీకృత గురుకులాల సముదాయం మంజూరైతే సుమారు 5 నుంచి 6 వేల మంది పేద పిల్లలకు కార్పొరేట్ తరహా విద్య అందనుంది.


'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

సమగ్రాభివద్దే ప్రధాన లక్ష్యం
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవెర్చుతున్నాం
జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల అభివృద్ధి
సీఎం సహకారంతో భారీగా నిధులు
బైపాస్ రోడ్డు మంజూరు
ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అడుగులు
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలన్నీ ఇక ఒకేచోట..
గణపురం మండలం మైలారంలో ఇప్పటికే భూసేకరణ పూర్తి
సుమారు 200 పరిశ్రమలు ఏర్పాటు
'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో ప్రత్యేక ఇంటర్వ్యూ...

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన ప్రధాన లక్ష్యమన్నారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో భారీ నిధులు మంజూరు చేయించానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ జరిగిందని, తాను ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

నవతెలంగాణ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూపాలపల్లి అభివృద్ధి ఎలా ఉంది?

ఎమ్మెల్యే జీఎస్సార్ : భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది. 8నెలల కాలంలో అనేక నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. టేకుమట్ల మండలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా రూ.5కోట్లతో బ్రిడ్జి మరమ్మతులు చేస్తున్నాం. నియోజకవర్గంలో రూ.98కోట్లతో అంతర్గత రోడ్లు సీసీ రోడ్లు నిర్మించాం.రూ.25కోట్లతో కమ్యూనిటీ హాల్స్ మౌలిక సదుపాయాలను కల్పించాం. దీంతో పాటు రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహ ఆలయాన్ని రూ.12కోట్లతో అభివృద్ధి పరిచాం. బుద్ధారం నుండి కొడవటంచ వరకు రూ.50కోట్లతో 4లైన్ల రహదారి నిర్మాణం జరుగుతుంది. భూపాలపల్లి నుండి గూడెపహాడ్ వరకు నాలుగులైన్ల జాతీయ రహదారి ఏర్పాటు కానుంది. భూపాలపల్లి మున్సిపాలిటీలో రూ.18 కోట్లతో తాగునీటి వసతి కల్పించాం. ప్రభుత్వ కార్యాలయాలు చాలావరకు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తాం. భూపాలపల్లిలో జెడ్పీ కార్యాలయం నిర్మాణానికి నిధులు తెచ్చి త్వరలోనే శంకుస్థాపన చేస్తా.

నవతెలంగాణ : వైద్యంపై ఎలా దష్టి సారించారు ?

ఎమ్మెల్యే జీఎస్సార్ : జిల్లాలో ప్రధానంగా ఏజెన్సీ గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాను. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కోటి పది లక్షలతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశాం. అదేవిధంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 203పోస్టులను భర్తీ చేశాం. వంద పడకల ఆసుపత్రిలో కూడా సిటీ స్కాన్, ఎమ్మారై మిషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. ప్రధానంగా మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.8 కోట్ల రూపాయలు మంజూరు చేసి నిర్మాణంలో వేగం పెంచుతాం.

నవతెలంగాణ : నియోజకవర్గంలో విద్యా రంగం పరిస్థితి ఎలా ఉంది ?

ఎమ్మెల్యే జీఎస్సార్ : గత పాలకులు విద్య రంగాన్ని విస్మరించారు. ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నూతన విద్యా విధానాన్ని పటిష్టం చేస్తున్నాం. ఇప్పటి వరకు రూ.6కోట్లతో నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తాం.

నవతెలంగాణ : రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తారు?

ఎమ్మెల్యే జీఎస్సార్ : నియోజకవర్గంలో రైతులకు సాగునీటి సౌకర్యార్థం ఇప్పటి వరకు రూ.26కోట్లతో 184 చెరువులకు శాశ్వత పనులు చేపట్టాం. మొరంచపల్లి, ఒడితల, వెంకట్రావుపల్లి, నైన్‌పాకలో 4లిఫ్టులను ఏర్పాటు చేయనున్నాం. డీబీఎం 38ద్వారా 4మండలాలలో 44,700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కషి చేస్తున్నాం. ఇక్కడ రూ.18వేల కోట్ల రూపాయలు ఇప్పటికే రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా సకాలంలో అందిస్తాం. అంతేకాకుండా 35వేల ఎకరాల గ్యాబ్ ఆయకట్టుకు నిధులు తెచ్చి ఇక్కడ రైతులను రాజులుగా చేసి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం చేస్తాం.

నవతెలంగాణ : యువతకు మీరిచ్చే భరోసా ఏమిటి ?

ఎమ్మెల్యే జీఎస్సార్ : భూపాలపల్లి లో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. అందుకే గణపురం మండలం గాంధీనగర్ లో ఇండస్ట్రియల్ పార్కు కు ఈనెల 3న శంకుస్థాపన చేయడం జరిగింది. ఇక్కడ 200 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. దీంతో ఇక్కడి యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

నవతెలంగాణ : భూపాలపల్లిలో మీ మార్క్ ఎలా ఉండబోతుంది ?

ఎమ్మెల్యే జీఎస్సార్ : గత 30ఏండ్ల సుదీర్ఘ రాజకీయంలో గ్రామ సర్పంచ్ నుంచి నేడు ఎమ్మెల్యే వరకు ఎదిగాను. అంటే ఇది ప్రజల ఆశీర్వాదం. నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉంది. మండలాలలో ప్రజల పరిస్థితిని దగ్గరకు వెళ్లి చూసిన వ్యక్తిని. ఇకముందు కూడా సమయం ఏదైనా ప్రజలతో మమేకమవుతూ సమస్యలను పరిష్కరిస్తా. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరిస్తా. పాలకుడిగా కాదు, నిత్యం సేవకుడిగానే ఉంటా. గత పాలకులు చేయని అభివద్ధి చేసి నా మార్క్ చూపిస్తా...

ఊరిస్తున్న నామినేటెడ్ పదవులు..

ఊహల్లో ఆశావహులు
అవకాశం కోసం చక్కర్లు
కాలం కరిగిపోతోందంటూ ఆవేదన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రం అవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల తరువాత అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నామినేటెడ్ పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీతోనే ఉంటున్నవారు తగిన గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి పదవుల కోసం ఇంకొందరు, మార్కెట్ కమిటీలు, సీడీసీలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్,ఆలయాల అభివద్ధి కమిటీలు వంటి పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.



ఒక్కరితోనే సరి..

కొత్త ప్రభుత్వం కొలువుదీరిన కొంత కాలానికి కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో భాగంగా మంథని నియోజకవర్గంలో మల్హర్ మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఐత ప్రకాష్ రెడ్డికి ట్రేడ్ ఇండస్ట్రిట్ చైర్మన్ గా పదవి అప్పజెప్పారు. తర్వాత ఇంకా ఎలాంటి నియామకాలు జరగలేదు. దీంతో నామినేటెడ్ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న ఛోటామోటా నాయకులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఆశావహులెందరో?

మంథని నియోజకవర్గం అటు పెద్దపల్లి, ఇటు భూపాలపల్లి రెండు జిల్లాల్లో 9 మండలాలతో విస్తరించి ఉంది.ఈ మండలాల్లోని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయ కులు రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయిలో కార్పొరేషన్ , గ్రంథాలయ, ఆలయ కమిటీ పదవులకు ఆశిస్తున్నగా తెలు స్తోంది. ఎవరి ప్రయత్నాల్లో వారు ప్రయత్నం చేస్తున్నట్లుగా సమాచారం. మొదటి విడతలోనే తమకు అవకాశం దక్కుతుందని ఆశించినా. పదవి దక్కలేదు. రెండవ విడత కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కష్టపడ్డవారికే ప్రాధాన్యత..

నామినేటెడ్ పదవుల భర్తీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఎవరెవరు కష్టప డ్డారు? ఎవరు పని చేయలేదన్న అంశాన్ని పరిగణ నలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమ గ్రామాల్లో వచ్చిన ఓట్లు, తాము చేసిన పనిని గురించి పలువురు నాయకులు చెప్పుకునే ప్రయత్నాలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గంలో ఎవరెవరూ సహకరించారన్న దానిపై ఇప్పటికే రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంత్రి అనుచరులు నివేదికలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతుంది. అనివేదికలను పరిగణలోకి తీసుకుంటే పదవులు ఎవరికి దక్కుతాయో అన్నదానిపై చర్చ సాగుతోంది.

ముఖ్యనాయకుల చుట్టూ..

పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడిన తమకు పదవులు వస్తాయన్న ఆశతో చాలా మంది నాయకులున్నారు.అయితే ప్రభు త్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడచినా ఇప్పటికీ పదవుల పందేరం మొదలుకాకపోవడంతో నాయకుల్లో నైరాశ్యం నెలకొంటోంది.పదవుల కోసం ఊహల్లో విహరిస్తున్నవారు ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదు. ఏదో ఒక పదవి కావాలని తమ రాజకీయ గురువులతో మొరపెట్టుకుంటున్నారు.తమకు పదవి ఇప్పించమని తెలిసిన తమ వర్గాల నాయకుల ద్వారా నామినేటెడ్ పదవుల కోసం విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తు న్నారు.



పర్యాటక కేంద్రంగా మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ

నవతెలంగాణ-మహదేవపూర్

కాలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ అన్నారం బ్యారేజీ కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యాటక కేంద్రాలుగా పర్యాటకులకు ఎంతో ఆనందిస్తున్నాయి. అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మే 22016 కాలేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గుండెకాయ లాంటి మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ వద్ద భూమి పూజ చేశారు. సుమారు 94 వేల 413 27 కోట్లతో నిర్మాణం చేపట్టిన మేడిగడ్డ బ్యారేజీ 2019 జూన్ 21న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడ్నవిస్ తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అప్పటి నుండి రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుండి ఎన్నికల ముందు అన్ని నియోజకవర్గాల నుండి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు వారి వారి నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో రైతులను తీసుకువచ్చి మేడిగడ్డ అన్నారం కన్నేపల్లి పంపుతులను చూపించారు. దీంతో రాష్ట్రంలో ఉన్న రైతులు పర్యాటకులు మేడిగడ్డ బ్యారేజీ మూడు సంవత్సరాలలో పూర్తి అయిన సందర్భంగా ఆనంద వ్యక్తం చేస్తూ పర్యటకులు ఆహ్లాదంగా గడుపుతున్నారు.మేడిగడ్డ బ్యారేజీ ఎటు బ్లాక్ లో 21ఫిల్లర్ వద్ద కుంగిపోవడంతో అప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయాణికులను, పర్యాటకులను, ప్రజా ప్రతినిధులను, మీడియాను నిషేధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గేటు తెరిచి రైతులను, పర్యాటకులను అనుమతించారు.

ప్రగతిపథంలో భూపాలపల్లి..



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా ప్రగతి పథంల ముందుకు సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో జిల్లాలో లక్షా 37 వేల 454 ధరఖాస్తులు రాగా పథకాలవారిగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు.

వ్యవసాయశాఖ...

వ్యవసాయ రంగం అభివద్ధికి ప్రోత్సాహకాలను కల్పిస్తున్నారు. రైతుకు పెట్టుబడి సమస్య లేకుండా చూడడం, పండించిన పంటలకు భద్రత కల్పిస్తూ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు దక్కేలా చూడడం అత్యంత ముఖ్యమని భావించిన ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది. ఉచిత విద్యుత్తు, రైతు బీమా, రుణాలు మాఫీతో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారు.

రుణమాఫీ....

రైతు సమస్యలపై ప్రత్యేక ప్రత్యేక దష్టి సారించి, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫి చేసి, అప్పుల భాద నుండి రైతులకు విముక్తి కలిగించి, రెండు విడతలుగా చేసిన రుణమాఫీలో లక్ష, లక్షన్నర బాకీ ఉన్న 25 వేల 256 మంది రైతులకు 194 కోట్ల 56 లక్షల రూపాయలు మాఫి జరిగింది. 2 లక్షల వరకు రుణమాఫి చేస్తున్నారు.

రైతుబీమా ....

జిల్లాలో 83 వేల 745 మంది రైతులకు బీమా చేశారు. మరణించిన 317 మంది రైతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 15 కోట్ల 85 లక్షలు బీమా పరిహారం చెల్లించారు.

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం...

జిల్లాలో ఇప్పటి వరకు 54 లక్షల మంది మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయగా 27 కోట్ల 5 లక్షల రూపాయలు ఆదా జరిగింది.

మహాలక్ష్మి గ్యాస్ పథకం...

మహాలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరం. 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేసే ఈ పథకానికి 60వేల432మంది లబ్ధి దారులను గుర్తించారు. ఇప్పటి వరకు 86 వేల 635 గ్యాస్ సిలెండర్లు సరఫరా చేసి రూ.2కోట్ల42 లక్షల సబ్సిడిని చెల్లించారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ...

నిరుపేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చాం. జిల్లాలో 842 మందికి రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా కోటి 44 లక్షల ఖర్చుతో నెట్వర్క్ ఆసు పత్రుల్లో శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

విద్యాశాఖ...

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు ద్వారా 265 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకల్పన పనులు చేపట్టారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. 423 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 20 వేల 923 మంది విద్యార్థులకు లక్షా 51 వేల 510 పాఠ్య పుస్తకాలను, లక్షా 23 వేల 811 రాత పుస్తకాలను ఉచిత పంపిణీ చేశారు. 20 వేల 923 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ పంపిణీ చేశారు 28 మంది పిఈటీలకు, 128 భాషా పండితులకు, 121 ఎస్జీటిలకు పదోన్నలు కల్పించారు. 335 మంది ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు నిర్వహించారు.

విద్యుత్...

గృహజ్యోతి ఒక చారిత్రాత్మక పథకం. పేద కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచితకరెంట్ ఇస్తున్నారు. అన్ని రంగాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నారు. 43 వేల 969 వ్యవసాయానికి ఉచిత కనెక్షన్లు ఇచ్చారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయ విద్యుత్ సరఫరాకు 18 కోట్ల 75 లక్షలు మంజూరు చేశారు. 80 అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారు. జిల్లాలో రెండు 220 కెవి, నాలుగు 132 కెవి సబ్ స్టేషన్ల ట్రాన్సిమిషన్లు ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. జిల్లాలో 33/11కెవి సబ్ స్టేషన్లు 46 ఉండగా, కొత్తగా చెన్నాపూర్, నైనిపాక లో చేపట్టిన సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. 250 యూనిట్లులోపు విద్యుత్ వినియోగించుకున్న ఒక వేయి 234 మంది సెలూన్, లాండరీ, ధోభీ ఘాట్ వినియోగదారులకు, సియం గిరివికాసం లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.

ఉద్యానవనశాఖ

జిల్లాలో లక్షా 44 వేల 82 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. పండ్లతోటల

విస్తీర్ణం 43 లక్షల 89 వేల 704 ఎకరాలు కాగా 179 ఎకరాలకు 98 మంది రైతులను గుర్తించారు. 2 వేల ఎకరాల్లో ఆయిల్పామ్ సాగు లక్ష్యం కాగా 175 ఎకరాల సాగుకు 65 మంది రైతులను గుర్తించారు. 79 ఎకరాలలో బిందు, తుంపర సేద్యానికి 28 మంది రైతులను గుర్తించాం. సూక్ష్మ సేద్యంలో 6 వేల 712 యూనిట్లు లక్ష్యం కాగా 8 కోట్లతో ఒక వేయి 633 మంది రైతులకు లబ్ది చేకూరింది.

సహకారశాఖ...

10 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 34 వేల 122 మంది రైతులకు 76 కోట్ల 52 లక్షల రుణాలు మంజూరు చేశారు. యాసంగి ధాన్యం కొనుకోలుకు 171 కేంద్రాలు ఏర్పాటు ద్వారా 8 వేల 925 మంది రైతుల నుండి 63 వేల 332 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశారు. సహాకార సంఘాలు, డిసిఎంఎస్ ద్వారా 12 కోట్ల 72 లక్షల విలువ గల 16 వేల 445 మెట్రిక్ టన్నుల ఎరవులను రైతులకు సరఫరా చేశారు.

పౌర సరఫరాల శాఖ

పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం నేరుగా 277 చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నది. జిల్లాలో ఒక లక్షా 23 వేల 497 కార్డుదారులకు 2 వేల 247 మెట్రికన్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. 49 సంక్షేమ వసతి గహాలకు, 439 పాఠశాలలకు, 512 అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెలా ఒక వేయి 594 క్వింటాళ్ల పోర్టిఫైడ్ సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నారు.

మిషన్ బగీరథ...

మంచినీటి సరఫరాకు 154 కోట్ల 38 లక్షలు మంజూరు చేశారు. 348 నూతన ఓహెచ్ఎస్ఆమ్లు నిర్మించారు. 425 ఆవాసాలకు నీటి సరఫరాకు ఒక వేయి 513 కిలోమీటర్లు పైపు లైన్లు వేయబడ్డాయి. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు గ్రామ పంచాయతీ నిధులు కోటి 37 లక్షలతో 175 పనులు, ఎస్ఎఫ్ నిధులు కోటి 20 లక్షల 55 వేలతో 62 పనులు, ఓ అండ్ యం గ్రాంటు నిధులు కోటి 54 లక్షలతో 137 పనులు చేపట్టగా 114 పనులు పూర్తి కాగా 23 పనులు పురోగతిలో ఉన్నాయి. 3 కోట్ల 80 లక్షల రూపాయల డియంఎఫ్టీ నిధులతో చేపట్టిన 164 పనులు పురోగతిలో ఉన్నాయి.

జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ

ఈ ఆర్థిక సంవత్సరం 23 లక్షల 46 వేల 635 పనులు కల్పన లక్ష్యం కాగా ఇప్పటి వరకు 17 లక్షల 77 వేల 389 పని రోజులు కల్పించి 34 కోట్ల 76 లక్షలు చెల్లించాం. గిరివికాసం క్రింద 552 బోరు బావులు మంజూరు కాగా, 449 బోరు బావులు ఏర్పాటుతో ఒక వేయి 821 ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి రాగా 762 మంది రైతులకు లబ్దిచేకూరింది. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ లో 15 గ్రామ పంచాయతీలు రాష్ట్రస్థాయిలోను, రెండు గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయికి వెళ్లాయి. 175 గ్రామ పంచాయతీలు ఓడిఎఫ్ ప్లస్‌గా తీర్మానించబడ్డాయి.

భూపాలపల్లి మున్సిపాలీటి...

పెరుగుతున్న జనాభాకనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టారు. కోటి 20 లక్షలతో రెడ్ క్రాస్ భవనం, మురుగు కాల్వలు నిర్మాణం వంటి వివిధ అభివద్ధి పనులు చేపట్టారు. టియుఎఫ్ఎడిసి ఫేజ్ 5 నిధులు 20 కోట్లతో అంతర్గత రహదారులు, సిసి రోడ్లు నిర్మించాం. టిజిబిపాస్ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి సత్వర అనుమతులు మంజూరు చేస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ఇంటింటి సర్వే నిర్వహించి నీటి కొరత రాకుండా చేశారు. ఇందిరా మహిళాశక్తి పథకానికి 2 కోట్ల 84 లక్షలతో 48యూనిట్లు ఏర్పాటుకు సభ్యులను గుర్తించారు. ప్రతి నెల 2 వేల 967 మందికి 59 లక్షల 81వేల 472 రూపాయలు, 430 మంది దివ్యాంగులకు 17 లక్షల 26 వేల 880 రూపాయలుఫింఛన్లు చెల్లిస్తున్నారు.



ఆశలన్నీ తాటిచర్ల-2 పైనే...!

నవతెలంగాణ-మల్హర్‌రావు

2017లో ఏఎంఆర్ కంపెనీకి తాటిచర్ల-1 తాటిచర్ల-2లో 180 మి.టన్నుల బొగ్గు గనుల వేలం సింగరేణి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. వరుసగా తెలంగాణలోని బొగ్గు గనులను కేంద్రం వేలం వేస్తుండటంతో.. తవ్వేందుకు సింగరేణికి గనులు కరువయ్యే పరిస్థితి నెలకొంది.
ప్రస్తుతం సింగరేణి ఆశలన్నీ భూపాలపల్లి జిల్లా తాటిచర్ల-2 గనిపైనే ఉన్నాయి. 2017లో తాటిచర్ల-1 ఓసీపీని జెన్కో ద్వారా ఏఎంఆర్ ప్రైవేటు కంపెనీకి గత బీఆర్ఎస్ సర్కారు అప్పగించిన సంగతి తెలిసిందే. ఆ కంపెనీ తాటిచర్ల-1 నుంచి కేటీపీపీకి 30 ఏళ్లపాటు బొగ్గును సరఫరా చేయనుంది. అక్కడ ప్రైవేటు కంపెనీ బొగ్గు ఉత్పత్తి భారీగా చేస్తుండటంతో.. కేంద్రం తెలంగాణలోని ఇతర బొగ్గుబ్లాకులపై కన్నేసిందనే చర్చ జరుగుతోంది.



2015 దాకా ప్రభుత్వం తెలంగాణలో ఉన్న గనులన్నింటినీ సింగరేణికే కేటాయిస్తూ వచ్చింది. అయితే.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక 2015లో బొగ్గు గనుల వేలానికి కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. తెలంగాణలోని సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3, కళ్యాణఖని బ్లాక్-6, శ్రావణపల్లి గనుల్లో బొగ్గు నిక్షేపాలను గుర్తించేందుకు సింగరేణి కంపెనీ రూ.66 కోట్ల దాకా ఖర్చు చేసినా.. కేంద్రం ఈ బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా వేలం లో పెట్టింది. దీంతో సింగరేణివ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు హోరెత్తాయి. అయినప్పటికీ కేంద్రం వెనక్కి తగ్గకుండా వేలం నిర్వహించింది. తొలి రెండు టెండర్లలో పాల్గొనేందుకు కంపెనీలు ముందుకు రాలేదు. మూడోసారి మాత్రం కోయగూడెం బ్లాక్-3, సత్తుపల్లి బ్లాకు-3లను ప్రైవేటు కంపెనీలు సింగిల్ బిడ్డర్లుగా దక్కించుకున్నాయి. అలాగే గత శుక్రవారం వేలం వేసిన 60 గనుల్లో తెలంగాణకు చెందిన శ్రావణపల్లి గని కూడా ఉంది. అందులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నా ఈ గని కూడా ఏదో ఒక ప్రైవేటు కంపెనీకి వెళ్లే అవకాశాలే ఎక్కు వగా ఉన్నాయి. కోయగూడెం బ్లాక్-3, సత్తుపల్లి బ్లాక్-3లలో సుమారు 20కోట్ల టన్నులకు పైగా బొగ్గు ఉన్నట్లుగా గుర్తించారుగానీ.. ఇప్పటి వరకూ ఆ రెండు గనుల్లో కంపెనీలు బొగ్గు ఉత్పత్తి చేయట్లేదు. దీంతో ఈ రెండు గనులను సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోవటం లేదు. కనీసం శ్రావణపల్లి గనినైనా తమకే నేరుగా కేటాయించాలని పట్టుబట్టినా నిబంధనల పేరుతో వేలంలో పెట్టింది. ఈ మూడు గనులూ వేలంలో చేజారిపోవడంతో రాష్ట్రంలోని థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడే అవకాశాలు లేకపోలేదనే చర్చ జరుగుతోంది.


తీవ్ర ప్రయత్నాలు..

తాటిచర్ల-2 గనిలో 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లుగా గుర్తించారు. సుమారు 30 ఏళ్ల కాలపరిమితితో ఇక్కడి నుంచి బొగ్గు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ బ్లాకు చేజారిపోకుండా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేంద్రంలో తాజాగా కొలువుదీరిన కొత్త సర్కారులో.. బొగ్గు, గనులశాఖ మంత్రిగా తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తుండటం కొంతమేర ఊరటగా భావిస్తున్నారు. అయితే వేలం జోష్లో ఉన్న కేంద్ర ప్రభుత్వం తాటిచర్ల-2ను కూడా వేలం వేస్తే మాత్రం సింగరేణి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడనుంది.

చారిత్రక కట్టడాల ఖిల్లా.. భూపాలపల్లి జిల్లా

నవతెలంగాణ-భూపాలపల్లి

చారిత్రక ప్రాధాన్యత సంత రించుకున్న ప్రదేశాల్ని నేరుగా వెళ్లి చూస్తే నే అద్భుతంగా ఉంటుంది. ఎందుకంటే... అక్కడి శిల్పాలు, కట్టడాలు చూస్తూ చరిత్రలోకి ఒకసారి వెళ్లి రావచ్చు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనుభూతి కలగడం కాయం. కాకతీయుల కాలం నాటి కోటగుళ్లు, దక్షిణ కాశీ'గా పేరొందిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి గుడి ఈ జిల్లాలోనే ఉన్నాయి. అంతేకాదు మహాభారత కాలం నాటివిగా చెప్పే పాండవుల గుహల్ని ఇక్కడ చూడొచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టతో పాటు నల్ల బంగారం దొరికే సింగరేణి బొగ్గు గనులు కూడా ఇక్కడ ఉన్నాయి. పురాతన దేవాలయాల్లో 'కాళేశ్వర ముక్తేశ్వర స్వామి' ఆలయం ఒకటి గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలవడం వల్ల ఈ ప్రాంతాన్ని 'త్రివేణి సంగమం'గా పిలుస్తారు. 'దక్షిణ కాశీ'గా ఈ ప్రాంతం ప్రసిద్ధి. గర్భగుడిలో ఒకే బండ మీద రెండు శివలింగాలు ఉండడం ఈ ఆలయం.



గణపురం మండల కేంద్రంలో...

ప్రధానంగా గణపతిదేవ చక్రవర్తి సామంతరాజు గణపతిరెడ్డి త్రిబుట్టి ప్రజా శికతో ఎక్కడ లేని విధంగా (గణపురం మండల కేంద్రంలో గణపేశ్వరాలయం, గణప సముద్రం, సమూహాలను 1234న నిర్మించారు. రామప్ప ఆలయాన్ని పోలిన విధంగా ప్రధాన గణపేశ్వరాలయాన్ని సభా మంటపం, కాటేశ్వరాలయాలను కేంద్రంగా చేసుకొని వాటిచుట్టు 23పరివార ఆలయా లను నిర్మించారు. 786 సంవత్సరాల క్రితం అపురూపంగా నిర్మించిన ఈ కాకతీయుల కళాక్షేత్రం కోటగుళ్లుగా మండల కేంద్రమైన గణపురంలో పర్యాటకులను ఆకర్షిస్తున్నది. ఈ నిర్మాణాలకు సార్వభౌముడు గణపతిదేవుడు శంకుస్థాపన చేసినందున పట్టణం.ఒకప్పుడు 22 చిన్న గుళ్లు ఉండేవి. ప్రతి గుడి సైజ్, డిజైన్ వేరువేరుగా ఉండడం కోటగుళ్ల స్పెషాలిటీ. ఒక రాతి స్తంభంపై చెక్కిన ఏనుగు. మీద సవారీ చేస్తున్న సగం మనిషి, సగం సింహం ఆకారంలో ఉన్న శిల్పం చూడొచ్చు.

రేగొండ మండలంలో పాండవుల గుట్టలు....

రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో పాండవుల గుట్టలు ఉన్నాయి.సహజ సిద్ధంగా రమణీయంగా ఏర్పడ్డాయి. ప్రకృతి అందాలతో 5 చోట్ల అద్భుతమైన శిలాశ్రయ తైలవర్ణ చిత్రాలు, శిలా తోరణంతో అలరారుతూ రాష్ట్రంలోనే చిత్రిత శిలాశ్రయాల విశ్వ విద్యాలయం, భీమునిగుండు, గొంతెమ్మగుహా, శ్రీ ఉత్పత్తి, లఘు శాసనాలు, మరెంతో గణచరిత్రను ఈ గుట్టలు స్వంతం చేసు కున్నాయి. కట్టడాలే కాకుండా ఇంకా బౌద్ధ, జైన మందిరాలు అజ్ఞాతంగా అరణ్యగ కొయ్యూరు సమీపంలో సినినగర్ ర్భంలో అభివద్ధికి దూరంగా కొట్టుమిట్టాడుతున్నాయి. గణపురం, రేగొండ, అటవీ ప్రాంతంలో మానేరు ఈ అరుదైన నిర్మాణాలకు నిల నది ఒడ్డున ఏకశిలతో చెక్కిననాలుగు ఆలయాలు నైన గుళ్ల, జైన గుహలుగా పిలువ బడుతున్నాయి. జైనుల విడిది కోసం ఏర్పాటుచేసిన గుహలు కాలక్రమంలో రాళ్లకు యులకు ఆవాసం అయ్యాయి కడ గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు...
అరణ్యావాసంలో పాండవులు ఇక్కడ కొన్నాళ్లు ఉన్నారట. అందుకనే వీటికి 'పాండవుల గుహలు'. 'పాండవుల గుట్ట' అనే పేరొచ్చింది. ఈ గుహలు ఉత్తరం నుంచి దక్షిణం దిక్కువైపు వరుసగా ఉంటాయి. వీటి గోడలు, సీలింగ్ మీద ప్రాచీన, మధ్య రాతియుగం నాటి రాతి బొమ్మలు కనిపిస్తాయి. ఆది మానవులు జంతువుల్ని వేటాడడం కోసం ఉపయోగించిన కత్తులు, ఈటెలు, విల్లులు, బాణం బొమ్మల్ని ఇక్కడ చూడొచ్చు. ఈ గుహల్లోని కొన్ని జాగలని 'మేకలబండ, ముంగినబండ, వరాహ పర్వతం, పులి పర్వతం, యానాదులు గుహ, కుంతీ దేవి, పంచ పాండవులు'. ఇలా రకరకాల పేర్లతోపిలుస్తారు.

చిట్యాల మండలంలో నైన్ పాక గుడి...

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని గుడి 16వ శతాబ్దం కాలం నాటిది. 'సర్వబోభద్ర' వాస్తు శిల్పానికి నమూనా ఈ గుడి. అంటే.. నాలుగు వైపులా నాలుగు దేవతా విగ్రహాలు ఉంటాయి. తూర్పున యోగ ముద్రలో కూర్చొన్న ఉగ్రనరసింహుడు. దక్షిణం వైపు కలీయవేణుగోపాల స్వామి, ఉత్తరం వైపు శ్రీరాముడు. పడమర దిశలో బలరాముడి విగ్రహాల్ని చూడొచ్చు.





ప్రభుత్వ పాఠశాలకు స్కావెంజర్లు!

పారిశుధ్య సమస్య పరిష్కారం కోసం నిధుల కేటాయింపు
అడ్వాన్సుగా మూడు నెలల గ్రాంటు విడుదల
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నియామక బాధ్యతలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్కావెంజర్లు లేక అద్వాన్నంగా తయారైన ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం కరుణ చూపింది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం మెరుగు పడేట్లుగా చర్యలు చేపట్టింది.పాఠశాల శుభ్రత బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటిలకు అప్పగించింది.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిదులు విడుదల చేసింది. మండలంలో మొత్తం 37పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక 27,జిల్లా పరిషత్ 5,రెండు ప్రాథమికోన్నత, ఒక మోడల్ స్కూల్,ఒక కస్తూరి గాంధీ ఆశ్రమ పాఠశాల ఉన్నాయి.ఇందులో మొత్తము విద్యార్థులు 1853 మంది విద్యానభ్యసిస్తున్నారు. అలాగే 05 జీరో స్కూళ్లు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో చాలాచోట్ల స్కూళ్ల పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో స్పందించిన ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. టాయ్ లెట్లను శుభ్రం చేయడంతో పాటు మొక్కలకు నీళ్లు పట్టడం, పరిసరాలను శుభ్రం చేయడానికి స్థానికు లను నియమించు కోవాలని సూచించింది. నియామకం బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించింది. జిల్లాలో మొత్తం 12 మండలాలు ఉండగా ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలు 310, ప్రాథమికోన్నత 41, హైస్కూళ్ళు 69, విద్యార్థులు 24,710,ఆదర్శ కమిటీలు 420 ఉన్నాయి.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు..

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు కేటా యించింది. జీరో స్కూళ్లకు ఎలాంటి నిధులు ఇవ్వలేదు. 30 మందిలోపు ఉన్న స్కూళ్లకు నెలకు రూ.3 వేలు, 31 నుంచి వంద మంది వరకు ఉన్న స్కూళ్లకు రూ.6 వేలు, 101 నుంచి 250 మంది వరకు ఉన్న స్కూళ్లకు రూ.8 వేలు, 251నుంచి 500 మంది వరకు ఉన్న స్కూళ్లకు రూ.12 వేలు, 501 నుంచి 750 మంది ఉన్న స్కూళ్లకు రూ.15 వేలు, 750 పైన విద్యార్థులున్న స్కూళ్లకు రూ. 20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లుగా తెలిసింది.. ఏడాదిలో పది నెలలకు నిధులు ఇవ్వనుంది. అడ్వాన్సుగా 3నెలలకు సరిపడా డబ్బులను డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు ఇవ్వనున్నారు.

పరిశుభ్రమైన వాతావరణం కోసం...

పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలదే. సమగ్ర శిక్ష కిం ద అందిస్తున్న కాంపోజిట్ స్కూల్ గ్రాంట్కు తేడా అదనంగా ఈ గ్రాంట్ అందిస్తున్నారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం అందించడంతో పాటు మరుగుదొడ్లు శుభ్రపర్చడం, మొక్కలకు నీరు పోయడం వంటి వాటికి ఈ నిధులను వినియోగిం చుకోవాలి. క్లీనింగ్, స్వీపింగ్ మొదలైన వాటికి అవ సరమైన మెటీరియల్ ఖర్చుకోసం సమగ్ర శిక్ష కింద పాఠశాలలకు విడుదల చేసిన కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.



సమస్యలు వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ'

ఏఈఓ మౌనిక



ప్రజా సమస్యలు వెలికి తీసే పత్రిక నవతెలంగాణ అని ఏఈఓ మౌనిక అన్నారు. ప్రజా సమస్యలే కాకుండా ఉద్యోగులు, కార్మికులు కర్షకులకు అండగా ఉంటూ అందరి గుండెల్లో స్థిర స్థాయిలో ఉన్న పత్రిక అన్నారు. నవతెలంగాణ-గణపురం

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

ఎస్సై రేఖ అశోక్



నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవ తెలగాణ అని ఎస్సై రేఖ అశోక్ అన్నారు అన్ని పత్రికల కంటే నవ తెలంగాణ పత్రికలో ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు పై వార్తలు క్లారిటీగా ఉంటాయన్నారు.

నవతెలంగాణ-గణపురం













అనుదినం... జనస్వరం

మహబూబాబాద్ జిల్లా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

12 పేజీలు

గురువారం 15 ఆగస్టు 2024

www.navatelangana.com

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ, స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచిక

మహబూబాబాద్ జిల్లా

ప్రకృతి సౌందర్యానికి నెలవు 'పాండవుల గుట్ట'

వివరాలు.. 3లో..



కొలువుతీరిన కొత్త అధికారులు


ఒక్కొక్కరుగా జిల్లా అధికారులు మార్పు నాటి నుండి నేటి వరకు అందరూ బదిలీ

కాంగ్రెస్ మార్పు రాజకీయం

వివరాలు.. 2లో..



తెలంగాణ రాష్ట్రం ఏర్పాట అనంతరం రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పాలన తర్వాత దశాబ్ధ కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మార్కు చూపిస్తోంది. 9 నెలల కాలంగా మహబూబాబాద్ లోని కలెక్టరేట్‌లో కొలువు తీరిన జిల్లా అధికారులందరూ ఒక్కొక్క రుగా బదిలీపై వెళ్లారు. గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలో భాగంగా 90శాతం మంది జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిపో యారు. మహబూబాబాద్ జిల్లా ఏర్పడిన నాడు ఉన్న జిల్లా అధికారులు ఎవరు ప్రస్తుతం లేరు అన్ని శాఖలకు జిల్లా బాసులుగా కొత్త అధికారులు కొలువు దీరారు.



గ్రామీణ సమస్యలు వెలికి తీయాలి : డీఎంహెచ్ఓ


నవతెలంగాణ 9వ వార్షికోత్సం సందర్భంగా

యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు

వివరాలు.. 2లో..







కొలువుతీరిన కొత్త అధికారులు

ఒక్కొక్కరుగా జిల్లా అధికారులు మార్పు -నాటి నుండి నేటి వరకు అందరూ బదిలీ -కాంగ్రెస్ మార్పు రాజకీయం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పాలన తర్వాత దశాబ్ద కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మార్కు చూపిస్తోంది. 9 నెలల కాలంగా మహబూబాబాద్ లోని కలెక్టరేట్‌లో కొలువు తీరిన జిల్లా అధికారులందరూ ఒక్కొక్కరుగా బదిలీపై వెళ్లారు. గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలో భాగంగా 90 శాతంమంది జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిపోయారు. మహబూబాబాద్ జిల్లా ఏర్పడిన నాడు ఉన్న జిల్లా అధికారులు ఎవరు ప్రస్తుతం లేరు అన్ని శాఖలకు జిల్లా బాసులుగా కొత్త అధికారులు కొలువు దీరారు. బానుకోట జిల్లా ఏర్పడి నాటి నుండి నేటి వరకు పరిశీలిస్తే నలుగురు కలెక్టర్లు మారి 5వ కలెక్టర్‌గా అద్వైత్ కుమార్ సింగ్ కొనసాగుతున్నారు. అలాగే అదనపు కలెక్టర్ కూడా మార్పు చెందారు. గత నెలరోజులుగా వివిధ శాఖల అధికారులు బదిలీ అయ్యారు. ప్రధానంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అధికారిగా వెంకటరమణ బదిలీపై రాగా అసిస్టెంట్ జియాలజిస్ట్ మైన్స్ నిరంజన్ బదిలీపై వచ్చారు. మైన్స్ ఇన్‌స్పెక్టర్‌గా రైస్ ఉద్దీన్ బదిలీపై రాగా ఆయన డిప్యూటేషన్‌పై కరీంనగర్ వెళ్లారు. ఆ పోస్టులో సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు వ్యవసాయశాఖ డీఏఓ చత్రునాయక్‌ను హైద రాబాద్ కమిషనరేట్‌కు సరెండర్ చేయగా ఆస్థానంలో ఏడీఏ లక్ష్మీనారాయణ ఇన్‌చార్జిగా ఉండగా పూర్తిస్థాయి డీఏవోగా కోర్స అబిమన్యు బదిలీపై వచ్చారు. అలాగే హార్టికల్చర్ జిల్లా అధికారిగా జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఉన్న సూర్యానారాయణ బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో జినుగు మరియన్న బదిలీపై వచ్చా రు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా ఉన్న ఎర్రయ్య బదిలీపై వెళ్లగా ఆయన స్థా నంలో సైదా మాలోత్ బాధ్యతలు స్వీకరించా రు. జిల్లా ఎంప్లా యిమెంట్ ఆఫీసర్‌గా ఉన్న రా మకృష్ణ బదిలీపై వెళ్లగా ఆస్థానంలో రజిత వచ్చారు కార్మిక శాఖ జిల్లా అధికారిగా నారా యణస్వామి బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న ధరమ్‌సింగ్ స్థానంలో మానుకోట మున్సిపల్ టీపీఓ సాయి పవన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. డీఎంహెచ్ఓ కళావతి ఇటీవల బదిలీపై రాగా ఆమెను మళ్లీ ఖమ్మం బదిలీ చేయగా ఆమె స్థానంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీ ధర్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సహకారశాఖ అధికారి ఖుర్షీద్ స్థానంలో డీసీపీఓగా వెంకటే శ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఎస్సీ కార్పొ రేషన్ అధికారి బాలరాజు బదిలీ కాగా ఆ స్థానంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసిం హస్వామికి బాధ్యతలు అప్పగించారు. ఇంటర్ బోర్డు ఆర్ఐవోగా మదార్ బాధ్యతలు స్వీకరిం చారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్లు ఇద్దరు ముగ్గురు బదిలీ కాగా కొత్తగా వచ్చిన డీటీఓ గౌస్ పాషాను ఏసీబీ వారు అరెస్టు చేయగా డీటీవోగా మంద సాయిచరణ్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. జిల్లా ట్రెజరీ అధికారిగా సత్యనారాయణ బదిలీపై వచ్చారు. ఆర్అం డ్‌బి ఈఈ తానేశ్వరరావు బదిలీ కాగా ఆయన స్థా నంలో భీమ్లా ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్‌గా బా ధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖలో ముగ్గురు నలుగురు డీఈవోలు బదిలీ కాగా ప్రస్తుతం రామారావు ఏడాదిగా విధులలో కొనసాగుతున్నారు. విద్యాశాఖ డీసీఈబీగా బాలు నాయక్ నియామకం అయ్యారు. జిల్లా ఆడిట్ అధికారి డి ప్రతిభ బదిలీ కాగా ఆమె స్థానంలో మానవి జగన్ బాధ్యతలు స్వీకరించారు.



గిరిజన సంక్షేమశాఖ ఆర్‌సీఓ రాజ్య లక్ష్మి బదిలీ కాగా ఆమె స్థానంలో హరి సింగ్ ఆర్సిఓగా బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా శ్వేతా వాహిని బదిలీపై వచ్చారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఎస్ ఉమారాణి డ్రగ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పశు వైద్యాధికారిగా ఉన్న సుధాకర్ బదిలీ కాక ఆయన స్థానంలో కుమారస్వామి వచ్చారు. ఇంకా మరి కొంతమంది అధికారులు బదిలీబాటలో ఉన్నారు.

విద్యారంగంలో 'వర్సటైల్' విజయ దుందుభి

సీబీఎస్ఈ కరిక్యులంలో బోధన : కరస్పాండెంట్ డాక్టర్ ఎండిఖాలీద్ పాషా


నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యారంగంలో ఉన్నత విలువలను పాటిస్తూ విద్యార్థి సర్వతోముఖావృద్ధే ధ్యేయంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ తమ పాఠశాల నిర్వహిస్తున్నట్లు వర్సటైల్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎండి ఖలీద్ పాషా తెలిపారు. నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యా రంగంలో 20 సంవత్సరాల పైగా ఉన్న అనుభవంతో పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు అది సాధారణ విద్యార్థులతో అత్యంత ప్రతిభావంతమైన ఫలితాలు సాధించడంలో తమ విద్యాసంస్థ అగ్రస్థానంలో ఉందన్నారు. పాఠశాల స్థాపించిన ఈ తొమ్మిది సంవత్సరాలలో ఏటా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ తమదే అన్నారు. నర్సరీ నుంచి టెన్త్ వరకు డే అండ్ రెసిడెన్షియల్ లో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తరగతి గదిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులను తీసుకొని వారిని అన్ని రంగాలలో రాణించేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏటా ఎస్ఎస్సిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు జీజు బా ఫౌండేషన్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుండి ఫిఫ్త్ క్లాస్ విద్యార్థులకు బేసిక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ ఇస్తున్నామని సీబీఎస్ఈ క్రైక్యులం ద్వారా విద్య బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్ ఇంగ్లీష్ స్కిల్స్ కోసం కరాధిపత్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో మెడికల్, నిట్, ఐఐటి కళాశాలతో పాటు వివిధ రాష్ట్రాలలో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరగా 9 వసంతాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగు పెట్టిన నవతెలంగాణ దినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.





Best Wishes !




గ్రామీణ సమస్యలు వెలికి తీయాలి

పేదల పక్షాన నిరంతరం పోరాడుతున్న పత్రిక నవతెలంగాణ. మరింత కిందిస్థాయికి వెళ్లి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వెలికి తీయాలి. ప్రజాశక్తి నుండి నవతెలంగాణ వరకు రూపాంతరం చెంది పది సంవత్సరాలుగా సేవలందిస్తున్న నవ తెలంగాణకు, యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాభివందనాలు.

నవతెలంగాణ-మహబూబాబాద్

డీఎంహెచ్ఓ జి మురళీధర్



గిరిజన పక్షపాతి నవతెలంగాణ

గిరిజన సామాజిక వర్గానికి అండదండగా నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక. 10వ సంవత్సరంలోకి దిగ్విజయంగా అడుగుపెడుతున్నందుకు వారికి శుభాకాంక్షలు. వైద్యరంగంలో వినూత్నమైన ఆధునిక వైద్య సేవలు వస్తున్నాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరిశుభ్రత పాటించి అంటువ్యాధులు విష జ్వరాలకు బారిన పడకుండా చైతన్యం చేయాలి.

మహబూబాబాద్ : మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లకావత్ వెంకన్న :



ప్రజలను చైతన్యం చేయాలి

నేటి ఆధునిక సమాజంలో పెరిగిన రియల్ ఎస్టేట్ బూచితో ప్రజలు మోసపోకుండా భూముల అమ్మకాలు కొనుగోలలో నియమ నిబంధన పాటించేలా ప్రజలను చైతన్యం చేయాలి. గత దశాబ్ద కాలంగా అన్ని వర్గాలు ప్రజలకు సేవలు అందిస్తూ నిరంతరం పోరాటం చేస్తున్న నవతెలంగాణ యాజమాన్యానికి సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మహబూబాబాద్ : సబ్ రిజిస్ట్రార్ రవీంద్రబాబు



గ్రామీణ ప్రజలను చైతన్యం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అపరిశుభ్రత వాతావరణంలో ఉండడం వల్ల అంటు వ్యాధులు ప్రబలి అనారోగ్యం బారిన పడుతున్నారు. వారిని నవతెలంగాణ పత్రిక చైతన్యం చేయాలి. గ్రామీణ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి మరింత కృషి చేయాలి. నవతెలంగాణ దినపత్రిక 10వ సంవత్సరంలోకి అడుగుడిన సందర్భంగా యాజమాన్యంకు, విలేకర్లకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

మహబూబాబాద్ : జీజీహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్



పీడిత వర్గాలకు అండగా నవతెలంగాణ పత్రిక

తాడిత పీడిత వర్గాలకు అండదండగా అణగారిన వర్గాలకు పెన్నిధిగా ప్రతినిత్యం పోరాడుతున్న నవతెలంగాణ పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. నేటి కార్పొరేట్ ప్రపంచంలో కార్మిక వర్గ లోకానికి అండదండగా ఉండడం ఒక సవాల్ అని చెప్పక తప్పదు. ప్రతినిత్యం గ్రామీణ ప్రాంత పేదలు వ్యవసాయ కార్మికులు మొదలు దేశ రాజధాని ఢిల్లీ వరకు అన్ని వర్గాల కార్మికుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న నవతెలంగాణకు విప్లవ అభివందనాలు. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రిక మరిన్ని వార్షికోత్సవాలు విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

నవతెలంగాణ-మహబూబాబాద్


మహబూబాబాద్ : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

ప్రకృతి సౌందర్యానికి నెలవు

'పాండవుల గుట్ట'

'ఏడు బావులు' జలపాతం అద్భుతం -పర్యాటక కేంద్రానికి నోచుకోని వైనం


ప్రకృతి తల్లి పురివిప్పి నాట్యమాడినట్లు కనిపించే నీటి సురగలు... దట్టమైన అభయారణ్యంలో ఎత్తయిన పర్వత ప్రాంతంపై నుంచి ఏడు వరుసల్లో పాండవుల గుట్టపై అత్యద్భు తంగా ఏడుబావుల జలపాతాలు ఏర్పడి పర్యా టకులను ఆకర్షిస్తున్నాయి. ఏడు బావుల జలపాతాల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజల ఆశాభావం. కాని, తెలంగాణ స్వరాష్ట్రం పాలనలో నైనా పాండవుల గుట్టకు మంచి రోజులోస్తా యను కుంటే ఎదురుచూపులే మిగులుతున్నాయి.





నవతెలంగాణ-బయ్యారం

ఖమ్మం, మహాబూబాబాద్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన బయ్యారం మండల పరిధిలోని మిర్యాలపేంట ఆరణ్యంలోని పాండవుల గుట్ట పై అద్భుతంగా ఏడుబావులు జలపాతాలుగా ఏర్పడి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. కొత్త గూడ, బయ్యారం మండల సరిహద్దు ప్రాంతంగా చెప్పుకొంటున్న ఈ జలపాతాలు పాకాల, ఇల్లందు రహదారిలో మిర్యాలపేంట సమీపంలోని అటవీ ప్రాంతంలో కనిపిస్తాయి. సుమారు 900 మీటర్ల ఎత్తునుంచి నీళ్ల పడు తుంటాయి. వీటిని చూడాలంటే పర్యాటకులు పర్వతాన్ని అధిరోహించక తప్పదు. సుమారు 4 కి.మీ అటవీ ప్రాంతంలో కాలిబాటన ప్రయాణించాలి. జూలై మాసంలో ప్రారంభమై జన వరి వరకు రాకపోకలు కొనసాగుతుంటాయి. మహబూబాబాద్ జిల్లాలో పాకాల చెరువు, భీముని పాదాలను సందర్శించి కొత్తగూడ మీదుగా ఇల్లెందు వైపు సుమారు 30 కి.మీ దూరం ప్రయాణిస్తే బయ్యారం మండలంలోని ఏడు బావులలతో పాటూ, బయ్యారం పెద్ద చెరువు, ప్రకృతి సహజ సిద్దంగా ఏర్పడిన తులారం ప్రాజెక్టు, కాకతీయు పాలనదక్షత తెలుపుతున్న కాకతీయుల కాలంనాటి శిలా శాసనం, వేలకోట్ల విలువ గల ఇనుప ఖనిజాన్ని తన ఓడితో దాచుకున్న బయ్యారం ఐరన్ఓర్ గుట్టలను సందర్శించుకోవచ్చు.



పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దాలి...

సహజ సిద్ధంగా ఏర్పడిన రెండు గుట్టలను కట్టలుగా మార్చి కాకతీయ రాజులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు అలుగు పారే సమయంలో మహ బూబాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజల తో పాటూ, అటూ భద్రాద్రి కొత్తగుడెం, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సంబంధించిన ప్రజలు కూడా ఈ అలుగును సందర్శించుకుంటారు. గతంలో మహాబూబాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రితీమీనా, వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రాపాలి ఇద్దరు కలిసి కూడా ప్రకృతి సిద్ధమైన ఈ అందాలను సుమారు 12 కిలోమీటర్లు ఐరన్ గుట్ట పై ఖాళీనడకన నడిచి కూడా ఈ అందాలను సందర్శించుకున్నారు. కాకతీయుల రాజుల వంశ చరిత్రను తెలుపుతూ ఈ చెరువు కట్ట పై ప్రతిష్ఠించిన బయ్యారం శీలా శాసనం వారి పాలనాధక్షతకు నిదర్శనంగా ఇప్పటికీ కనిపిస్తుంది. బయ్యారం చెరువుతో పాటూ మండల పరిధి వినోభానగర్ గ్రామానికి సమీపంలో 2 కి.మీ దూరంలో ప్రకృతి సిద్దంగా గుట్టల మధ్యల నిర్మించబడిన తులారం ప్రాజెక్టు కూడా పర్యాటక స్థలంగా పర్యాటకుల్ని ఆకర్షిస్తుంది. అదే విధంగా వేల కోట్ల విలువైన ఖనిజ సంపదను తన ఓడిలో దాచుకున్నట్లుగా అభయ అరణ్యంగా ఉండే బయ్యారం పెద్ద గుట్టను కూడా ఎక్కువ శాతంగా ప్రజలు సందర్శిస్తుంటారు. బయ్యారం పెద్దగుట్ట పై పురాతన కాలంలో రాజుల పరిపాలనకు గుర్తులుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం, బావి వుంటుంది. ఇంతటి అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు బయ్యారం ప్రాంతంలో నెలకోని ఉన్నాయి. బయ్యారం మండలంలో ఇన్ని ప్రకృతి సిద్ధమైన అందాలు ఉన్నప్పటికీ అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాలకులు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రకృతి అందాలు పర్యాటకులకు అందనంత దూరంలో ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా దృష్టి సారించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని మండల ప్రజలు కోరుతున్నారు.





బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు

ఎదురుచూపులు ?

నవతెలంగాణ-బయ్యారం

బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నిర్మాణంపై గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పూటకో మాట చెప్పుకుంటూ కాలం వెలి బుచ్చి ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ ని ర్మాణ పనులు చేపట్టకుండా ప్రైవేటు కార్పొ రేట్ సంస్థలకు అప్పచేప్పే ప్రయాత్నాలు చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ ఏర్పాటు గురించి ఇంత వరకు ఎలాంటి ఊసెత్తకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ బయ్యారంలో ఏర్పాటు అయ్యేనా అనే సందేహాలు ఏర్పడుతున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి ఆధ్వ ర్యంలో వాటర్ గ్రిడ్ బోర్ పనులు జరిపారు. దీంతో స్టీల్ పరిశ్రమ నిర్మాణం పై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా పార్లమెంట్ ఆమోదించిన పునర్విభ జన బిల్లులో 6 నెలలో ప్రభుత్వరంగ ఉక్కు సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పదిసంవత్సరాలు గడిచిపోయిన స్టీల్ పరిశ్రమ ప్రక్రియ ప్రారంభం కాలేదు. పార్లమెంట్ ఆమో దంపొంది, రాష్ట్రపతి సంతకం కూడా అయి చట్టంలో పొందుపరచబడిన స్టీల్ ప్లాంట్ విష యంలో గత ప్రభుత్వం కాలయాపన చేసింది. గత ముఖ్యమంత్రి కేసీఆర్ బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ పరిశ్రమ పెట్టాలని ప్రధానికి లేఖ రాయటం, అసెంబ్లీలో తీర్మానం చేశారు. కెంద్ర ఉక్కు శాఖామంత్రిని కలిసినప్పుడు లాభనష్టాలతో సంబంధం లేకుండా స్టీల్ పరిశ్రమను పెట్టాలని కోరారు.ఈ మేరకు జియాలజికల్ సర్వే ఇండియా మైనింగ్ శాఖ వారు సంయుక్త సర్వేకు ఆదేశించారు. ఈ జాయింట్ సర్వేను 5ఏండ్లలోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయటం జరిగింది. అదే సందర్భంలో బయ్యారం స్టీల్ పరి శ్రమ నిర్మాణానికి సెయిల్ ముందుకు రాకపోతే జిందాల్ కంపెనీకి అవకాశం యిస్తామని ప్రక టించడం పలు అనుమానాలకు దారి తీసింది. కేంద్రం పరిశ్రమకు సరిపడినంత ఖనిజం ఉందా లేదా అని సర్వే చేస్తున్న సందర్భంలోనే ముఖ్యమంత్రి కేసిఆర్ కరీంనగర్, మెదక్ జిల్లాలో 2500 కోట్లతో స్టీల్ పరిశ్రమ నిర్మాణా నికి ఆస్ట్రేలియా ప్రయివేట్ కంపేనీతో ఒప్పం దం చేసుకోవడం గమనార్హం. తెలంగాణలో 30వేల కోట్లతో పబ్లిక్ రంగ ఉక్కు పరిశ్రమ ని ర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్న సంద ర్భంలో తెలంగాణ ఇనుప ఖనిజాన్ని దానికోసం రిజర్వు చేయకుండా విదేశి ప్రయివేట్ కంపెనీకి కేటాయించడం గమనార్హం. ఇదిలా ఉండగానే మరల సింగరేణి ఆధ్వర్యంలో ఖనిజ సంపద లోతు తెలుసుకోవడానికి మరోప్రక్క వాటర్ గ్రీడ్ బోర్ పనులు జరిపారు. దీంతో అసలు స్టీల్ పరిశ్రమ నిర్మాణం జరుగుతుందా..., ప్రైవేటు సంస్థలకు అప్పజేప్పుతారా?, సింగరేణి ఆధ్వర్యంలో తవ్వకాలు చేపడతారా? ఇలా అనేక అనుమానాలు వచ్చి ప్రజలు ఆవేధన చెందుతున్నారు.

గతంలోనూ బయ్యారం గనుల గుట్ట నుంచి వేల టన్నుల ఇనుప ఖనిజాన్ని రవాణా చేశారు. అనంతరం కేంద్రం స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని చెప్పడం, మరల టాస్క్‌ఫోర్స్ సర్వేనిర్వహిస్తామని ప్రకటించడం పలు అనుమానాలకు దారితీసింది. దీంతో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమను బయ్యారంలోనే ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు, బంద్ నిర్వహించారు. విభజన చట్టంలో తెలంగాణాకు ఇచ్చిన ఉక్కు పరిశ్రమకు ఫీజుబులిటీ లేదని గత సంవత్సరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం సరైంది కాదని మండల ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పరిశీలనలు, పరిశోధనల తర్వాత వచ్చిన నివేదికలను ఉక్కు పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపిన విషయం విధితమే. ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై కేంద్రంలోని బీజేపీకి చిత్త శుద్ధి లేదనే ఆరోపణలు వెల్లువేత్తాయి. కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను టోకుగా ప్రైవేటు గుత్తేదారులకు అమ్మ కానికి చూస్తుందని మండల ప్రజలు విమర్శలు చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమకు అవకాశం లేదంటూ చేతులు దులు పుకుంటుంటే, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ కేంద్రం నిర్మించకుంటే సొంతంగా తామే పరిశ్రమ స్థాపిస్తామంటూ హామీ ఇచ్చింది. ఆ తర్వాత స్టీల్ ఫ్లాంట్ విషయంలో సర్వేలతోనే సరిపెట్టింది. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమను నెలకొల్పాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్థానికంగా ఉక్కు పరిశ్రమ నిర్మించాలి



కమ్యూనిష్టు పార్టీల ఉద్యమాల ఫలితంగా అక్రమ మైనింగ్‌కు తెరపడింది. బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి. ఈ స్టీల్ పరిశ్రమను స్థానికంగా ఏర్పాటు చేసేంతవరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం.

- నంబూరి మధు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

ఇక్కడి ఖనిజ సంపదను తరలివ్వం



అపారమైన ఖనిజ సంపద కల్గిన బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమ నిర్మించాలే తప్ప ఇక్కడి ఐరన్‌ను ప్రైవేట్ సంస్థలకు తరలించే ప్రసక్తే లేదు. స్థానిక పరిశ్రమ ఏర్పాటుకు మా ప్రాణాలను సైతం త్యాగం చేయ డానికి సిద్దంగా ఉన్నాం. పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమాలు తప్పవు.

-గౌని ఐలయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి)

5. వనరులు పుష్కలంగా ఉన్నాయి



బయ్యారంలో స్టీల్ పరిశ్రమకు కావాల్సిన వనరులు నీరు, విద్యుత; రవాణా, బొగ్గు, డొలమైట్ బయ్యారం సమీప ప్రాంతాలలో పుష్కలంగా ఉన్నాయి. బయ్యారంలో స్టీల్ పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమిస్తాం.

-గుగులోత్ కిషన్‌నాయాక్,(కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ, మాజీ ఎంపీపీ)

6. ప్రైవేట్ పరం చేయడాన్ని అరికట్టాలి



మండల ప్రజలకు అన్యాయం చేసి స్టీల్ పరిశ్రమను బయ్యారంలో నిర్మించకుండా ప్రైవేట్ పరం చేసి దశాబ్దాలుగా తరలించే దొపిడిని పూ ర్తిగా అరికట్టాలి. స్థానికంగా స్టీల్ పరిశ్రమను నిర్మిస్తేనే తప్ప ఇక్కడిని నుంచి తట్ట ఇనుపరాయిని కూడా తరలించే సమస్యె లేదు.

-నందగిరి వెంకటేశ్వర్లు (ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు)

7. ప్యాక్టరీ నిర్మిస్తే ఉపాధి దొరుకుతుంది



బయ్యారంలో స్టీల్ ప్యాక్టరి ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని గిరి జన ప్రజలకు ఉపాధి కల్గుతుంది. మండల అభివృద్ది జరుగుతుంది. ఇప్పటికే గిరిజనులు ఉపాధి లేక వలసలు వళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.

-వాసిరెడ్డి సుధీర్, మండల ఆదర్శ రైతు

8. నాణ్యత గల ఖనిజ సంపద ఉంది



బయ్యారం అడవుల్లో నాణ్యతమైన ఖనిజ సంపద ఉంది. ఇక్కడి ఖనిజ సంపదను ప్రైవేట్ పరం చేసే ఉద్దేశంను కేంద్ర ప్రభుత్వం మాను కుని వెంటనే బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను నిర్మించాలి.

-తేజావత్ రవీంధర్‌నాయక్(సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి)

9. ఉపాధి కోసం ఏదురు చూస్తున్నాం



బయ్యారంలో స్టీల్ పరిశ్రమ నిర్మించడం వల్ల నిరుద్యోగులైన గిరిజన యువకులకు ఉపాధి లభిస్తుందని ఆశగా ఏదురుచుస్తున్నాం. స్టీల్ ప్లాంటు నిర్మాణం జరిగే మా బతుకులు బాగు పడాతాయి.

-భూక్య లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ

ప్రమాద భరితంగా మల్యాల రహదారి


నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రాన్ని కేవలం నాలుగు కిలోమీటర్ల దూరం.. మున్సిపల్ సరిహద్దులకు కేవలం 3 కిలోమీటర్లు... కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా.. 155 ఎకరాల

సింగిల్ రోడ్డు ఇరువైపులా సర్కారు తుమ్మలు
నాలుగు కిలోమీటర్లు 33 మూల మలుపులు

వ్యవసాయ ప్రభుత్వ భూమి.. రైతు విత్తన పరిశోధన కేంద్రం (కేవికే)...పండ్ల పరిశోధన కేంద్రం జన్నారెడ్డి వెంకట్రెడ్డి ఉద్యానవన పరిశోధన కేంద్రం.. మామిడి, కొబ్బరి, సపోటా, జామ, వివిధ రకాల విత్తన వంగడాల ఉత్పత్తి.. పాలిటెక్నిక్ కళాశాల.. కొలువు తీరిన మండలంలోని మల్యాల గ్రామానికి వెళ్లే రహదారి ప్రమాదవరితంగా ఉంది.

గ్రామానికి వెళ్లే రోడ్డు సింగిల్ రోడ్డుగా చిన్నగా ఉండగా ఇరువైపులా సర్కార్ ముళ్ళ చెట్లు ఆవరించి ఉన్నాయి. దీనికి తోడు నాలుగు కిలోమీటర్ల దూరం కి 33 మూలమలుపులు ఉండడంతో ప్రతినిత్యం వాహన రాకపోకలు చేసే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. రోడ్డున ఆవరించి ఉన్న ముళ్ళ చెట్ల మూలంగా మూల మలుపుల వద్ద భయానకంగా ఉంది పరిస్థితి. మహబూ బాబాద్ రైల్వే స్టేషన్‌కు కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఊరు ఉండగా ఒక కిలోమీటర్ పొడుగునా మున్సిపాలిటీ పరిధిలో ఆవరించి ఉంది మున్సిపల్ పరిధిలో రహదారి మొత్తం తొవ్వి వేసి ఏడాదిన్నరగా రోడ్డు వేయకుండా వదిలే శారు. పర్సంటేజ్ కోసం వేధిస్తున్న రాజకీయ నాయకులు తట్టుకోలేక కాంట్రాక్టర్లు మారుతున్నారు. దానికి తోడు మున్సిపల్ సరిహద్దుల నుంచి మల్లాలకు వెళ్లే గ్రామం వరకు ఇరువైపులా ఉన్న ముండ్ల చెట్టును తొలగించడానికి మల్యాల గ్రా మపంచాయతీ అధికారులు కూడా స్పందించడం లేదు. ఈ రహదారికి మధ్యలో రెండు ఎస్ఆర్ఎస్పి కాలువలు దాటవలసి ఉంటుంది. ఆ కాలువల వద్ద ఉన్న ఇరుకైన వంతెనలు 90 డిగ్రీస్‌లో ఉన్న మూలమలుపులు తాటి చెట్టు లోతుగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలు భయానకంగా ఉన్నాయి. మూల మలుపుల వద్ద దగ్గ రికి వచ్చేంతవరకు కూడా ఎదురుగా వచ్చే వాహనం కనిపించడం లేదు ఇదే రహ దారిలో మున్సిపాలిటీకి చెందిన ప్రతిపాకదళిత కాలనీ, గిరిజనులకు చెందిన వినాయక నగర్‌కాలనీ, బాబు నాయక్, సక్రాం తండ, బీసీలకు చెందిన మం గలి కాలనీ, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పేట గ్రామం, ఇదే అడ్డదారిలో కుర వీకి వెళ్లే, మల్యాల మీదుగా వెళ్తే రాయనిపట్నం, నేరడా, తట్టు పెల్లి, మాధవపురం లాంటి పెద్ద గ్రామ పంచాయతీలు కూడా వెళ్లవలసిన రహదారి విస్తరించి ఉంది. ఈ రహదారిని డబుల్ రోడ్డు చేసినట్లయితే 20కి పైగా గ్రామాలకు గిరిజన తం డాలకు దళిత కాలనీలకు దూర భారం తగ్గి వెసులుబాటుగా ఉంటుంది. ఆ గ్రామాల నుంచి నిత్యం భవన నిర్మాణ కార్మికులు రైతులు వ్యాపారులు మాను కోటకు వచ్చి వెళ తూ ఉంటారు వీరందరికీ ఈ రహదారి సక్రమంగా లేకపో వడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు తక్షణ మానుకోవడం మున్సిపల్ అధికా రులు మల్యాల గ్రామపంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ముళ్ళ చెట్టు తొలగించాలని ఎంపీ ఎమ్మెల్యే ప్రభుత్వం స్పందించి ఈ రహదారిని డబుల్ రోడ్డు గా విస్తరింప చేయాలని ప్రజలు కోరుతున్నారు.



యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో బోనాల పండుగ

నవతెలంగాణ-ఇనుగుర్తి

స్థానిక మండల కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పలహారాల బండి, పోతరాజు లతో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలో ఎన్నడు లేనివిధంగా పండుగను నిర్వహించడంతో గ్రామస్తులంతా వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో సతీష్ ,సురేందర్, చరణ్, శ్రీను, కర్ణాకర్, అజయ్, రామ్, సందీప్ ,రాకేష్, మహేష్ ,కేదారి, రాకేష్, అస్మత్ ,చారి, సందీప్, నవీన్, మహేష్ ,పండు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



ప్రజల గుండె చప్పుడు 'నవతెలంగాణ'

ప్రజల గుండె చప్పుడు నవతెలంగాణ దినపత్రిక అని డీఆర్డీఏ సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(ఏపీఎం) దివాకర్‌రాయ్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఒక ప్రకటనలో యజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. లాభాపేక్ష లేకుండా పత్రికను నడపడం ఈ రోజుల్లో సాధ్యమయ్యే పని కాదని, అలాంటి పరిస్థితుల్లోనూ ప్రజల పక్షంగా పత్రికను నడిపిస్తుండడం మామూలు విషయం కాదన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రిక మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

నవతెలంగాణ- దంతాలపల్లి

-డీఆర్డీఏ సెర్ప్ ఏపీఎం దివాకర్ రాయ్





కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ కీలకం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యంగా కార్మికుల సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంది. నిర్మాణ రంగంలో కార్మికులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి అదేవిధంగా కార్మికులు చేసిన అనేక నిరసనలు పోరాటాలను కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అందరికీ తెలిసేలా ప్రచురించడంలో నవతెలంగాణ పత్రిక పోషించిన పాత్ర చాలా గొప్పది. భవిష్యత్తులో కూడా ఈ పత్రిక మరిన్ని సంచలన కథనాలు వెలికితీయాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.


నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

-మార్తినేని పాపారావు, మహబూబాబాద్ రైతు సంఘం జిల్లా నాయకులు

ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక 'నవతెలంగాణ'

తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజా సమస్యలను ఎలుగెత్తి, పేదల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న పత్రిక 'నవతెలంగాణ'. లక్షలాదిమంది కార్మిక, కర్షక, రైతుల పక్షాన నిలబడింది. పాఠకులను రంజింప చేస్తూ ఎన్నో అభ్యుదయ వాదుల కథలు, ప్రజా పోరాటాల గాథలను నిజాయితీగా, నిర్భయంగా ప్రచురిస్తుంది. విభిన్న కోణాలలో కథనాలను అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అన్ని వర్గాల ప్రజలను చైతన్య వంతం చేస్తూ, అవినీతి రాజకీయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ న్యాయానికి ప్రతీకగా నిలుస్తూ ప్రజలను చైతన్యం, ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలను అనునిత్యం జాగృతి పరుస్తూ విజయవంతంగా 9 ఏండ్లు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగుడుతున్న నవతెలంగాణ యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.



ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ'

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక నవతెలంగాణ. నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ. బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణకు 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది, విలేకరులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణ-పెద్దవంగర

తోటకూరి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, పెద్దవంగర

అనుదినం-జన స్వరం నవతెలంగాణ

సామాజిక సేవ కార్యకర్త సేను రాజేష్

నవతెలంగాణ-దంతాలపల్లి



ప్రజల మన్ననలు పొందుతూ అనుదినం-జనస్వరంగా నవతెలంగాణ దినపత్రిక సాగుతుందని దంతాలపల్లి మండల సామాజిక సేవ కార్యకర్త సేను రాజేష్ అన్నారు. నవతెలంగాణ 9వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా నవతెలంగాణ సిబ్బందికి శుభాకాం క్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవతెలం గాణ పనిచేస్తుందన్నారు. నాడు ప్రజాశక్తిగా నేడు నవతెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. నిత్యం ప్రజా గొంతుగా ఉంటూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నవ తెలంగాణ పాత్ర అభినందనీయం అధికారుల, ప్రభుత్వ వైఫల్యాలను వెలికితీయడంలోనూ కీలక భూమిక పోషిస్తుందన్నారు. దంతాలపల్లి మండలంలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దంతాలపల్లి మండలంలో రాబోయే రోజుల్లో తన వంతు కృషితో అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.



సమస్యలు వెలికితీయడం 'నవతెలంగాణ'ది ప్రత్యేక స్థానం

సమాజంలో ప్రతినిత్యం జరుగుతున్న అవినీతి అక్రమాలు, ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దినపత్రికది ప్రత్యేక స్థానం. ప్రతిరోజు ప్రజలు, కర్షకులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దష్టికి తీసుకురావడంలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేకంగా కృషి చేస్తుంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ కార్మికులు, కర్షకులు, అనగారిన వర్గాల పక్షాన శీర్షికలు, కథనాలు ప్రచురిస్తూ బాసటగా నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ-పెద్దవంగర

-దాసరి శ్రీనివాస్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు, పెద్దవంగర



నవతెలంగాణ పత్రిక నిఖార్సైన పత్రిక

ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కథనాలు ప్రచురిస్తూ నిఖార్సైన పత్రికగా నవతెలంగాణ పత్రిక ముందుకెళుతోంది. ప్రజల పక్షపాతిగా ప్రజా సమస్యలు వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకోవడంలో ముందంజలో ఉంటుంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో నాణ్యమైన వార్తలు ప్రజలకు అందించాలని కోరుకుంటున్న నవ తెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా నవతెలంగాణ సంస్థకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

-జూకంటి కూమార్ స్వామి, యువ నాయకుడు బేరువాడ, దంతాలపల్లి

దమ్మున్న ఏకైక పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్



ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెలుగు తీయడంలో స్థానికంగా ఎన్ని అడ్డంకులు వచ్చినా బయటి ప్రపంచానికి తెలియజేయడంలో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుంది. దమ్మున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు స్థానిక ప్రజాప్రతినిలకు తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నది నవ తెలంగాణ పత్రికకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. పేదల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న నవతెలంగాణ పత్రికకు అందరూ అండగా నిలవాలి. ఇదే స్ఫూర్తితో నూతనోత్సాహంతో ప్రజల అభివృద్ధికి పత్రిక పాటుపడాలని కోరుకుంటూ నవతెలంగాణ పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

- బందారు దయాకర్, సినియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు



దమ్మున్న పత్రిక నవతెలంగాణ

ప్రజా క్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెలుగు తీయడంలో స్థానికంగా ఎన్ని అడ్డంకులు వచ్చిన బయటి ప్రపంచానికి తెలియజేయడంలో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుంది. దమ్మున్న పత్రిక నవ తెలంగాణ పత్రిక. ప్రజల సమస్యలను అధికారులకు స్థానిక ప్రజాప్రతినిలకు తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పత్రిక నవతెలంగాణ. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన నిలబడే ఏకైక పత్రిక నవతెలంగాణ. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.


నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు

శ్రామిక వర్గాన్ని చైతన్యవంతం చేసే పత్రిక నవతెలంగాణ దినపత్రిక




నవ తెలంగాణ దినపత్రిక ప్రధానంగా సమాజంలోని కార్మికులు, రైతులు, యువకులు, అట్టడుగు వర్గాలు, మహిళల గొంతుకగా పనిచేస్తూ పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నం అవుతున్న సమస్యలను ప్రమాదాలను పసిగట్టి శ్రామిక ప్రజానీకానికి అందించి చైతన్య పరుస్తుంది. కార్పోరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తల రూపంలో ప్రచారంలో పెడుతున్న నవ తెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత పదునుగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాము. నవ తెలంగాణ పత్రికకు 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.











రైతన్నలు జర జాగ్రత్త !

విత్తనాలు, ఎరువుల కొనుగోలులో భద్రం

కంపెనీల ప్రకటనలతో మోసపోవద్దు

గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలే మేలు

నవతెలంగాణ-తొర్రూరు

వానాకాలం సాగుకు రైతులు సమయత్వం అవుతున్నారు. తమ వ్యవసాయ పొలాలను వానాకాలం సీజన్‌కు సిద్ధం చేసుకున్న రైతులు బోర్లు, బావుల కింద పత్తి విత్తనాలు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు పత్తి, మిరప విత్తనాలను సైతం కొనుగోలు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొను గోలులో రైతులు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది. కలుపు నివారణ సమస్య ఉండదని చాలామంది రైతులు నిషేధిత విత్తనాల వైపు చూస్తున్నారు. పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు కంపెనీలు ఆకర్షణీ యమైన ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలతో రైతులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నాయి. పలు కంపెనీల యాజమాన్యాలు స్థానిక డీలర్లకు రకర కాల ప్యాకేజీలు, విదేశీ ప్రయాణాలు ఆశ చూపటంతో డీలర్లు సదరు కంపెనీల విత్తనాలను రైతులకు అంట గడుతున్నారు. వానాకాలం సీజన్ వచ్చిందంటే చాలు నకిలీ, నాసిరకం విత్తనాలు మార్కెట్ ను ముంచె త్తుతాయి. ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలకు లోబడి విత్త నాలను కొనుగోలు చేయవద్దు. ఆకర్షణీయమైన ప్యా కింగ్, గుర్తింపు లేని లేబుల్ లతో కొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను అంటగడుతున్నాయి. ఇటువంటి కంపెనీల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలో పత్తి, వరి, మిరప పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు అవుతున్నా యి. విత్తనాల ప్యాకెట్లపై ప్రభుత్వ నిబంధనలు, వివరా లు సరి చూసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి.. విత్త నాలు, పురుగుల మందు ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి.

పాటించాల్సిన జాగ్రత్తలు...

వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు పొందిన డీలర్ల వద్దనే







విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాల కొను గోలు రసీదులపై నెంబర్, విత్తన రకం, కొనుగోలు తేదీ, డీలర్స్ సంతకం, రైతు సంతకం ఉండేలా చూసుకోవాలి. గడువు దాటిన విత్తనాలు వదులుగా, చిరిగిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి ఇచ్చిన ప్యాకెట్లు కొనుగోలు చేయవద్దు. రసీదు పై విక్రయ దారుని పేరు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల అమ్మకాల పన్ను నంబర్, విక్రయ దారుని గ్రామం పేరు, విక్రేదారుడు సంతకం, తేదీలు, నికర తూకం, నికర ధర, కంపెనీ పేరు తప్పనిసరిగా నమోదు చేయాలి. కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్ద తూకం వేయించాలి. మొలకెత్తే దశ, పూత దశ లో పంటలో లోపం కనిపిస్తే వ్యవసాయ శాఖ అధికారి, శాస్త్రవేత్తలను సంప్రదించాలి. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదును పంట కాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలి.విత్తనాలు తీసుకున్న వెంటనే మొలక శాతాన్ని చూసుకోవాలి.మొలక శాతం సంతప్తికరంగా ఉన్న వాటినే విత్తనాలుగా వాడాలి.

పురుగుల మందుల ఎంపికలో....

పంటలో చీడపీడల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు లేదా శాస్త్రవేత్తలు సూచించిన పురుగుల మందులు మాత్రమే కొనుగోలు చేయాలి. అవసరానికి మించి కొనుగోలు చేసిన, నిల్వ ఉంచిన పురుగుల మందులను వాడొద్దు. లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి.పురుగుమందు డబ్బాలపై చక్ర ఆకారంలో పురుగుమందు డబ్బా స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే నీలిరంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులు ఉంటాయి.పురుగుమందు రెండు మూడు రకాలు కలిపి వాడకూడదు.పురుగు మందులు వాడిన తర్వాత డబ్బాలు, సీసాలు ధ్వంసం చేసి గుంతలో పూడ్చిపెట్టాలి. ఒక పంటకు వాడిన పురుగుమందును మరో పంటకు శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే రైతులు మోసపోకుండా ఉంటారు.

- కేఎస్ కుమార్ యాదవ్ , వ్యవసాయ అధికారి



రైతన్నలకు వరం...

బయ్యారం పెద్ద చెరువు

చెరువు అభివృద్ధిని పట్టించుకోని పాలకులు
ప్రతి సంవత్సరం వర్షాలకు నిండుతున్న పెద్ద చెరువు
ఆయకట్టు క్రింద కళకళలాడుతున్న పచ్చని పైర్లు
పెద్ద చెరువు కాకతీయుల పూణ్యం : రైతులు

నవతెలంగాణ-బయ్యారం

కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి పాలకులు హామీలు, అభివృద్ధి పరుస్తామని మాటలు తప్ప ఇప్పటివరకు చెరువు అభివృద్ధికి ఏ మాత్రం కూడా నిధులు ఖర్చుపెట్టకుండా గత పాలకుల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. కేవలం ప్రకృతి సహకారం వల్లనే ఈ ప్రాంతం పచ్చని పైర్లతో కళకళలాడుతున్నది. గతంలో ఒక్కసారి చెరువు నిండితే రెండు పంటలు పండగా ఇంకా చెరువులో నీరు ఉండేది. వేసవి కాలంలో చెరువు నీరు పశువులకు, అడవి జంతువు లకు తాగునీటికి ఉపయోగపడేది. కానీ. చెరువులో ప్రతి సంవత్సరం వండ్రుమట్టి చేరడంతో చెరువు చాలా మేరకు పూడిపోతున్నది. చెరువు మరమ్మత్తులు చేపట్టాలని గత 68 ఏండ్లుగా ఈ ప్రాంత ప్రజలు, రైతాంగం అనేక సందర్భాలలో పాలకులను వేడుకున్నప్పటికి కనికరం చూపలేదు. కానీ ఈ చెరువును మాత్రం కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు సందర్శించడం వచ్చిన సందర్భంలో చెరువు అభివృద్ధికి పాటుపడి ఈ ప్రాంత రైతు లను ఆదుకుంటామని చెప్పడం తప్ప ఆచరణలో అమలు చేయలేదు. ఈ ప్రాంతంపై గత పాలకులు, బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యపు ధోరణి చూపించినప్పటికి ప్రకృతి మాత్రం నిరంతరం ఈ ప్రాంత రైతాంగం పక్షానే ఉంటూ సమయానుకూలంగా వర్షాలు పడుతూ ఉం డటంతో పచ్చని పైర్లతో విరసిల్లుతున్నది. ఈ చెరువును కాకతీయుల కాలంలో నిర్మించారు. ఆనాటి నుంచి నేటి వరకు ఏదోఒక పంటమాత్రం ఖచ్చితంగా పండుతోంది. గతంలో రెండు పంటలు పండే స్థితినుంచి ప్రభుత్వాలు చెరువు అభి వృద్ధికి నిధులు కేటాయించని కారణంగా చెరువు పల్లంగా మారడంతో ప్రస్తుతం ఒక్క పంట పండుతోంది. చెరువు సమయానుకూలంగా 3 సార్లు నిండితే చేతికి పంట వస్తుంది. వరుణ దేవుణి కరుణ ఉండటంతో చెరువు ప్రతి సంవత్సరం మూడు, నాలుగు సార్లు మత్తడి పోస్తున్నది. ఈ చెరువును మీడియం ప్రాజెక్టుగా గుర్తించిన ప్రభుత్వం ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగు







లు వేయలేదు.

ప్రభుత్వ లెక్కల ప్రకారం 7200 ఎకరాలు న్నప్పటికి ప్రస్తుతం సాగు 20 వేల ఎకరాల సాగు ఉన్నది. ఈ చెరువు క్రింద ప్రధాన పంటగా వరి కాగా మిగితా పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, మిరప, అప రాల పంటలు కూడా దీనిపైనే ఆధారం. మొక్కజొన్నకు ఈ చెరువు నీటినే ఉపయోగిస్తుండగా, పత్తి, మిరప పంటల కోసం రైతులు బావులు తీసినప్పటికీ ఈ చెరువులో నీరు ఉం టేనే ఆ బావుల్లోకి ఊటద్వార నీరుచేరడం వల్లే వాణిజ్య పంటలు కూడా రైతులు పండించుకోగలుగుతున్నారు. ఏటా వేసవి వచ్చిందంటే నీటికి ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

కానీ, ఈ చెరువుకింద గ్రామాలలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడరు. గత పాల కులు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోయినప్పటికి కాకతీయ రాజులు బయ్యాబాంబ పేరుతో నిర్మించిన బయ్యా రం పెద్ద చెరువు ఈ ప్రాంత రైతులకు అన్నదాతగా మిగి లింది. పచ్చని పైర్లతో వరి, మొక్కజొన్న, పత్తి, మిరపతోటలు ఉండగా పశువులకు తాగునీటికి ఉపయోగపడుతున్నది. బ య్యారం ఇరువైపుల అలిగేరు, పాఖాలేరు నీటితో కళకళలాడుతున్నది. ఇది కాకతీయుల పుణ్యమేనని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా పట్టిం చుకుని బయ్యారం పెద్ద చెరువును అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సేవా కార్యక్రమాల్లో ఒక్కరు మారినా చాలు...

ఫౌండేషన్ ముందంజ

-ఎన్నో సేవా కార్యక్రమాలు -ఎంతోమందికి చేయూత -ప్రభుత్వ ఉపాధ్యాయుడు -వాంకుడోత్ గోపీనాథ్





నవతెలంగాణ-గూడూరు

ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు ఉపయోగపడే సేవలు అందించాలని సదుద్దేశంతో ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ స్థాపించి ఎంతోమందికి సేవలందిస్తున్నారు. ఆయనే మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన వాంకుడోత్ గోపీనాథ్. మండలంలోని గాజులగట్టు గ్రామంలోని ఎంపీపీఎస్ పాటిమీదిగూడెం పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. నా ఫౌండేషన్ ద్వారా నేను చేపట్టిన కార్యక్రమాలు పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు పంపించేయడం, పిల్లలలో రాత నైపుణ్యం పెంపొదించడానికిగాను కాపీ రైటింగ్ నోట్స్‌లను పంపిణీ చేయడం, మధ్యాహ్న భోజనం పిల్లలు చేయడానికి చాలా స్కూళ్లలో ప్లేట్ల పంపిణీ చేయడం, రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలలో స్టేజ్ ఫియర్ పోగొట్టడానికి 20వేల రూపాయలతో మైక్ సెట్‌ను ఇప్పించడం, పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష రాయడానికి ప్యాడ్లను ,పెన్ను ,పెన్సిల్ సామాగ్రిలను ఇప్పించే కార్య క్రమాలు చేస్తున్నారు. విధులు నిర్వహించే గ్రామంలో ఎవరైనా అనారోగ్య కారణాల వల్ల కానీ ఇతర కారణాల వల్ల చనిపోతే తక్షణం వారి కార్యక్రమాలు ముందు సాగడానికి ప్రతి కుటుంబానికి ఆర్థిఖ చేయూత అందిస్తున్నారు. పాఠశాలలో చదివే పిల్లలకు నోట్స్‌ను, కావాల్సిన సామాగ్రి స్వయాన ఖర్చులతో అందిస్తున్నారు, పాఠశాలలో చదివే పిల్లలకు అనారోగ్యం గురైతే వారిని యోగక్షేమాలు చూసుకుంటారు. వ్యవసాయ దినోత్సవం రోజున వ్యవసాయదారులను పిల్లలతో సన్మానిస్తారు. గూడూరు మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో స్థాపితమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అసోసియేషన్స్ వారికి డ్రెస్ కోడ్ కుగాను టీ షర్ట్స్ ఇప్పించారు. కటిక పేదవారు ఎవరైనా ఉంటే వారికి బియ్యం ఆర్థిక సహాయం చేస్తున్నారు. గ్రామాలలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఫౌండేషన్ పేరెంట్ ప్రతి కార్యక్రమం సొంత ఖర్చులతో నిర్వహించడం, సేవలందించడం గోపీనాథ్ టీచర్‌కే సొంతం. వచ్చే కొద్దిపాటి శాలరీలో వచ్చే దాంట్లో కొంత భాగాన్ని పేద పిల్లల కోసం ఖర్చు చేస్తూ మండలంలో మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సేవలను గుర్తించి 2023 కుగాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2023 డిసెంబర్ 11న ఢిల్లీ కేంద్రంలో అవార్డు అందుకున్నారు.

పేద పిల్లల ఆదుకోవడమే ప్రధాన లక్ష్యం



పేద పిల్లలను ఆదుకోవడం, పేరు ప్రజలకు సేవలు అందించడం ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ప్రధాన సద్దేశమన్నారు చిన్ననాటి నుండి ఎన్నో కష్టసుఖాలను చూస్తూ ఏజెన్సీలో చదివి ఏజెన్సీలో ఉద్యోగం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు పేద పిల్లలను ప్రయోజకులను చేస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడమే ఒక్కడు మారినా చాలు ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అన్నారు రానున్న రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు.

-వాంకుడోత్ గోపీనాథ్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

వికాస్ సౌజన్యంతో ఇందిరా విద్యాలయ

విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం - కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మహబూబాబాద్

విలువలతో కూడిన విద్యను అందించడం ప్రతి విద్యార్థిలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా వికాస్ విద్యా సంస్థల సౌజన్యంతో ఇందిరా విద్యాలయ స్థాపించినట్లు సెక్రటరీ కంకరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. నేటి చిన్నారులను భావి భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అధ్యయనం చేసేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరా విద్యాలయ పనిచేస్తుందన్నారు విద్యార్థులకు భట్టీ విధానం పుస్తక పఠనం నుండి దూరం చేసి వారిలో సృజనాత్మకతను శాస్త్ర ఆలోచన విధానాన్ని సాంకేతికత నైపుణ్యాన్ని వెలుగు తీయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రత్యేకతను వెలికి తీసి వారితో ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రయోగాలు చేయించి ఆలోచించే తత్వాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. మొక్కై వంగనిది మానై వంగదు అనేది పాత సామెత. అయినప్పటికీ అదే స్ఫూర్తితో చిన్నారుల్లో ఆలోచన శక్తిని పెంపొందించడం నూతన ఆధునిక ప్రయోగాలను రూపొందించడం లక్ష్యంగా విద్యాలయ స్థాపించినట్లు తెలిపారు. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు పాఠశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల బాలికలకు విద్యతో పాటు సామాజిక అంశాలు, క్రీడా అంశాలు, ప్రయోగాలు దేశ లోని వివిధ భాషలు సంస్కృతి సాహిత్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటపాటలతో తరగతి గదిలో బోధన చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారి విద్యార్థులకు సురక్షితమైన తరగతి గదిలో అన్ని రకాల జాగ్రత్తల నడుమ బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఆటపాటలతో కూడిన మెదడాలజీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు విద్యాబాధనలో సుశిక్షితులై అపార అనుభవం కలిగిన చిన్నారుల మెథడాలజీ తెలిసిన ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నట్లు తెలిపారు. వికాస్ విద్యా సంస్థలైన డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల దిగ్విజయంగా 25 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యా ఉద్యోగ వ్యాపార రంగాలలో దేశ విదేశాలలో ఉన్న తమ విద్యార్థుల సలహాలు సూచనలతో విద్యా సంస్థల అధ్యాపక బృందం రూపొందించి అధ్యయనం చేసిన సలహాలు సూచనల మేరకు పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవతెలంగాణ పత్రిక 10వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన న సందర్భంగా ఆయన వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



సైబర్ క్రైమ్.. జర జాగ్రత్త

నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్‌బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

'సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు జర జాగ్రత్తగా ఉండాలి. మీకు లోన్ ఇస్తామని మీరు మీ ఐడి కార్డులను లేదా బ్యాంకు ఖాతాను చెప్పమని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే చెప్పవద్దు. గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసి మీకు డబ్బులు వస్తాయని మీ ఐడి కార్డు నెంబర్ చెప్పమని లేదా బ్యాంక్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ చెప్పండి మీకు డబ్బులు వేస్తామంటు మాయమాటలు చెబితే నమ్మవద్దు. లేదంటే మీకు లోన్ ఇస్తామని ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు అడుగినా స్పందించకుండా వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు.' అని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు వివరించారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తన సిబ్బందితో కలిసి నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వరైనా అతిక్రమిస్తే చట్టమైన చర్యలు ఉంటాయని తెలిపారు. నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు మండల ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే వయసులో చదువుకోకుండా ఆటకం కలిగించి చిన్నతనంలో పనులు చేయించుకుంటే చట్టమైన చర్యలు ఉంటాయని అన్నారు. బాలల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే సంబంధిత శాఖ అధికారికి తెలిపాలని, పోలీసులకు సమాచారం అందిస్తే మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. మహిళలపై అత్యాచారాలు మానభంగాలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పుడు కొత్త చట్టాలు వచ్చాయని అన్నారు. వివిధ గ్రామాలలో తండాలలో గుడుంబా తయారుచేసినా, అమ్మిన వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. దీనికి గ్రామంలో ఎవరైనా సహకారం అందించినా అక్రమ బెల్లం రవాణా చేసినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

అవసరమైతే పీడీ ఆక్ట్

గంజాయి సాగుకు ఎవరైనా పాల్పడితే ఎంతటి వారైనా చట్టమైన చర్యలు తీసుకుని వారిపై పీడీ యాక్ట్ కేసు కూడా నమోదు చేస్తామని అన్నారు అవసరమైతే వారికి జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంటుందని అన్నారు. వాహన దారులు రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకుని అందుకణుగునంగా నడుచుకోవాలని హితవు పలికారు.

విద్యుత్తుతో తస్మాత్ జాగ్రత్త !

అప్రమత్తతే శ్రీరామరక్ష

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణాపాయం

విద్యుత్ శాఖ డి ఈ మధుసూదన్




నవతెలంగాణ-తొర్రూరు


వర్షాకాలంలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ డీఈ మధుసూదన్ పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవ హరించడం వలన విద్యుత్ ఘాతంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. తడిచేతులతో స్విచ్ బటన్ నొక్కడం తెగిపోయిన కేబుల్ వైర్ ను చేత పట్టుకోవడం జోరున వాన కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాన్ని ముట్టుకోవడం, ఇంట్లో ఉన్న విద్యుత్ వైర్లపై తడి బట్టలను అరవేయడం వంటి చర్యలు ప్రాణాల మీదికి తెస్తాయని అన్నారు. అం దరూ తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ లైన్‌ల మీద చెట్ల కొమ్మలు, దుస్తులు, కవర్లు, ఫ్లెక్సీలు పడితే వెంటనే విద్యుత్తు అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తు న్నారు. విద్యుత్ సమాచారం ఇచ్చేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028, హెల్ప్ లైన్ నెంబర్ 1912 కు ఫోన్ చేయాలని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ప్రజలు, రైతులు తీసుకో వాల్సిన చర్యలపై పలు సలహాలు, సూచనలు తెలియజేస్తూ 'నవ తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షం కురుస్తున్న సమయంలో కరెంటు పోల్‌ను ముట్టుకోవద్దని, కరెంట్ తీగల కింద నిలబడడం, నడవడం వంటి చేయొద్దని అన్నారు. ఎక్కడైనా చెట్ల కొమ్మలు కరెంటు తీగలకు తగులుతున్నట్లు గ్రహిస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఇంట్లో ఉన్న స్విచ్ లను ఇతరత్రా కరెంటు వస్తువులను పిల్లలు ముట్టుకోకుండా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ పనుల వద్ద రైతులు, తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ప్రకృతి అందాల నడుమ భీముని పాదం జలపాతం

- ఆటవీశాఖ ఆధ్వర్యంలో సందర్శకులకు సౌకార్యాలు -సండే వచ్చిందంటే సందర్శకుల సందడి




నవతెలంగాణ-గూడూరు



ప్రకృతి అందాలను వర్ణిచాలంటే ప్రపంచాన్నే చుట్టేయాలా....! ఏ మన చుట్టురా లేవా....? గల గల పారే జలపాతాన్ని (నయాగరా) చూడ్డానికి కేసడకే వెళ్ళాలా.....? ఏ మనం తిరిగే ప్రాంతంలో లేవా ....! మనం నివసించే ప్రాంత పరిసరాల్లోనే రమనీయమైన ప్రకృతి అందాలు ....పరవళ్ళు తొక్కే నయాగరా నంటే జలపాతాలు ఎన్నో ఉన్నాయి. కానీ, వాటివైపు చూడం కదా ..కనీసం తెలుసుకోవటానికి కూడా ప్రయిత్నిచం. కానీ ఎంతో సుందరమైన ప్రకృతి అందాలు...గలగలా పారే జలపాతాలు ఎన్నో ఉన్నాయి. ఈ కోవలోకే చేరుతుంది గూడూరు మండల శివారు అడవుల్లో ఉన్న భీముని పాదం జలపాతం. పర్యాటకులను తన అందాలతోమత్రముగ్దుల్ని చేస్తుంది. భీమునిపాదం నుంచి నిత్యం నీరు జాలం జాలువారుతుంది. అంతేకాకుండా చుట్టూ ఎతైన కొండలు,పెద్దపెద్ద చెట్లు మధ్యలో జల పాతం మనస్సుకు ఎంతో హాయినిస్తుంది.గూడూరు మండలంలో సీతంగారం గ్రామపంచాయతీ పరిధి కొమ్ములవంచ అటవీ ప్రాంతములో రెండు గుట్టల మధ్యఈ జలపాతం ఉంది. పూర్వం ఈ ప్రాంతంలో యాదవులు ఎక్కువగా ఉండేవారు. ఇక్కడున్న రెండు గుట్టల్లో ఓ గుట్టను పాపలక్ష్మిక్క అని పిలిచేవారు. ఈ గుట్టపైనే యాదవులు మేడలు (గుడిసె) కట్టుకొని నివసించేవారు. వేసవికాలం రావటంతో చెట్లతో వ్యాపించి ఉన్న గుట్టలు కాలిపోతుండడ, యాదవులు కట్టుకున్న మేడలు కూడా కాలిపోతున్న క్రమంలో రెండు గుట్టల నడుమ భీముడు అడుగు వేసి నీటితో మంటలను అర్పి అక్కడవున్న యాదవులను రక్షించినట్టు కథలుగా చెబుతారు. ఈ పాదం నుంచి నీరు నిత్యం కాలంతో సంబంధం లేకుండా నీరు జాలువారుతోంది. అప్పటినుంచి ఈ ప్రాంతాన్ని భీముని జలపాతంగా పేరు వచ్చింది. ఇక్కడ ఆచ్చర్యానికి గురిచేసే విషయం ఏమిటంటే ఈ పాదం నుంచి వచ్చే నీరు ఎక్కడినుంచి వస్తుందో అంతుచిక్కని విషయం. పర్యటకులు నిత్యం పూజలు నిర్వహిస్తారు. ఈ అటవీ ప్రాంతంలో నివసించే ఇక్కడి రైతులు ఈ నీటిని వధా కానివ్వకుండా సద్వినియోగం చేసుకుంటున్నారు. భీమునిపాధం ఓ వైపు ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదాన్ని ఇస్తూనే మరో వైపు రైతులకు అన్నం పెడుతూ రైతుల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకుంటోంది.

సందర్శకుల సందడి ...

భీముని పాదము జల పాతం తిలకించేందుకు సందర్శకులు సుధీర్గ ప్రాంతలు హైదరాబాద్ ,ఖమ్మం,ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని ప్రాంతాలనుండి తరలొస్తుంటారు. ఇటీవల వారం రోజులుగా కురిసిన వర్షాలకు భీముని జలపాతం వద్ద నీటి ప్రభావం పెరుగడంతో సందర్శకులు తాకిడి పెరిగింది. జాలు వాలుతున్న నీటి కింద కేరింతలు కొడుతూ సందర్శకులు సందడి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అటవీ శాఖ ఆధ్వర్యంలో కట్టదుద్దమైన చర్యలు చేపడుతున్నారు. గూడూరు అటవీ శాఖ కార్యాలయంబ పరిధిలోకి వచ్చే భీముని పాదం జలపాతం వద్ద రూ. 54లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. జలపాతం వద్ద వెళ్ళే దారిలో ఆకర్షనీయమైన ఆర్చిని ఏర్పాటు చేశారు. రాతి బండలతో సందర్శనలకు తిలకించే విధంగా ఫ్లోరింగ్ చేపట్టారు. జలపాతం వద్ద సందర్శకులు తిలకించే విధంగా కుర్చునే విధంగా వాచ్ టవర్ నిర్మించారు. సందర్శకుల సౌకర్యం కోసం టాయిలెట్స్ , నీటి సౌకర్యం కల్పించారు. 3షెడ్ లను ఎర్పాటు చేశారు. ఏకో టూరిజం ఆధ్వ ర్యంలో గ్రామ స్తుల సహకారంతో కమిటీ ఏర్పాటు చేశారు. పలువురు వాచర్లలో నియమించారు భీముని జలపాతం సోలార్ సిస్టం తో సి సి కెమరాల పర్యవేక్షణలో వుంది ఎప్పటికప్పుడు జలపాతం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో గూడూరు అటవీశాఖ డివిజినల్ అధికారి చంద్రశేఖర్, గూడూర్ రేంజ్ అధికారి బి .సురేష్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి అటవీశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు.

















సుజలం... సుఫలాం.. ! జలసంపద... ప్రకృతి వరం !



నవతెలంగాణ -మరిపెడ

ఎక్కడైతే నీరు పుష్కలంగా లభిస్తుందో అక్కడ అభివృద్ధి మెండుగా ఉంటుందంటారు. అందుకే ప్రాచీన నాగరికతలన్ని నదీ తీరాల నుండి వెలసిల్లాయని చరిత్రలో నిరూపించబడ్డాయి. ప్రకృతిలో సహజంగా దొరికే సహజవనరైన నీరు, నేడు సవాలక్ష సవాళ్లతో సమకూర్చుకోవడమే సమస్యగా మారింది. భూగోళంలో లభించే నీటి వనరుల్లో 97శాతం సముద్రాల్లో ఉప్పు నీరై ఉండగా రెండు శాతం ఘనీభవించిన మంచు పర్వతాల రూపంలో ఉంది. మిగిలిన 1శాతం కన్నా తక్కువగా ఉన్న నీరే సకల చరాచర జీవరాశుల మనుగడకు తాగు నీరుగా సాగు నీరుగా గృహ పారిశ్రామిక సంబంధ అవసరాలకు వినియోగించబడుతుంది. అటువంటి అమూల్యమైన జల సంపద గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం. రోజురోజుకి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన నీటి వనరులు మాత్రం పెంచలేకపోతున్నాం. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలు నీరు లేని ప్రపంచం ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకునే పరిస్థితి రావచ్చు, ఈ భవిష్యత్తు ప్రణాళికను ఐక్యరాజ్యసమితి దృష్టిలో ఉంచుకుని. 1992 బ్రెజిల్ లోని రియోడిజేనిరోలో నిర్వహించిన సద్దస్సులో ప్రపంచ దేశాలన్నీ తీర్మానం చేసుకుని ఆమోదించి ఒక నిర్ణయానికి వచ్చాయి. 2030 సంవత్సరం వరకు పరిశుభ్రమైన నీటిని అందించడమే ధ్యేయంగా ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి వనరులను పెంచుకోవాలంటే కొన్ని నీటి సంరక్షణ పద్ధతులను కూడా పాటించాలి. చెట్లను పెంచి పర్యావరణాన్ని సమతుల్యం చేస్తూ వర్షపు నీటి ద్వారా భూగర్భవనరుల స్థాయిని పెంచుకోవచ్చు. వర్షపు నీరు మొత్తం సముద్రపు పాలు కాకుండా చెక్ డ్యాములు ప్రాజెక్టుల ద్వారా కూడా నీటి వధాను అరికట్టుకోవచ్చు. తదితర ప్రయత్నాల ద్వారా నీటి నిలువ చేసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి సంవత్సరం 30 లక్షల మంది నీటి కాలుష్యం వలన చనిపోతున్నారు. కేవలం మన భారతదేశంలో ప్రతి సంవత్సరం లక్షమంది నీటి కాలుష్యం, నాణ్యత ప్రమాణాలు లేని నీటిని త్రాగడం వలన కూడా చనిపోతున్నారు. ఇందులో దారుణమైన విషయం ఏంటంటే వీరిలో సగానికి సగం చిన్న పిల్లలు ఉండటం. ఐక్యరాజ్యసమితి నీటి నాణ్యత ప్రమాణాల గూర్చి 122 ర్యాంకులను ఇవ్వగా అందులో ఇండియా స్థానం 120. హానికరమైన నీరు త్రాగడం వలన వివిధ రకాల వ్యాధులకు గురి అవ్వడమే కాకుండా ఆరోగ్య స్థితి తోపాటు ఆర్థిక స్థితి కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. నిర్దేశిక ప్రమాణాలు కలిగి వున్న నీరు మాత్రమే తాగాలి. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా మిషన్ భగీరథ పథకంలో భాగంగా శుద్ధ నీటి ప్రక్రియ కూడా ఈ విధమైన నీటి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రపంచ దేశాల్లో నీటి నాణ్యత అవార్డులకి ఎంపిక చేయబడింది .ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన నాణ్యత ప్రమాణాలతో కూడిన శుద్ధ జలాలను ప్రజలకు అందించినప్పుడే ప్రజల జీవన ప్రమాణాలను పెంచుకోవచ్చు.

-సిద్దగాని భాగ్యలక్ష్మి, మైక్రో బయాలజిస్ట్ , గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ, మరిపెడ సబ్ డివిజన్ ల్యాబ్

కాకతీయుల అద్భుత కట్టడం....

'కొండలమ్మ దేవాలయం'

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనేక దేవాలయలు, ఇతర కట్టడాలు కాకతీయుల అద్భుత శిల్ప కళలకు పెట్టింది పేరు. నాటి కాకతీయుల సామ్రాజ్యంలో ప్రధానంగా ఉన్న అనేక మంది శిల్పులు ఈ ప్రాంతాల్లో ఉన్న దేవాలయల్లో అనేక రకాలుగా తమ శిల్పీ నైపుణ్యాన్ని అద్భుతంగా చెక్కినట్లు చరిత్రకారుల ద్వారా తెలుస్తుంది. ఈ అద్భుతమైన కట్టడాలలో ఒకటి గార్ల మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీ పంలోని కొండలమ్మ దేవాలయం ఉంది. కాకతీయ రాజులలో ప్రముఖులు ప్రతాపరుద్రుడు 14వ శతాబ్దంలో వరంగల్‌లో వేయి స్థంబాల గుడి, ఈ కొండలమ్మ దేవాలయం నిర్మించినట్లు చారిత్రాక ఆధారాలు ఉన్నాయి. కొండలమ్మ దేవాలయాన్ని మహ్మాదీయుల కాలంలో ఇక్కడ జరిగిన దండయాత్రలో వారు ధ్వంసం చేశారని పూర్వీకుల ద్వారా తెలుస్తుంది. వేయి స్థంబాల గుడి మిద ఉన్న కళారూపాలు, ఈ దేవాలయం కూడ అచ్చుగుద్దినట్లు కనిపిస్తుండటం కాకతీయుల కళకు అద్భుత సృష్టిగా చెప్పవచ్చు. దేవాయలంలో ప్రధానంగా నాలుగు మండపాలుగా విభజించి నిర్మించారు. ఈ మండపాలను నాటి కాకతీయుల సామ్రాజ్యంలో ఉన్న శిల్పాకారులు మండలపాలను అద్భుతంగా చిత్రికరించారు. ఈ దేవాలయం పై భాగంలో పందిరి మాదిరిగ ఉన్న డిజైన్ అద్భుతంగా చిత్రీకరించడం అనేక రూపాల్లో దేవత విగ్రహాలను చెక్కారు. ముఖ్యంగా ఓంటి కాలిపై నాట్యం చేసే నాట్యాచారుడి విగ్రహం దేవాలయంను చూసే ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుంది. అలాగే దేవాలయం ముందు ఉన్న నంది విగ్రహం సైతం భక్తులకు ఆకర్షణగా నిలుస్తుంది. దేవాలయ నిర్మాణానికి వాడిన రాళ్ళ దిమ్మలు వివిధ ఆకృతులతో చిత్రికరించబడ్డాయి. ప్రధాన ద్వారాలకు వివిధ రకాల డిజైన్ లతో పూలు, పక్షులు, దేవతలు ఉపయోగించిన ఆయుధాల డిజైన్‌ను అందంగా చెక్కారు. ఎంతో ఆద్భుతంగా చిత్రికరించి నిర్మాణం చేపట్టి కాకతీయుల ఆద్భుతకళను ప్రదర్శించారు.





అనవాళ్లు కోల్పోతున్న వైనం...


కాకతీయుల ఆద్భుత కళను చాటి చెప్పుతున్న కొండలమ్మ దేవాలయం గత కొన్ని దశాబ్దాల కాలం నుండి శీధిలావస్థకు చేరుకుంటున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడి పూర్తిగా ఒక పక్కకు ఒరిగి కుంగిపోతుందని అందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు కమిటీగా ఏర్పాడి భాధ్యతను తీసుకొని ఉగాది పర్వదినం రోజున నిర్వహించే జాతర పాటకు వచ్చిన కొద్దిపాటి ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. గతంలో కనిసం మంచినీటి సౌకర్యం, రోడ్డు లేని పరిస్థితి ఉండేది. కొందరు ప్రజానిధుల సహకారంతో కరెంట్ సౌకర్యం, రోడ్డును నిర్మించారు. వచ్చిన కొద్దిపాటి ఆదాయాన్ని మినిట్యాంక్, ప్రజలకు సౌకర్యంగా రేకుల షెడ్డును నిర్మించారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జూవైలరి షాపు యాజమాని టి.విజయ్ ఆర్థిక సహాయంతో దేవాలయం ప్రధాన మార్గంలో రేకులు నిర్మాణం చేశారు. ఈ దేవాలయంకు జాతర సందర్భంలోనే కాకుండా వివిధ సందర్భలలో భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు వస్తుంటారు. చారిత్రాత్మక ప్రాధాన్యం ఉన్న దేవాలయం అభివృద్ధిని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైన ఎండోమెంట్ అధికారులు స్పందించి దేవాలయాన్ని అభివృద్ధి చేసి పూర్వవైభవం తీసుకు రావాలని మండల ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నైన ఉన్నతాధికారులు కొండలమ్మ దేవాలయాన్ని పట్టించుకొని అభివృద్ధి చేయాలని మండలంబలోని భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.

దేవాలయ సంస్కృతీ, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి



అనేక దశాబ్దాల నుండి ఎంతో వైభవంగా కొండలమ్మ జాతర జరుగుతుంది. ఇక్కడ ప్రజలు విశ్వాసంగా కొలుచుకునే కొండలమ్మ దేవత ఆలయం శిధిలావస్థకు చేరుకుంది. దేవాలయ ఆద్భుత కళ ఆకృతులు, సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దేవాలయాన్ని ప్రభుత్వం పట్టించుకొని అభివృద్ధి చేయాలి.

-పెంట్యాల శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్



ఏన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలకు అరాధ్యదైవంగా నిలుస్తున్న కొండలమ్మ దేవాలయంలో గత యాభై ఏండ్లు నుండి సాంప్రదాయంగా ఏటా జాతర జరుపుకుంటాం. దేవాలయంను పట్టించుకునే నాధుడే లేడు. ప్రభుత్వ సహకారం లేదు. అధికారులు గుర్తించి శిథిలావస్తకు చేరుకున్న దేవాలయానికి మరమ్మత్తులు చేయించి శాశ్వత సౌకర్యాలు కల్పించాలి.

- కీసర నారాయణరెడ్డి, మాజీ చైర్మన్


బైరటీస్ పరిశ్రమ నెలకొల్పేదెన్నడో ?



నవతెలంగాణ-గార్ల

జిల్లాలోనే ప్రాధాన్యతను సంతరించుకున్న తెల్లరాయి(బైరటిస్) ఖనిజం ఉన్న ప్రాంతం గార్ల మం డలం. ఇన్నాళ్ళు అంధ్ర పెత్తందార్ల చేతిలో గిరిజనుల బినామీల పేరుతో ఉన్న ఈ బైరటీస్‌ను తవ్వకా లు జరిపి దోంగచాటుగా తరలించి కోట్లలో సంపాదించుకున్నారు. దాదా పుగా వెయ్యి ఏకరాల విస్తి ర్ణంలో ఉన్నందున ఇక్కడే పరిశ్రమ నెలకోల్పితే 8 వేల మందికి ప్రత్యక్షంగాను, 2వేల మందికి పరోక్షం గా ఉపాధి లభిస్తుంది. దీనిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం....మండల పరిధిలోని పోచారం, శేరిపు రం పంచాయితీలలో సుమారుగా వెయ్యి ఏకరాలలో తెల్లరాయి(బైరటిస్) గుట్ట విస్తరించి ఉంది. పో చారం పంచాయితీలో సర్వే నెంబర్ 99లో 69 ఏకరాలు నూన్సవత్ ధారసింగ్, సర్వే నెంబర్ 57, 58లో 110 ఏకరాలు పోచారం లేబర్ సోసైటి 55 ఎకరాలు, మరో 55 ఎకరాలు లక్ష్మి మైనింగ్ సర్వే నెంబర్ 58లో 102 ఎకరాలు పాల్తియా మేనిల పేరు మిద ఉన్నాయి.శేరిపురం పంచాయితీలో 76/1 సర్వే నెంబర్‌లో 302 ఎకరాలు శివరెడ్డి విశ్వభారతి మైనింగ్ పేరు మిద, 76 సర్వే నెంబర్‌లో 301 ఎకరాలు గంగయ్య పేరు మిద ఉన్నాయి. ఇది ఇలా ఉండగా మాజీ సియం వైయస్ఆర్ బావమరిది కడప మాజీ మేయర్ రవీంద్రనాధ్ లీజుకు ఇవ్వగా అంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు గుట్టలో తవ్వ కాలు జరిపారు. గత 70 సంవత్సరాలుగా తెల్ల రాయి గుట్టలో ఖనిజాన్ని తవ్వుతూ అంధ్రపెత్తందార్లు కోట్లలో సంపాదించుకున్నా ఏ ప్రభు త్వాలు పట్టించుకోలేదని, నాటి నుండి నేటి వరకు పరిసర ప్రాం తాల్లో అమాయక గిరిజ నులు, దళితులను కూలీలుగా ఉపయోగించుకోని తవ్వకాలు జరుపుకోని కోట్ల రూపాయలు పోగు చేసుకున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. నగరం, శేరిపురం, అంక న్నగూడెం, పినిరెడ్డిగూడెం, బాలాజీ తండాలకు చెందిన కూలీలకు రోజువారిగా 200–300 రూపా యలు ఇస్తూ తవ్వకాలు జరుపుకోని కోట్ల రూపాయలు సంపాదించుకున్నట్లు ప్రజల నుండి ఆరోప ణలు ఉన్నాయి. ఆటవీశాఖ బైరటిస్ విస్తరించి ఉన్న భూభాగాన్ని రిజర్వు ఫారెస్టుగా పేర్కోంటుండగా వివాదం ఉత్పన్నమై గనుల సమస్య న్యాయస్దానానికి చేరింది.నైజాం ప్రభుత్వ హయంలో మానుకోట ఆటవిశాఖ పరిధిలో భూములన్ని రిజర్వు ఫారెస్టుగా ప్రభుత్వం నాడు (రాజాపత్రం)గెజిట్ జారి చేసింది.రెవెన్యూ శాఖమాత్రం గనులు విస్తరించి ఉన్న భూభాగాన్ని ప్రభుత్వ భూములుగా పేర్కోనగా, దినిని ఆసరాగా చేసుకోని గనుల నిర్వహకులు ప్రభుత్వం నుండి నిక్షేపాల వేలికి తీతకు అనుమతి పోందారు.ఈ క్రమంలో తవ్వకాలు చేపడుతున్న క్రమంలో 6 సంవత్సరాల క్రీతం లీజు రద్దు కోరుతూ ఆటవి శాఖ రాష్ట్ర అత్యన్నత న్యాయస్దానాన్ని ఆశ్రయించడంతో సమస్య అపరిష్కృతమై తవ్వకాలు నిలిచి పోయాయి. తుది తీర్పు వెలువడేంత వరకు సమస్యకు పరిష్కరం లభించగలదు. తెల్లరాయి(బైరటిస్) పరిశ్రమను మండంలో స్దానికంగా ఏర్పాటు చేస్తే మండలంలో ఉన్న నిరు ద్యోగులకు, యువతకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సుమారుగా 10వేలమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.మండలంలో ఉన్న ఏకైక వనరులు బైరటీస్. తెలం గాణ ప్రభుత్వం చొరవ చూపి బైరటీస్ పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. నీళ్ళు, నిధులు, నియమాకాల ల క్ష్యంగా ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రాష్ట్రంలోనైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా మండ లంలో బైరటీస్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తద్వారా పరిసర ప్రాంత గిరిజనుల ప్రజ లతోపాటు మండల ప్రజలు దాదాపు 10వేలమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. తెలంగాణ ప్రభుత్వం గుర్తించి బైరటీస్ పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేయాలి.

పరిశ్రమ స్ధాపనకు ముగ్గురు మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలి



మండలంలో తెల్లరాయి ఖనిజం అధికంగా ఉన్నందున బైరటిస్ పరిశ్రమను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ పరిశ్రమ నిర్మాణంపై నిర్లక్ష్యం వహించడంతో సంపద మొత్తం ఆక్రమంగా దోచుకపోతున్నారు. ఇకనైనా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమను నెలకొల్పేందుకు పాలకులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, స్ధానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టిసారించాలి.

- కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

బైరటీస్ పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాలి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఏన్నికల సందర్భంలో ఇచ్చిన హమీ ప్రకారం ఉపాధి కల్పించేందుకు మండలంలో బైరటిస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి.అక్రమంగా తెల్లరాయి దోచుకపోకుండ పరిశ్రమ నిర్మాణం చేస్తే అనేక మంది యువతకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి లభిస్తుంది.

-శీలశెట్టి రమేష్, మాజీ ఎంపీటీసీ

అభివద్ధి పథంలో...

మరిపెడ వ్యవసాయ సహకార సంఘం

-రూ.4కోట్ల నుంచి రూ.21కోట్ల వరకు పెంపుదల - పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదిగిరిరెడ్డి



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అభివృద్ధిపథంలో ప్రయాణిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్, డీసీసీ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి తెలిపారు. 'నవతెలంగాణ 9వ వార్షికోత్సవం' సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను 2019లో చైర్మన్ పదవి తీసుకునే ముందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అస్తవ్యస్తంగా, అధ్వానంగా ఉందని తెలిపారు. డీసీసీబీ వరంగల్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో మా సొసైటీ అభివృద్ధికి దోహదపడిందన్నారు. 2వేల సభ్యత్వం నుండి 6వేల సభ్యత్వం వరకు అభివృద్ధి చెందిందన్నారు. అడిగిన ప్రతి రైతుకు రుణాలను రీ షెడ్యూలు చేసినట్లు యాదగిరి రెడ్డి పేర్కొన్నారు.


రుణమాఫీ రైతుకు వరం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు రుణమాఫీ రైతులకు వరం లాంటిదని యాదగిరిరెడ్డి అన్నారు. మరిపెడ పీఏసీఎస్ పరిధిలో మొదటి విడత రుణమాఫీలో 786మంది రైతులకు రూ.3కోట్ల91లక్షల60వేల135 రుణమాఫీ చేసినట్లు తెలిపారు. అట్లాగే రెండో విడత రుణమాఫీలో రూ.2కోట్ల61లక్షల46వేల95 సుమారు 331మంది రైతులు లబ్ధి పొందినట్లు వివరించారు. రుణమాఫీ లబ్ధి పొందిన రైతులు సంతోషంలో ఉన్నారని వివరించారు.

రూ: 120లక్షలతో సముదాయాల అభివృద్ధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతమైన మరిపెడ ప్రాథమిక మరిపెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెనుకబడి పోయిందని, రేకుల షెడ్డుతో ఉన్న కార్యాలయం తొలగించి సుమారు 60లక్షల రూపాయలతో రెండంతస్తుల భవనం నిర్మించి పైన డీసీసీ బ్యాంకు, కింద వ్యాపార సముదాయం నిర్మించినట్లు తెలిపారు. దానిద్వారా వచ్చే కిరాయి డబ్బులు సంస్థకు పొదుపుగా ఉంటున్నట్లు తెలిపారు. అంతేగాక గత అనేక నేల నుండి రైతులకు సబ్సిడీ ఎరువులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మరో 60లక్షల రూపాయలతో గోదాం నిర్మించుకోవడం, దాంతోపాటు పిఎసిఎస్ కార్యాలయం నిర్మించుకొని సుందరంగా తీర్చిదిద్ది మరిపెడ ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘాన్ని దినదినాభివృద్ధిలో నడిపిస్తున్నట్లు వివరించారు. రానున్న కాలంలో ప్రభుత్వం రైతు సంక్షేమ కోసం చేస్తున్న కషిని అభినందిస్తూ మరింత మంది రైతులను సంఘం సభ్యులుగా చేర్చుకోవడానికి కషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మా సొసైటీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న జిల్లా అధికారులు, డైరెక్టర్లు, రైతులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

రాతి బండలకు జీవం..



అనువు కాకున్నా... అద్భుత చిత్రాలు...

ఆకట్టుకుంటున్న రాళ్లపై అటవీ జంతువుల చిత్రాలు

లైవ్ పోట్రేట్‌లో అందరి మన్ననలు పొందుతున్న ఎన్ లావణ్య

నవతెలంగాణ-మరిపెడ

రాతి బండలకు సైతం జీవం ఉందా అన్న రీతిలో చూపరులు ఆకర్షిస్తున్నాయి ఆమె పెయింటింగ్స్. అస్సలు ఏ మాత్రం అనువుగా లేని బండలపై జీవం ఉట్టిపడేలా అద్భుతమైన చిత్రాలు వేస్తూ ప్రపంచస్థాయి పెయింటర్స్ మన్ననలు పొందుతోంది తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ లావణ్య. వయస్సు చిన్నదే అయినా ఆమె సంకల్పం పెయింటింగ్ పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత ఆమెను 100లో ఒకరిగా నిలిచేలా చేస్తున్నాయి.

చేతితోతో లైవ్ పోట్రేట్ చిత్రాలు

సాంకేతికత అత్యంత వేగంగా దూసుకుపోతున్న ఈ కాలంలో చేతితో లైవ్ పోట్రేట్ చిత్రాలు వేయటం, అందులోనూ ఎలాంటి మార్కింగ్ లేకుండా నేరుగా పెయింట్ బ్రష్ తోనే చిత్రాలు గీయటం సాధారణ విషయం కాదు. అలాంటిది భువనగిరికి చెందిన 25ఏళ్ల లావణ్య మాత్రం అనుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదంటూ.. నేరుగా లైవ్ పోట్రేట్ చిత్రాలు అది కూడా ఎగుడు దిగుడుగా ఉండే బండలపైన వేస్తూ అందరి ప్రశంసలు పొందుతుంది.



సన్ సిటీ వెంచర్‌లో రాళ్లపై అద్భుత దృశ్యాలు

భువనగిరి ప్రాంతానికి చెందిన లావణ్యకు పెయింటింగ్స్ వేయటం అంటే అత్యంత ఆసక్తి. ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం యాదాద్రి లోని స్వర్ణగిరి ఆలయం, అందులోని పద్మనాభ స్వామి మూర్తిని లైవ్ పోట్రేయిట్ ద్వారా బోర్డుపై దించేసింది. ఆమె వేసిన పెయింటింగ్ ఇన్‌స్టాలో వైరల్ కావటం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ టౌన్ లోని సన్ సిటీ వెంచర్ యజమాని ఆమె చిత్రాలు చూసి తన వెంచర్లో రాళ్లను తీర్చిదిద్దాల్సిందిగా ఆహ్వానించటంతో ఆమె మరిపెడకు హైదరాబాద్ కు చెందిన గురువు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి 41రోజుల క్రితం వచ్చింది. అనంతరం వెంచర్ లోని పెద్ద పెద్ద రాళ్లపై అటవీ జంతువుల చిత్రాలు వేసి చూపరులకు కనువిందు.. ప్రకృతికి ఆహ్లాదాన్ని పంచే విధంగా వేసింది. ఆమె వేసిన చిత్రాల్లో ఏనుగు, పులి, కోతులు, డాల్ఫిన్, సముద్ర తీరం, ఆర్బీ తదితర చిత్రాలు వీక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అదే విధంగా లైవ్ పోట్రేయిట్ ద్వారా మనుషుల ముఖ చిత్రాలు కూడా వేయటం ఆమె ప్రధాన నైపుణ్యం. బండ రాళ్లకు సైతం జీవం ఉట్టిపడేలా చేసిన ఆమె ప్రతిభను చూసిన ప్రతి ఒక్కరు ఆమెకు హాట్సాఫ్ చెబుతున్నారు.

యువత తలచుకుంటే ఏదైనా సాధించొచ్చు



సమాజాన్ని ప్రభావితం చెయ్యడానికి చిత్రకళను ఎంచుకున్న. నా వంతుగా భారతదేశ సంస్కృతీ,సాంప్రదయాలను ఆర్ట్ రూపంలో ప్రపంచానికి ఎక్సపోజ్ చెయ్యడమే లక్ష్యంగా పెట్టుకున్నా. సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకొని పెయింటింగ్స్ వెయ్యాలని నిర్ణయించుకున్నాను. ఇంకా యూత్ కొత్తగా ఆలోచించే విధంగా ఇన్‌స్పైర్ చేయడానికి ప్రొత్సహించ తలుచుకుంటే వాళ్లకు నచ్చినట్టు కొత్తగా ఏదైనా యువత చేయొచ్చని నా ద్వారా నేను ఒక ఉదాహరణ అవ్వాలి అనుకుంటున్నా. ఇంకా నా ఆర్ట్‌తో వాళ్ళన్ని ప్రోత్సహించడమే నా ధ్యేయం.

-ఎన్ లావణ్య, పెయింటర్, భువనగిరి

కొత్త రెవెన్యూ చట్టంపై

ప్రజలు అభిప్రాయాలు తెలపాలి

మరిపెడ తహసీల్దార్ డి సైదులు




నవతెలంగాణ- మరిపెడ

భూ హక్కుల సంబంధించిన సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం తీసుకురానుందని, దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే మీ అభిప్రాయాలను వెబ్సైట్ ద్వారా తెలపాలని మరిపెడ మండల తహసీల్దార్ డి సైదులు రైతులు, ప్రజలను కోరారు. 'నవతెలంగాణ' తెలుగు దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం తీసుకొస్తున్న సందర్భంలో ఆ శాఖకు సంబంధించిన గౌరవ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ శాసనసభలో "ముసాయిదా"ను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఇది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్(టిఎస్ బిల్లు-2024) ముసాయిదాను భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి(సిసిఎల్‌ఏ) వెబ్ సైట్‌ను అందరికీ అందు బాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు, ప్రజలు దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభిప్రా యాలను తగు సూచనలు, సలహాలు తెలపాలని కోరారు. దీనివల్ల రైతులు, ప్రజల ప్రయోజనాల కొరకు సలహాలు సూచనలను ప్రభుత్వం చట్టం పరిధిలోకి తీసుకురానుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 2 నుంచి 23 వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రభుత్వానికి తెలియజేసేందుకు వీలు కల్పించారని, ప్రజలు ఈమెయిల్ ror2024-rev@telanganna.gov.inలో సలహా లు సూచనలుచేయాలని అన్నారు. లేదా పోస్టు ద్వారా సీసీఎల్ఏ కార్యాలయానికి పంపించవచ్చు అన్నారు. ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి స్టేషన్‌రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, అబిడ్స్ హైదరాబాద్-500001కు లెటర్ ద్వారా పంపించి మీ అభిప్రాయాలను ప్రభు త్వంతో పంచుకోవాలని రైతులను, ప్రజలను తహసీల్దార్ డి సైదులు కోరారు.

ఆరోగ్యంతోనే సంతోషమైన జీవితం

మరిపెడ పీహెచ్‌సీ డాక్టరగుగులోత్ రవినాయక్



నవతెలంగాణ- మరిపెడ

ఆరోగ్యంతోనే సంతోషమైన జీవితం లభిస్తుందని, ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి గుగులోత్ రవినాయక్ సూచించారు. అధిక జ్వరం, ద ద్దుర్లు, తలనొప్పి, కండరాలు అండ్ కీళ్ల నొప్పు లు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం షాక్‌కు దారితీస్తాయని, అనంతరం ప్రాణాంతకమవుతుందని అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికో త్సవం సందర్భంగా మండల ప్రజలకు అవగా హన కోసం కొన్ని ఆరోగ్య సూత్రాలు వివరించారు. డెంగ్యూ దోమల ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. తీవ్రమైన కడుపు నొప్పి, తరచుగా వాంతులు, చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం, మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం, శ్వాస ఆడకపోవడం, అలసట తదితర లక్ష ణాలుంటే డెంగ్యూ అని భావించి వైద్యులను సం ప్రదించాలని అన్నారు. ఇంటి లోపల దోమ తెరలను ఉపయోగించాలని, బయట ఉన్నప్పుడు, పొడవాటి చేతుల చొక్కా, పొడవాటి ప్యాంటు, సాక్స్ ధరించాలని అన్నారు. ప్రధానంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

అందరికి నవతెలంగాణ 9వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు



అను దినం జన స్వరం నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు అనుదినం ప్రజల జన స్వరంగా నిలుస్తూ వాస్తవ కథనాలు రాస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవం శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను.

గార్ల : ఎంపీడీఓ మంగమ్మ

కార్మిక, కర్షకుల పక్షపాతి 'నవతెలంగాణ'



కార్మిక,కర్షకు పక్ష పాతి నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు కార్మికులు, కర్షకులకు అనునిత్యం అండగా ఉంటూ ఎన్నో అవాంతరాలను అధిగమించి పత్రిక విలువలను కాపాడుతూ అన్ని కథనాలను పాఠకులకు అందిస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

గార్ల -ఎస్సై జీనత్ కుమార్


ప్రజలకు అండగా 'నవతెలంగాణ'



రాజకీయాలు పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక మాత్రమే. ఈరోజుల్లో ఒక్కొక్క పత్రిక ఒక్కో పార్టీకి కొమ్ము కాసే విధంగా పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు కొమ్ముకాసే విధంగా కాకుండా ప్రజల సమస్యలను వారిని చైతన్యం చేసే విధంగా నవతెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.


- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తండా చిన్న రాములు













నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 15, 2024 www.navatelangana.com

సిబ్బంది కొనసాగింపుపై హర్షం

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీలో పని చేస్తున్న 26మంది నాల్గో తరగతి ఉద్యోగులు, సిబ్బందిని పరకాల మున్సిపాలిటీకి డిప్యూటేషన్‌పై పంపడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు కమిషనర్‌కు కలిసి వారి గోడును వెళ్లబోసుకోగా స్పందించిన కమిషనర్ మున్సిపాలిటీలోనే కొనసాగేలా నియామకం చేయడంతో కమిషనర్, డిప్యూటీ కమిషనర్లకు ఉద్యోగులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బొట్ల బిక్షపతి, మున్సి పల్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏల్పుల ధర్మరా జు, వేల్పుల సారంగపాణి, జెఏసి వర్కింగ్ ప్రెసిడెం ట్ రాజారపు భాస్కర్, మోరే రమేష్, రఘు, మూర్తిరాజు, బొక్క ఏలియా తదితరులు పాల్గొన్నారు.

గుంతల మయంగా రోడ్డు

ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య వైఖరి

శ్రమదానం చేసిన జీపీ సిబ్బంది

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డుపై గుంతలు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై వడ్లకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సునీల్ ఆర్అండ్‌బీ ఏఈ దష్టికి సమస్యను పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని స్థానిక ప్రజలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు నిద్ర మత్తును వీడి వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరినప్పటికి ఫలితం మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వడ్లకొండ గ్రామపంచాయతీ సిబ్బంది ఆర్అండ్‌బీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను సోమవారం పూడ్చివేత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు జీపీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు.మండలంలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం సీడీఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పలు అభివద్ధి పనులకు సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, సీనియర్ నాయకులు లింగంపల్లి కుమార్ రావు,నాయకులు మట్టపెల్లి వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ దాసు, గడ్డం కుమార్, వంగాల వెంకన్న,శాంతికష్ణ, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ రాజు,మాజీ ఎంపీటీసీ దామెర సదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు నిఖిల పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు పండుగ

నవతెలంగాణ-మంగపేట

శ్రావణమాసపు బోనాల పండుగను మండల కేంద్రంలోని స్థానిక ప్రజలు బుధవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గంపోని గూడెం మంగపేట పొదుమూరు కాలనీలకు చెందిన జానపదులు గ్రామదేవతలకు బోనం వండి నెత్తిన పెట్టుకొని మేళ తాళాలతో పోతురాజుల ఆటలతో భారీ ఊరేగింపుగా పోచమ్మ దేవాలయాలకు వెళ్లి బోనాలను సమర్పించారు. అనంతరం బొడ్రాయి వద్దకు చేరుకొని గోదావరి జలాలతో అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు.

గోవిందరావుపేట :శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను మండల వ్యాప్తంగా బుధవారం మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలు చీరలు, పలు వస్త్రాలను తల్లికి అలంకరించారు.

వాడ బలిజలను బీసీఏలుగా గుర్తించాలి

నవతెలంగాణ-మంగపేట

చేపల వేట ప్రధాన వత్తిగా చేసుకొని జీవిస్తున్న వాడ బలిజలను బీసీ ఏ కులస్తులుగా గుర్తించి వారికి బీసీఏ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ వాడ బలిజ కులస్తులు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డ్రా దామోదర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఖైరి వీరస్వామికి బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ గతంలో వాడబలిజలు బెస్త కులస్తులుగా గుర్తించబడి బీసీఏ సర్టిఫికెట్లు కూడా తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం నాయకులు రాంప్రసాద్, తోట తిరుపతి, బొల్లె రాములు, హనుమంతు, బొల్లె శ్రీనివాస్, బద్ది రఘుబాబు, పాపారావు. గగ్గురి మహేష్, ఎర్రావుల రమేష్, గౌరయ్య, రాజేష్, శ్రావణ్, భాను, రఘు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ అభివృద్ధి కోసం కృషి

నవ తెలంగాణ-గోవిందరావుపేట

ఎస్‌టీయూ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మండల నూతన అధ్యక్షుడు బానోతు విజయ్ అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో ఎస్టియు మండల శాఖ అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎస్‌టీయు మండల నూతన అధ్యక్షునిగా బానోతు విజయ్ ప్రధాన కార్యదర్శిగా కోరగట్ల రామ్మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు శిరువ సతీష్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పారిశుధ్యంకోసం నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం క్రిష్ణయ్య, తాడ్వాయి మండల బాధ్యులు కందిక రాజు, జన్ను శ్యామ్సన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సతీష్ కోడూరు సమ్మయ్య, హేమలత, రాజు, ఆదిలక్ష్మి, రవీందర్, కిషోర్ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు

ఎస్సై సతీష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట శివారు అప్పన్నకుంట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించే ప్రయత్నం చేస్తుండగా, ఒక జేసీబీ, రెండు ట్రాక్టర్లను, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. వారిని తహశీల్దార్ ముందు ప్రవేశపెట్టగా, తహశీల్దార్ లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశారు. ఇకపై అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాస్థాయి క్రీడల్లో పాలకుర్తి ఉద్యోగుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో పాలకుర్తి మండల ఉద్యోగులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచారని ఎంపీడీవో రాములు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనగామలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో పాలకుర్తి మండలానికి చెందిన ఉద్యోగులు కబడ్డీలో మొదటి బహుమతి సాధించారని, వాలీబాల్‌లో రెండో బహుమతి సాధించి తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులందరికీ కతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, పీఈటీలు శ్రీనివాస్, సోమల్లు తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్సైకి స్వేరోస్ నాయకులు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరికి నూతనంగా వచ్చిన ఎస్సై బోగం ప్రవీణ్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ, స్వేరోస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఆర్‌సి పర్వతగిరి ఇన్చార్జి గారే జయరాజ్, స్వేరోస్ నాయకులు భూక్య ప్రవీణ్, బానోత్ రమేష్, ఎద్దు రాహుల్, మాజీ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దబ్బేట యాలాద్రి, ముంజాల కుంటతండా మాజీ ఉపసర్పంచ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతోఉన్నత శిఖరాలకు ఎదగాలి

నవతెలంగాణ-పాలకుర్తి

దాతల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులు విద్యలో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెన్నూరు గ్రామానికి చెందిన పుష్కురి రాము అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు రాము షఉ, టై, బెల్టులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్యోతిశ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాము మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు సేవ చేయాలన్న లక్ష్యంతో విద్యార్థిని, విద్యార్థులకు షఉ,టైం, బెల్టులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. దాతలకు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, షాహే సుల్తానా, మనోహర్ పాల్గొన్నారు.

సార్.. వెళ్లొద్దంటూ కన్నీళ్లు పెట్టుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను విద్యార్థినిల తల్లిదండ్రులతో పాటు విద్యార్థినిలు సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా విద్యార్థినిలు ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి సార్ మీరు పోవద్దు.. మాతోనే ఉండాలి.. మీరే మాకు పాఠాలు చెప్పాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. 350మంది విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 20మంది ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. వీరిలో కె రూప్‌సింగ్, ఎల్ పద్మ, జి రామ్ చందర్, పి పాపారావు, పి చంద్రకళ అనే ఐదుగురు ఉపాధ్యాయురాలు బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్తున్నారు. దీంతో విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకోవడంతో వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు మిగతా ఉపాధ్యాయులు విద్యార్థులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు సన్మానించారు.

సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



స్థానిక సమస్యల పరిష్కారానికి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నేటి నుండి సమరశీల పోరాటాలు చేస్తున్నట్లు సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు.. ఖిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశానికి రత్నమాల హాజరై మాట్లాడారు. ఏరియా పరిధిలో ఉన్న అన్ని కార్పొరేషన్ డివిజన్లలో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, సొంత ఇంటి జాగా ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు రుణ సదుపాయం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్లతో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని ఆవేదన వ్యక్తం చేవారు. గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి హామీల అమలులో నిర్లక్ష్యం వహించిందని. ఇప్పుడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకుని పరిష్కరించేలా కషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏరియా కమిటీ సభ్యులు సుతారి సారంగపాణి, వలదాసు దుర్గయ్య, ఎల్లయ్య, ఆవుల ఉదయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కోరారు. పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు గండి గిరిగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ఇచ్చే కాటమయ్య రక్షణ కవచాలు వత్తి చేసుకునే ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన, శాశ్వత వికలాంగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా 5నుంచి 10లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇచ్చే పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. తొలి బహుజన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిలోగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటుతో పాటు ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. వరంగల్ జిల్లాలో మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ, గ్రామాన ఈ నెల 18నుంచి 25వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు నర్సంపేట పట్టణంలోని పాపన్న విగ్రహం వద్ద ఈ నెల 25న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి నిర్వహిస్తున్నామన్నారు. పాపన్నగౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాజకీయాల్లోకి రావాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ గౌరవ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఓ ఎస్ డీ మహేష్ గీతే బాబా సాహెబ్..
మండల స్థాయి వాలీబాల్ క్రీడలు ప్రారంభం..
విజేతలకు బహుమతులు ప్రధానం..

నవతెలంగాణ-తాడ్వాయి



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఓఎస్డీ మహేష్ గీతే బాబా సాహెబ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వాలీబాల్ క్రీడా పోటీలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వాలీబాల్ క్రీడలను ఓ ఎస్ డి మహేష్ గీతే బాబాసాహెబ్, డిఎస్పి రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. డ్రగ్ నిర్మూలన వాల్ పోస్టర్‌ను యువతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, ఇందుకు కారణం అవుతున్న గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తుపదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు.క్రీడలతో మానసిక శారీరక దఢత్వం ఉంటుందన్నారు. కాగా మండల వ్యాప్తంగా 14జట్లు పోటీపడి పాల్గొన్నాయి. అందులో మొదటి బహుమతి పంబాపూర్, ద్వితీయ బహుమతి పడిగాపూర్‌కు అందించారు. గెలుపొందిన విజేతలకు మొమెంటుతో పాటు బహుమతులు ప్రధానం చేశారు. అయితే గెలుపోటములను పక్కన పెడితే క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా, వారిని సపోర్టు చేస్తూ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్స్ పూజారి రమేష్, జాజ సాంబయ్య, నరేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో నీటి సమస్యను పరిష్కరించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ జనగామ



స్థానిక చంపకల్స్‌లోని ఎంసీఏ ఆసుపత్రిలో నీటి సమస్యను పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా కమిటీ బందం చంపకిల్స్ ఎం సి హెచ్ హాస్పిటల్ లో సమస్యలపై వార్డులలో బుధవారం సర్వే నిర్వహించారు. ప్రసూతి వార్డు, పిల్లల వార్డులో పేషెంట్ల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీరు సమస్య ఎక్కువగా ఉందని మూడు రోజుల క్రితం అయితే నైట్ 7గంటల వరకే నీళ్లు వచ్చేవని, నైట్ అంతా నీళ్ల రాక వాష్‌రూమ్స్‌లో దుర్వాసన దోమలు రావటం శుభ్రం లేకపోవడంతో ప్రసవంతో ఉన్న మహిళలు ప్రసవం అయిన మహిళలు, అటెండర్లు ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఈ సందర్భంగా ఇర్రి అహల్య మాట్లాడుతూ ఆస్పత్రిలో కోతులు బాత్రూం విండోస్, వెంటిలేటర్ల ద్వారా వార్డులోకి వచ్చి పేషెంట్లను కూడా భయపెడుతూ ఏవీ దొరుకుతే అవి ఎత్తుకొని వెళుతున్నాయి అంటూ తెలిపారు. వార్డులలో పేషెంట్లకు రక్షణ లేకుండా ఉన్నాయి అని అన్నారు. కోతులు వచ్చి చెత్త కుండీలు పడేసి అపరిశుభ్రంగా చేయడంతో బాత్రూమ్స్ అపరిశుభ్రంగా మారాయన్నారు. వెంటనే ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించి నీటి కొరతను తీర్చాలని అహల్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు చింతల శ్రీలత టౌన్ కమిటీ సభ్యులు ఎండి గౌస్య సంపత్ విజయ ఎండి నాజియా పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో పనితీరు అధ్వానం

తనిఖీల్లో బిత్తర బోయిన తహసీల్దార్

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టల్లో పనితీరు అధ్వాన్నంగా ఉందని స్థానిక తహసిల్దర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లో పాటు అన్ని హాస్టలను ఆకస్మిక తనిఖీ చేసి వాటి పనితీరును చూసి బిత్తర పోయారు. బీసీ ఎస్సీ హాస్టల్లో వార్డెన్ అందుబాటులో లేరని బీసీ హాస్టల్ లో మరుగుదొడ్లకు డోర్లు లేవని అపరిశుభ్రంగా ఉందని ఎస్సీ హాస్టల్లో టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు.

వార్డెన్ల నిర్లక్ష్యాన్నిఉన్నత దష్టి తీసుకెళ్తా

సాంఘిక సంక్షేమ హాస్టల్లో పని చేస్తున్న వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని తన దష్టికి వచ్చిందని, వీరి పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి ఉన్నతాధికారుల దష్టి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందివ్వడం లేదని, హాస్టల్లో పనితీరు చూస్తే అర్థమైందని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

సేఫ్టీ పరికరంతో గీత కార్మికులకు శిక్షణ

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో 33మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నర్సంపేటలోని సర్వాపురం, ద్వారకపేట గౌడ కమ్యూనిటీహాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన 33మంది కల్లుగీత కార్మికులకు భద్రత కిట్లయినా కాటమయ్య రక్షాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ మురళీధర్, అసిస్టెంట్ బీసీ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శంకరయ్య, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ నరేష్‌రెడ్డి, ట్రైనర్ ట్రైనర్ తాళ్లపల్లి నరసయ్య, విష్ణు, రాకేష్, గౌడ సంఘం నాయకులు శీలం వీరన్నగౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనర్లు కల్లు గీత కార్మికుల కు రక్షక కవచం వాడే విధానాన్ని గురించి తెలిపారు. ఆ కవచంతో తాడి చెట్టు ఎక్కే విధానాన్ని ప్రయోగత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మరియు అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ రక్షక కవచాలను ప్రభుత్వం దశలవారీగా పంపిణీ చేస్తుందని ఈ రక్షకవచం వల్ల కల్లుగీత కార్మికులకు ఎటువంటి ప్రాణాపాయం ఉండదన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు అధైర్య పడొద్దని ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరైన లక్ష్మణరావు మండలంలోని బోర్ నరసాపురం కమలాపురం కొత్తపేట రమణక్కపేట పాలాయిగూడెం వాడగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు రెండులక్షల34వేల రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఇన్నాళ్లకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి చెక్కులు అందించగలిగామని అన్నారు. అనంతరం మండలంలోని రాజుపేట గ్రామానికి వెళ్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వణుకూరి ప్రవీణ్‌కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణరావు, జిల్లా నాయకులు కాకులమర్రి లక్ష్మణరావు, కుర్బాన్‌అలీ, రాజేందర్. కర్రి శ్యాంబాబు పాల్గొన్నారు.

ఏటూరునాగారం (ఐటీడీఏ) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహా రావు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అధ్యక్షతన 11మంది లబ్ధిదారులకు రూ.3.21 లక్షల చెక్కలను అందజేశారు. అనంతరం లక్ష్మీనర్సింహరావు మాట్లాడుతూ వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా కృషి చేశామన్నారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కార్యకర్తలు, నాయకులు అధైర్య పడొద్దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు ఖాజాపాషా, మల్లారెడ్డి, మహేష్, రాంనర్సయ్య, రామ్మూర్తి, పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో హక్కుల్ని సాధించుకోవాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీతా కార్మికుల హక్కుల్ని సాధించుకుందామని జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ప్రాంగణంలో కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు గణగోని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2న బొలగాని పుల్లయ్య 36వ వర్ధంతి నుంచి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతీ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం భూమి కొనుగోలు పథకంలో 439 సొసైటీలకు 5ఎకరాల చొప్పున భూములు ఇచ్చారని, జీఓ 560 ప్రకారం ప్రభుత్వ స్థలం ఉన్నచోట కొన్ని సొసైటీలకు పట్టాలిచ్చారని గుర్తు చేశారు. ఆ స్థలాలన్నిటిని, ఆధీనంలోకి తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. గ్రామాల్లో స్థలాలున్న చోట 5ఎకరాల చొప్పున సొసైటీకి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ పేరిట తాటి, ఈత చెట్లను ధ్వంసం చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, మహేందర్, మాచర్ల ప్రవీణ్, సమ్మయ్య, రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ మోడం విజయభాస్కర్, తాళ్లపల్లి బొందయ్య, రంగు రవి, పొన్నం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'ఎర్రబెల్లి' పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్ తల్లి సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయనతో పాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాజగోపాల్

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి రాజగోపాల్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్‌నాయక్ సస్పెండ్ కావడంతో అతని స్థానంలో రాజగోపాల్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈయన గతంలో పాత ఖమ్మం జిల్లా కొత్తగూడెం,చర్ల, బయ్యారం, ఇల్లందు తదితర ప్రాంతాల్లో పని చేశారు. దుగ్గొండి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఆటో యూనియన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గాదరి వెంకటేష్‌కు ఇటీవలే పితవియోగం జరగడంతో బుధవారం పాలకుర్తి జనగామ అడ్డా శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షులు బక్క నాగేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కుటుంబంలో ఇలాంటి సమస్య ఎదురైన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలు నాయక్, కోశాధికారి మామిండ్ల కర్ణాకర్, ఆటో డ్రైవర్లు గోనె కిరణ్, బీరెల్లి లక్ష్మయ్య, బిక్షపతి, అనుముల ఆంజనేయులు జలంధర్, యాకయ్య పాల్గొన్నారు.

మంద కృష్ణను కలిసిన ఉపేందర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఢిల్లీ నుండి వీరుడిలా విజయాన్ని మోసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ విజయ సారధి, మహాజన నేత మంద కృష్ణ మాదిగను ఆయన స్వగహంలో బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ యువమోర్చ నియోజకవర్గ కన్వీనర్‌గా సురేష్

నవతెలంగాణ-పర్వతగిరి

బీజేపీ యువ మోర్చ వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్‌గా కల్లెయాల గ్రామానికి చెందిన చెంగల సురేష్‌ను బుధవారం నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భరత్ తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఓబీసీ నాయకులు జడ సతీష్, బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి, మాజీ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రావణ్, జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటా

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

ఇటీవల మరణించిన జర్నలిస్టు గొట్టేముక్కల యుగేందర్ రెడ్డి, ఆయన కుమార్తె ఆద్యరెడ్డి చిత్రపటానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి మరణం తనను చాలా బాధించిందన్నారు. యోగిరెడ్డి, ఆద్యరెడ్డిల ఆత్మలకు శాంతి చేకూరాలంటూ జర్నలిస్టులతో కలసి రెండునిమిషాలు మౌనం పాటించారు. యోగి కుటుంబ సభ్యులకు తాను అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారంసదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్, బోడిగె శ్రీను, దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు హరీష్, అంజి, శ్రీకాంత్, దిలీప్, ఎండీ.నయీం, రాజు, వేణుగోపాల్, సంజీవయ్య యూనియన్ నేతలు గాడిపెల్లి మధు, బీఆర్.లెనిన్, గడ్డం కేశవమూర్తి, తోట సుధాకర్, సోమనర్సయ్య, రాజేంద్రప్రసాద్, అంతడుపుల శ్రీనివాస్, జన్నుస్వామి, చినబాబు, మోయిన్, సునీల్, రామరాజు, రమేశ్, మున్నా, శ్రీధర్, యుగంధర్, కార్పొరేటర్ తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు

పశువుల మేపుతున్న వ్యక్తిపై అకారణంగా అసభ్యంగా దూషిస్తూ దాడిచేసి ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎ.సురేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మణ్ అనే వ్యక్తి తన వ్యవసాయ పొలం వద్ద పశువులను మేపుతున్న క్రమం లో బచ్చు సదానందం అనే వ్యక్తి అక్కడకు వచ్చి లక్ష్మణ్‌ను అకారణంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ కర్రతో దాడిచేసి పరిచాడు. బాధితుడు లక్ష్మణ్ చేసిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా ఇరువురికీ వ్యవసాయ భూమి హద్దుల విషయంలో గతంలో గొడవ జరిగినట్లు తెలిసింది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమలాపూర్



మండల కేంద్రానికి చెందిన మౌటం రాజేష్ ఇటీవల చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడిన నిరుపేద రాజేష్ కుటుంబానికి ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ మతుని కుటుంబానికి రూ.7 వేలలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అధ్యక్షులు బాలసాని చిన్న కుమారస్వామి, ప్రగతి వ్యవస్థాపక అధ్యక్షులు పబ్బు సతీష్, గౌరవ అధ్యక్షులు బాలసాని దేవేందర్, ఉపాధ్యాక్షులు తోడేటి సుందర్, సభ్యులు రాజు, నాగరాజు, కుమారస్వామి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఎల్కతుర్తి సీఐగా పులి రమేష్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి సిఐగా పులి రమేష్ బుధవారం పదవి బాధ్యతలు బుధవారం చేపట్టారు. ఆయనకు ఎస్ఐ గోదారి రాజకుమార్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబా, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలతో మమేకమవుతూనే నేరస్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బత్తిని చిన్న తిరుపతి బుధవారం టై, బెల్టులు, బ్యాడ్జిలను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసమే టై, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తిరుపతిని అభినందించారు. తిరుపతిని స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల అభివద్ధికి సహకరించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కేడిసిసి బ్యాంకు ఎల్కతుర్తి బ్రాంచ్ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కులను ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులకు, (నామినీ) కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ , జనరల్ మేనేజర్ రియాజ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ లు అందజేశారు. మండల కేంద్రంలోని ఎల్కతుర్తి బ్రాంచ్ లో ఖాతాదారు పానుగంటి తిరుపతి రెడ్డి ,గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించినారు. వారి పేరును బ్యాంకులో బీమా చేయించినందున బీమా మొత్తం రూ.2 లక్షలు వారి కుటుంబ సభ్యులు పానుగంటి రమకు అందజేశారు.

రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమ తమ లక్ష్యం అని ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజనలో పథకంలో భాగంగా బీమా చేసుకోవాలని సూచించారు. కేవలం రూ.456లు చెల్లించి బీమా సౌకర్యం పొందగలరని చెప్పారు. అందులో భాగంగానే మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించడం జరిగిందన్నారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఖాతాదారుల అందరూ ఇన్సూరెన్స్ స్కీమ్ లో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ స్రవంతి, ఫీల్డ్ ఆఫీసర్ మోడెం ప్రవీణ్, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రస్తుత కాలంలో పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏక్ పేడ్ మా కే నామ్ కొరకు ఇచ్చిన స్ఫూర్తితో నిట్ వరంగల్ నందు విద్యార్థులతో బుధవారం ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించి అవగాహన ర్యాలీ చేశారు, ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ అటవీశాఖ సహకారంతో క్యాంపస్‌లో 2003 నాటి, పర్యావరణాన్ని పరిరక్షిస్తామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్ ఉన్నత భారత్ అభ్యాస చైర్పర్సన్ ప్రొఫెసర్ ఎం హీరాలాల్, విద్యార్థి సంక్షేమ శాఖ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసచార్య, లైఫ్ మిషన్ సభ్యులు ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ శంకర్, ప్రొఫెసర్ జ్యూ దాస్, అజీమ్, రవికుమార్, కిషోర్ కుమార్, ప్రకాష్, రంగిలాల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ-దామెర



వన మహోత్సవంలో భాగంగా గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడా లని నాటిన మొక్కలను సంరక్షించాలని దామెర ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారము మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లోని ప్రజల అవసరాలను గుర్తించి పనులను చేపట్టాలని ఆయన అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీలో జెండాని ఎగురవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ ఈ భాను కుమార్, ఏఈ పంచాయతీరాజ్ సమ్మిరెడ్డి, ఎంపీ ఓ రంగాచారి, ఏపీవో శారద, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో మానవ రహిత సబ్‌స్టేషన్లు ప్రారంభం

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

టీఎస్ఎన్‌పీడీసీఎల్‌లో పూర్తిసాంకేతికతను ఉపయోగిస్తూ మానవ రహిత సబ్‌స్టేషన్‌లను ఒకటి హనుమకొండలోని నక్కలగుట్ట సబ్ స్టేషన్, రెండు వరంగల్‌లోని ఏజే మిల్స్ సబ్ స్టేషన్‌లను ప్రారంభించినట్లు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్లు నేటి నుండి మానవరహిత సేవలు అందిస్తాయని తెలిపారు.సెప్టెంబర్ 30 వరకు హన్మకొండ, వరంగల్ లో దాదాపు 20 సబ్‌స్టేషన్‌లను మానవ రహిత సబ్‌స్టేషన్ లుగా మార్చేందుకు ప్రణాళికా రూపొంది పూర్తిగా టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నామని, సబ్‌స్టేషన్‌కి సంబంధించిన ప్రతి సమాచారం కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న స్కాడాసూపర్‌వైసరీ కంట్రోల్ అండ్ డేటా యాక క్విసిషన్ సెంటర్‌కు వస్తుందని, స్కాడా సెంటర్‌లో ఉన్న టెక్నికల్ టీం దీనిని పర్యవేక్షిస్తుంటారని పేర్కొన్నారు.

ఎటువంటి ట్రిప్పింగ్ జరిగిన వెంటనే అలారం సమాచారం అందుతుందని వెంటనే టీం సభ్యులు అప్రమత్తమై ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకొని ఆన్ చేస్తారు . దీని వలన ట్రిప్పింగ్ సమయం చాల తగ్గుతుందని వినియోగదారులకు అంతరాయాల సమయం తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడు తుందని వివరించారు . ఈ సబ్ స్టేషన్ ల వలన మానవ తప్పిదాలను చాల వరకు నియంత్రించవచ్చు అని , భద్రత కూడా పెరుగుతుందన్నారు. రియల్ టైమ్ మానిటరింగ్ వలన ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారం అందుతుందని , ఏమైనా లోపాలు ఉన్న యెడల సరిద్దుకొనే సౌలభ్యం ఇందులో ఉంటుందని పేర్కొన్నారు . ఒక వేళ బ్రేక్‌డౌన్ అయినా వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌కు సమాచారం స్కాడా సెంటర్ నుండి అందుతుందని వెంటనే తన తోటి సిబ్బందితో వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టడం వలన సమయం చాల ఆదా అవుతుందని తద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు యుద్ధప్రాతిపదికన అందించడానికి వీలవుతుందని చెప్పారు . పూర్తిగా సిసి కెమెరాల ద్వారా కూడా చూసుకొనే వ్యవస్థ ఇందులో ఉందని సంబంధిత డివిజన్ అధికారుల పర్యవేక్షణ కూడా ఉంటుందని అన్నారు . ఇందు లో పనిచేసే సిబ్బందిని మరింత ప్రభావవంతంగా అన్ని సేవలలో ఉపయోగించుకుటామని తద్వారా సేవలు మెరుగు పడుతాయని తెలిపారు . రోజు రోజు కి మారుతున్నా కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడానికి , అంతరాయాలను కనిష్ట స్థాయికి తీసుకురావడానికి కషి చేస్తున్నామని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ పేర్కొన్నారు .

ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ



ప్రభుత్వ నిబంధనలకు పాటించకుండా ఒకే గుర్తింపుతో బ్రాంచ్‌లను నడిపిస్తున్న ఆల్‌ఫోర్స్ ప్రైవేటు జూనియర్ కాలేజ్‌పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఆల్‌ఫోర్స్ జూనియర్ కాలేజీపై వేసవి నుంచి ఫిర్యాదు చేస్తున్నా డిఐఈఓ పట్టించుకోకుండా వారికి వత్తాసుపలికే విధంగా వ్యవహరిస్తున్నారని అందుకే రెచ్చిపోతున్నారన్నారు. వేసవిలో తరగతులు నిర్వహిస్తుంటే కనీసం పర్యవేక్షణ చేయలేదని, ప్రస్తుతం దాని గుర్తింపు భీమారం బొడ్రాయి దగ్గర అయితే అక్కడ కనీసం కాలేజి బోర్డు కూడా లేదని, మరొకచోట తరగతులు నిర్వహిస్తున్నారు, ఎలాంటి గుర్తింపు లేకుండానే కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలో అకాడ మీ పేరుతో ఇంటర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం నుంచి కో-ఎడ్యుకేషన్ కోసం అనుమతి తీసుకొని విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా తరగతులు నిర్వహించడం, హాస్టల్స్‌కు అనుమతులు లేకున్నా హాస్టల్స్ నడిపించడం, స్టడీ మెటీరియల్ కాలేజీలోనే అమ్ముతూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు.

విద్యపేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న, ప్రభుత్వం మాత్రమే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యను వ్యాపారం చేస్తూ ప్రభుత్వ అనుమతి ఉంది మరోచోట తరగతులు నిర్వహిస్తున్న ఆల్ ఫోర్స్ కాలేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్య ప్రపంచంలో అంత్యంత విలువైనది : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ ధనవంతులైనా చదువుకున్న జ్ఞానీ ముందు చిన్నవారే, చదువుతో అన్నిరంగాల్లో రాణిచాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమ కొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీ బాసీత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పింగిలి రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చదువుపై శ్రద్ధ వహించాలని, ప్రధానంగా 10వ తరగతి అనంతరం విద్యా ర్థి జీవితం మలుపుకు కీలకంగా ఉండే తరుణమని విద్యార్థుల భవిష్యత్‌పై తల్లితండ్రులు కన్నా ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఉంటుందన్నారు. జీవితంలో ఎన్నిఅవాంతరాలు ఎదురైనా చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటుగా దాతలరూపంలో కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమై న విషయమన్నారు. గతంలో కూడా పాఠశాల అభివద్ధి కొరకు క్రెడాయి అసోసియేషన్ వారు పలు నిర్మాణాలు చేపట్టడంపట్ల ఎమ్మెల్యే అభినందించారు. మౌళిక వసతులు, అభివృద్ధికి కావాల్సిన నిధులు కల్పిస్తానని, తక్షణ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.3 లక్షలు నిధులు మాజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహాల స్థితిగతులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ అమలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక శ్రద్ధ చూపించాలని, గ్రామాలలో పట్టణాలలో చెత్త ఎక్కడ పేరుకు పోకుండా చూడాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరకాలలో 100 టైఫాయిడ్ కేసులు, 70 కేసులు కమలాపురంలో నమోదయ్యాశ్రీతీ అన్ని ప్రాంతాల్లో జ్వరంతో బాధ పడుతున్న వారికి తమ దగ్గర్లో ఉన్న పీహెచ్‌సీలల్లో ర్యాపిడ్ టెస్టు లు ఎప్పటికప్పుడు చేయిస్తున్నాం. ఈ నెలలో మొత్తం గా 2200 ఓ.పిలు నమోదయ్యాయి, అందుల్లో 650 కేసులు సాధారణ జ్వరం గా నమోదు అయ్యాయి వీరందరూ పారాసెటమాల్ మందుల ద్వారా త్వరలోనే కోలుకున్నారు. ప్రతి హాస్పిటల్ లో అందించే సేవలు బెడ్ చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించే విదంగా ప్రదర్శించాలని ఇంచార్జ్ డిఎమ్ హెచ్ఓ డా .కే.లలితా దేవి తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, గ్రేటర్ మునిసిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కమలాపూర్



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరో గ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్నివార్డులు తిరుగుతూ పేషెంట్లను, మరుగుదొడ్లను పరిశీలించి ఆసుపత్రిలోని మందులు, సి బ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆసుపత్రిని తని ఖీ చేయడం జరిగిందని వాతావరణ మార్పుల, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలకు సంబంధించిన పరీక్ష కిట్లు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆస్పత్రికి కావలసిన పరికరాలు, మౌలికసదుపాయాల కో సం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా మన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతనం పచ్చదనం పాటించి, ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. గ్రామస్థాయిలో ఉండే సిబ్బంది గ్రామాలలో నీటి నిలువలు లేకుండా చూసుకొని దోమలు వ్యాపించకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి చెత్త చెదారన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపర్డెంట్ అరుణ్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అంధకారంలో వడ్డేపల్లి రైల్వే బ్రిడ్జి

నవతెలంగాణ-నయీంనగర్



వడ్డేపల్లి చర్చి నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే దారిలో వడ్డేపల్లి రైల్వే ట్రాక్ పైన నిర్మించిన బ్రిడ్జి లైట్లు లేక అటుగా వెళ్లే వాహనదారులు రాత్రి పూట ప్రయాణం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ బ్రిడ్జిని ప్రధానమంత్రి మోడీ ఫిబ్రవరి 26 న ప్రారంభోత్సవం చేశారు. కానీ ఇప్పటి వరకు బ్రిడ్జిపైన లైట్లు వెలగడం లేదు. వడ్డేపల్లి చర్చి నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే దారి వెంట ఎక్కడ కూడా వీధిలైట్లు వెలగడం లేదు. రోడ్డు మధ్యలో ఉన్నకరెంటు స్తంభాలను తీసి పక్కకు వేయకుండా అలానే రోడ్డు వేశారు. రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల వెలుతురుకు డివైడర్లు, కరెంటు స్తంభాలు కనపడక, డివైడర్ల మీదికి వాహనాలు ఎక్కుతున్నాయి. ఈ బ్రిడ్జి క్రింద సర్వీస్ రోడ్డు మీదనే మట్టికుప్పలు పోస్తున్నారు. వర్షాలవల్ల నీరు నిలిచి బ్రిడ్జి కింద కాలనీవాసులు తీవ్రఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే స్ట్రీట్ లైట్లు వెలిగించాలని , అలాగే మట్టి కుప్పలు తొలగించాలని కాలనీవాసులు, వాహనదారులు కోరుకుంటున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం : శ్రీకాంత్‌రెడ్డి, గాయత్రి నగర్



స్ట్రీట్ లైట్ లేక రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలు, మట్టి కుప్పల వలన రాత్రిపూట ఇంటికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాము .తక్షణమే అధికారులు మట్టి కుప్పలను తీసివేసి ,స్ట్రీట్ లైట్లను వెలిగించాలి, అలాగే రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలి.

శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులకు సర్టిఫికెట్ బహుకరణ కార్యక్రమం బుధవారం కాజీపేట మండలం అయోధ్యపురంలో నిర్వహించగా కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలంటే ప్రతి ఒక్కరు ఈ శిక్షణ వినియోగించుకొని సక్రమంగా పనితీరును మెరుగుపరుచుకునే విధంగా ఉండాలని సూచించారు, బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ మహిళలకు లింక్‌లోన్, ప్రోత్సహికమైన లోన్స్ అదేవిధంగా గ్రూపులుగా ఉన్నట్లయితే మహిళలకు గ్రూప్‌లోన్స్ ద్వారా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రుణం తీసుకున్న వారు సక్రమంగా తిరిగి చెల్లిస్తే అడిగినంత రుణం ఇవ్వడానికి మా బ్యాంకు సిద్ధంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మడికొండ శాఖ మేనేజర్ ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, కుసుమ, కవిత, సిరీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్, కుమారస్వామి, అయోధ్యపురం ఆర్‌పీ సరళ, సంధ్య, హారిక, కవిత, జయ, దీపిక, శిక్షణ పొందిన మహిళలు, వార్డుపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎంజేబీపీ సిల్వర్ జూబ్లీ ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల 25వ వార్షిక సిల్వర్ జూబ్లీ వేడుకలను ఈనెల 16, 17న ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ కో-ఆర్డినేటర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిద్ధోజు ఓం బ్రహ్మం తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన సిల్వర్ జూబ్లీ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో ఎంజెబిపి గురుకుల పాఠశాల స్థాపించి, నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లు, ఉన్నతాధికారులుగా స్థిరపడినట్లు తెలిపారు. పూర్వవిద్యార్థి పిక్కల కరుణాకర్ శ్రీహరి కోటలో సైంటిస్ట్‌గా పని చేస్తూ చంద్రయాన్-2లో పాల్గొన్నట్లు తెలిపారు.

2014-15లో శాయంపేట గురుకుల పాఠశాల స్టేట్ బెస్ట్ స్కూల్ అవార్డును అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందుకున్నట్లు గుర్తు చేశారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు ఉండడం, పాఠశాల పూర్వ విద్యార్థి నాగరాజు నేషనల్ లెవెల్ క్రీడాకారుడిగా రాణించడం, పాఠశాల గతమెంతో ఘన కీర్తి చాటుకుందని తెలిపారు. ఈ నెల 17న పూర్వ విద్యార్థుల కమిటీ వేసుకొని ప్రతి ఏడాది పాఠశాల అభివృద్ధికి కమిటీ పాటుపడుతుందని తెలిపారు. 16న జరిగే ఉత్సవాలలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డి.నాగరాజు, సిహెచ్.నరేందర్, పి. రామారావు, డి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ ఏడీని కలిసిన టీఎన్జీవోస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్‌గా కే.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడి సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సత్యనారాయణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు రాజామౌళి,కలకోట్ల భరత్,రాజేశ్వర్,రాజేష్‌ఖన్నా, అనూప్, ప్రణయ్, పృథ్వి, గౌతమ్, సుధాకర్, మెహబూబ్, నటరాజ్, జయధీర్, అలి, శ్రీవాణి, శారద, శైలజ, ఎండీ.అలీం, జయధీర్, ఎండీ.జాకీర్, శ్రీవాణి, శ్రీమతి, శైలజా, కె.కుమారస్వామి, సరోజన, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మైదానంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేడుకలు నిర్వహణపై మినిట్ టూ మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య ముఖ్య అతిథిగా ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. పటిష్ఠ భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు, రిహార్సల్స్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జెండా ఆవిష్కరణ, ముఖ్య అతిథి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాల ప్రధానాలను అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులకు త్రాగునీరు, ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అసెట్స్ పంపిణీ చేయనున్నందున ఆయాశాఖల అధికారులు లబ్దిదారులతో అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 8.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తామని, మైదానంలో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వుంటుందని కలెక్టర్.పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

భూపాలపల్లి ఏరియా ఇన్‌ఛార్జ్‌గా పృథ్వీ నియామకం



నవతెలంగాణ -కోల్ బెల్ట్:

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి ఏరియా ఇన్‌ఛార్జ్‌గాపెద్ది పృథ్వీని నియమిస్తూ నార్త్ తెలంగాణ రీజియన్ అధ్యక్షులు మారోజు రమేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీ ప్రతిస్పందనగా తన మీద నమ్మకంతో ఏరియా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు గాను ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావుకి, ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోనుకి, నార్ టెల్ రీజియన్ అధ్యక్షులు మారోజు రమేష్, ఈడి చల్లోజు శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఇంపాక్ట్ క్లబ్బులు, సేవలు విస్తరింప చేయడానికి శాయాశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

భూపాలపల్లి ఏరియా ఉత్తమ ఉద్యోగులు ఎంపిక

నేడు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అందుకోనున్న సత్కారం

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగోణిలో ఉత్తమ ఉద్యోగులను గుర్తించడం ఆనవాయితీ. దానిలో భాగంగా ఏరియాలో ఆయా గనుల నుండి ఉత్తమ ఉద్యోగులను అధికారులు గుర్తించారు. కేటీకే 1 ఇంక్లైన్ నుండి హజాం రాందాస్- ట్రామర్, ఎస్.సురేష్ ఫోర్ మెన్ (మెకానికల్), కేటికే-5 నుండి ఆర్.సదానందం-ఎలక్ట్రిషన్, గుండ్ల భీమయ్య సపోర్ట్ మాన్,ే ఐటీకే-6 నుండి బి.అశోక్- కోల్‌కట్టర్, బి.శ్రీనివాస్-లైన్‌మెన్, కేటికే -8 నుండి పి.స్వామి-పిఓపి, డి.రాజయ్య సీనియర్ మైనింగ్ సర్దార్, కేటికే ఓసి-2 నుండి వై.వీరన్న-జనరల్ మజ్దూర్, ఎం.రమేష్ ఈపీ ఆపరేటర్, కేటికే ఓసీ-3 నుండి బి.కోటేశ్వరరావు-పిఓపి, ఎం.రవికుమార్- ఫిట్టర్‌లు ఎంపికయ్యారు. వీరంతా నేడు(గురువారం) జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జీఎం చేతుల మీదుగా సత్కారం అందుకోనున్నారు. బెస్ట్‌ఎంసీ డబ్ల్యూ ఏ ఉద్యోగి మల్లారెడ్డి భూపాలపల్లి ఏరియా బెస్ట్‌ఎస్‌సి డబ్ల్యూఏ ఉద్యోగిగా, కేటికే ఓసీ-2 నుండి బి.మల్లారెడ్డి-ఈపి ఆపరేటర్ ఎంపికయ్యారు. మల్లారెడ్డి కొత్త గూడెం హెడ్ ఆఫీస్ లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి సి అండ్ ఎండి ఎస్.బలరాం చేతుల మీదుగా సత్కారం అందుకోనున్నారు.సింగరేణి స్కూల్ బెస్ట్ స్టూడెంట్స్‌గా సింగరేణి పాఠశాల నుండి ఈ సంవత్సరానికి గాను ఇద్దరు బెస్ట్ స్టూడెంట్ లను ఎంపిక చేశారు. మోరె శ్రీజ2023 సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 9.0 జీపిఏ సాధించారు. ప్రచ్చి పాల్ కంపెనీ స్థాయి స్కూల్ గేమ్స్ లో 1500, 800 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, ఆల్ రౌండర్ ఛాంపియన్ షిప్ సాధించారు. వీరిరువురికి గురువారం జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జీఎం చేతుల మీదుగా సత్కారం అందుకోనున్నారు.

గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సభ్యులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం రాజభవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.శ్రీనివాస్, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావులు మర్యాదపూర్వకంగా కలిసి కాళేశ్వర దేవస్థాన ప్రతిమ, కండువా ప్రసాదంఅందించారు అనంతరం రెడ్‌క్రాస్ సేవాకార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ తనకు కుటుంబం లాంటిదని భూపాలపల్లి రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపి త్వరలో సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా (ఐఏఎస్ రిటైర్డ్), వివిధ జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు డా.కాశెట్టి. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ సూచించారు. శ్రావణమాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ఆర్టిసి శుభకార్యాలకు అద్దె బస్సులపై పది శాతం రాయితీని కల్పిస్తున్నట్లు తెలిపారు శుభకార్యాల సమయంలో ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా అద్దె బస్సులపై పది శాతం రాయితీని కల్పిస్తు ప్రైవేట్ వాహనాల కంటే చాలా తక్కువ ధరకే తమ సంస్థ బస్సులను అద్దెకు ఇస్తోందని ముందస్తుగా ఎలాంటి నగదు డిపాజిట్ లేకుండానే సదుపాయాన్ని కల్పిస్తున్నామని శుభకార్యాలకు పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9959226707, 7382847890 మొబైల్‌నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముఖ్యఅతిథి పోదెం వీరయ్యకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



గణపురం మండలం/భూపాలపల్లి పట్టణం:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ బుధవారం రాత్రి గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ గోదావరి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. కాగా, వారికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరయ్యకు ఎమ్మెల్యే పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం నేడు(గురువారం) నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై పోదెం వీరయ్య ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, చిట్యాల సీఐ మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తాం



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు పరిష్కరిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో నిర్మించిన గెజిటెట్ అధికారుల కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి హాజరై ప్రారంభించారు. అనంతరం టీజీవో జిల్లా అధ్యక్షుడు శామ్యూల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గెజిటెడ్ అధికారులు కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషమన్నారు. భవనం పూర్తి చేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. జడ్పి కార్యాలయం, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలున్నాయని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొడవటంచ ఆర్చి నుండి చల్లగరికే వరకు రహదారి నిర్మాణానికి రూ.90 కోట్లు మంజూరు చేసి నట్లు తెలిపారు. కొడవటంచ దేవాలయం అభివృద్ధికి రూ.12 కోట్ల 15 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. 3వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తున్నావన్నారు. 4,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగుల చెల్లించాల్సిన వివిధ రకాల నిధులు రూ.60 వేల కోట్లు పెండింగ్ ఉన్నాయని, అప్పులకు రూ.47 కోట్లు వడ్డీ కట్టామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని సమస్యలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీ సేవకుడిగా ఉంటానన్నారు. మనం చేసిన పనులు శ్రమ, కష్టం, ఉండాలని, అభివృద్ధిలో భూపాలపల్లి ముందుండాలన్నారు. 171 సర్వే నెంబర్‌లోని 774 ఎకరాలు అటవీభూమిని తీసుకుని అటవీ శాఖకు వేరే చోట భూమి ఇప్పించి అభివృద్ధి చేయాలని సీఎంను కోరినట్లు తెలిపారు. వచ్చిన నిధులుతో మన జిల్లాలో అభివృద్ధి మార్క్ కనపడాలన్నారు. అధికారులు మీరు పని చేయండి, నిధులు తెచ్చే బాధ్యత నాదన్నారు. పదవులు వద్దని అభివృద్ధి కావాలని అడిగినట్లు తెలిపారు. ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వ నెరవేరుస్తుందన్నారు. ప్రజల ఆస్తుల దుర్వినియోగం కానివ్వమన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి తోడుగా అండగా నిలవాలన్నారు. పెన్షనర్లకు భవనం మంజూరు చేస్తామన్నారు. ప్రజల మన్ననలు, ప్రజలు గుండెల్లో ఉండే విధంగా సేవలు అందించాలన్నారు. ప్రజా సమస్యలు కొరకే మనందరం పని చేయాలని తెలిపారు. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యతను నేను తీసుకుంటానన్నారు. మీతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గెజిటెడ్ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. మీ అందరి దీవెనలతో శాసనసభ్యుడను అయ్యాయని, మీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టిజిఓ కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషమన్నారు. ఉద్యోగులకు ఏదేని సమస్య వస్తే తన దృష్టికి తేవాలనిన్నారు. అధికారులు ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గెజిటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పనిచేసినప్పుడే ఉద్యోగులకు గౌరవం ఉంటుందన్నారు. ఉద్యోగస్తులు సమిష్టిగా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గెజిటెడ్ సంఘానికి కమ్యూనిటీ హాల్ లేదని మొట్ట మొదటిగా భూపాలపల్లి జిల్లాలో నిర్మించుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. గెజిటెడ్ భవనం నిర్మించుకున్న జిల్లాగా పేరుగా ంచినట్లు తెలిపారు. అభివృద్ధిలో కీలకపాత్ర ఉద్యోగస్తులేనన్నారు. బిల్డింగ్ నిర్మాణంలో ఈజిల్లా అధ్యక్షులు శామ్యూల్ కృషి తనకు మొదటినుంచి తెలుసునని కాబట్టి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వారి కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఈ జిల్లా దిన దినాభివృద్ధి సాధిస్తుందన్నారు. హక్కులు, స్వేచ్ఛలతో బయటకు వచ్చామన్నారు. నేడు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఉద్యోగుల హక్కులు కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగులకు తాత్కాలిక వసతి కొరకు అదనంగా గదులు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రూ.60 లక్షలు అవసరం ఉందన్నారు. భూపాలపల్లి జిల్లాలో సంఘ భవనం ప్రథమంగా నిర్మించుకోవడం జరిగిందని అభినందించారు. అన్ని సంఘాలతో చర్చించి ఉద్యోగుల సమస్యలపై పోరాడతామన్నారు. పెండింగ్ డీఏలు మంజూరు చేయాలన్నారు. ఆగస్టు 15 తరవాత ఉద్యోగుల సమస్యలపై సీఎం షెడ్యూల్ ఇస్తామన్నారని తెలిపారు. సరియైన పీఆర్సీ ఇవ్వాలని, గత ప్రభుత్వం సంఘాలను విచ్ఛిన్నం చేసిందని, అన్ని ఉద్యోగుల సంఘాలతో సమస్యలు పరిష్కారానికి జేఏసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 సంవత్సరాలు నోరు విప్పలేక పోయామని, 317 ద్వారా ఉద్యోగుల బదిలీలు అశాస్త్రీ యంగా చేశా రన్నారు. 6 సంవత్సరాలు తరువాత సాధారణ బదిలీలకు ప్రభుత్వం అవ కాశం కల్పించిందన్నారు. తెచ్చుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం హయాంలో ఉద్యో గులకు అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వాలకు అను కూలమని, రాజకీయాలకు కాదన్నారు. అన్ని జిల్లాల్లో మన సంఘ భవ నాలు, సొసైటీలు ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం గజం జాగా ఇవ్వలేదని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రకటించి దశల వారిగా ఉద్య మాలు చేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో స్టేట్ సెంట్రల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, సత్యనారాయణ, స్టేట్ సెంట్రల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, జగన్మోహన్ రావు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ వెంకట రాణి సిద్దు, వైస్ ఛైర్మన్ హరీష్ రెడ్డి. కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, టీజీవో మాజీ కార్యదర్శి ఆంజనేయులు, కార్యదర్శి సంజీవరావు, వరంగల్ జిల్లా టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, హన్మకొండ టిజిఓ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మహ్మద్ రఫీ, టిఎన్ జిఒ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ మహ్మద్, టీఎన్‌జీవో కార్యదర్శి దశరథం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్, టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం

రైతు సంఘటిత సొసైటీల వలన సార్థకత

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ:

కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలనతోనే లబ్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలో ఎమ్మెల్యే గండ్ర విస్తృతంగా పర్యటించారు. ముందుగా రేగొండ మండల కేంద్రంలోని పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఎస్ఎస్ అగ్రిమాల్ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ సంక్షేమ సంఘం రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముందుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏకకాలంలో రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అనంతరం రైతులకు ఉచిత మందుల పంపిణీ, గుర్తింపు



కార్డు, వివిధ పంటల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సుప్రసిద్ధ కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కాకర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకర్లపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుండి పొనగల్లు గ్రామం వరకు రూ.150 లక్షలతో బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అంతకుముందు జరిగిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జలపతిరావు, ఉమ్మారెడ్డిలు మాట్లాడుతూ రైతు సహకార సంఘాల బలోపేతానికి రైతులు సహకరించాలని అన్నారు. రైతులు ఒకే పంట వరి, పత్తి మిరప కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. రైతు సంఘటితంగా ఉండి శాస్త్రవేత్తల సలహా మేరకు సీజన్ వారి ప్రత్యామ్నాయ పంటలను పండించినట్లయితే లాభసాటిగా ఉంటాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత రావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య డైరెక్టర్లు ఏనుగు రవీందర్‌రెడ్డి, బల్గూరి రాజేశ్వరరావు, లింగంపల్లి బాబురావు, లింగంపల్లి ప్రసాద్‌రావు, కాంగ్రెస్ నాయకులు మేకల భిక్షపతి, కోలేపాక సాంబయ్య, గైకోటి రవి, మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, మైస భిక్షపతి, పట్టెం శంకర్, చంద్రమౌళిగౌడ్, దుగ్యాల రాజేశ్వరరావు, ఓంప్రకాష్, మహేందర్, మటిక సంతోష్, పాతపెల్లి సంతోష్, రాజు, సదానందం, రాజయ్య, యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకోళ్ల తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి





జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి


అన్ని పాఠశాలల విద్యార్థులకు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య పంచాయతి రాజ్, మున్సిపల్, సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు.పరీక్షలు నిర్వహణలో వ్యాధులు ప్రభలిన విద్యార్థులు వివరాల నివేదికలు అందచేయాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు పెంచాలని సూచించారు. వ్యాధులు ప్రభలే కాలమని వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను తనిఖీ చేయాలని, వైద్య పరీక్షల ధరల పట్టిక ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సర్క్యులర్ జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ వైద్య సేవలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మలేరియా, డెంగీ జ్వరాలు ప్రభలిన. ప్రాంతాల్లో ఇంటి సమీపంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులు. ప్రభల కుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగీ కిట్లు అందుబాటులో ఉంచాలని, ఎలీసా పరీక్షలు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మురుగు నీరు, నీటి నిల్వ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. కుక్కల వృద్ధి నియంత్రణకు కుని శస్త్ర చికిత్స కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని, ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని మున్సిపల్. కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనో కార్పస్ మొక్కలు తొలగిస్తున్న సందర్భంగా వాటి స్థానంలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అటవీ అధికారి సునీత, అదనపు కలెక్టర్ వేముకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అనేకమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యలన్నీ కళ్ళు ఎదుట కనబడుతున్న పట్టించుకోని సంబంధించిన అధికారులు తక్షణమే కళాశాలలో జరుగుతున్నటువంటి విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలతో పాటు వాష్ రూమ్స్, డ్రింకింగ్ వాటర్ కాలేజీ చుట్టూ కాంపౌండ్ వాల్ అదేవిధంగా క్లాస్ రూమ్స్ ఫాన్స్, లైట్స్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ కార్యదర్శి ఆర్చిత్, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, సాయి రంజి రజిని, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రావమ్మా.. మహాలక్ష్మి..

15 నుంచి 19 వరకు స్పెషల్ బస్సులు



నవతెలంగాణ-మల్హర్ రావు

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులకు టీజీఆర్టీసీ శుభవార్త అందించింది. ఆయా డిపోల నుంచి ప్రధాన రూట్లతోపాటు హైద రాబాద్ నుంచి స్పెషల్ సర్వీసులు నడపనుంది. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం, 16న వరలక్ష్మీ వ్రతం. 18 ఆదివారం సెలవు, 19న రాఖీ పౌర్ణమి ఇలా వరుస సెలవులు ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు స్వగ్రామాలకు వెళ్లనున్నారు. ఈనేప థ్యంలో నేటి నుంచి 19వ తేదీ వర కు ప్రత్యేక బస్సులు నడపనుంది. ఉమ్మడి జిల్లాలోని డిపోల ద్వారా జేబీఎస్ నుంచి అదనపు బస్సుల్లో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయనుంది.

మహాలక్ష్మి తర్వాత రాఖీ పండుగతో..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం అమలు చేసింది. దీంతో మహిళల ఉచిత బస్సు ప్రయాణం రెట్టింపయింది. దీనికితోడు రాఖీ పండుగకు రద్దీ ఉండనుండటంతో ఆయా బస్ స్టేషన్లలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. శ్రావణమాసం ఛాలెంజ్‌లో భాగంగా మహాలక్ష్మి టికెట్లతో సంబంధం లేకుండా మంథని డిపోకు రూ.15 లక్షల ఆదాయం టార్గెట్ విధించారు. వరుస సెలవుల నేపథ్యంలో బస్సులు తిప్పడం ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా అధికారులు నిర్ణయించారు.

నేరాలను నియంత్రించేందుకే సీసీ కెమెరాలు: డీఎస్పీ

నవతెలంగాణ-గణపురం

నేరాలను నియంత్రించేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సీసీ కెమెరాలు గురించి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ సంపత్ రావు హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్నటువంటి నేరాలను నివారించడానికి అదేవిధంగా జరిగిన నేరాలను కనుగొనడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు ప్రజలందరూ స్వచ్ఛందంగా గ్రామంలో ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు పెట్టడం కోసం ప్రజలందరూ ఆర్థికంగా సహకరించాలన్నారు గ్రామంలోని ప్రధాన కూడలిలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించడమే కాకుండా ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగిన ఇంకేదైనా సమస్యలు ఉన్నా వాటిని కనుగొవవచ్చున్నారు దీనికోసం ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై రేఖ అశోక్ పాల్గొన్నారు.



జిల్లా సదస్సును జయప్రదం చేయాలి: సేవాలాల్ సేన

నవతెలంగాణ-బయ్యారం:

ఈనెల 18న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జరుగు మహబూబాబాద్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్‌లు మాట్లాడుతూ సేవాలాల్ సేన జిల్లా సదస్సును అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ సుమన్, ఆదిత్య చిరంజీవి, బాలాజీ, అజ్మీర వీరన్న, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో రోడ్డు కు తాత్కాలిక మరమ్మత్తులు

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని బుద్దారం గ్రామానికి వెళ్లే రహదారి గత కొన్ని నెలలుగా గుంటలు గా ఏర్పడి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామానికి చెందిన రావూరి వెంకట్రామయ్య కుమారుడు,రావూరి కిషోర్ బాబు సహకారంతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తు పనులు బుధవారం ప్రారంభించారు.బుద్ధారం నుండి డోర్నకల్, గార్ల సుదూర ప్రాంతాలకు వెళ్లే రోడ్డు అధ్వనంగా మారి రాకపోకలకు ఇబ్బందులు జరుగుతుండగా పత్రికలో వార్త కథనాలు రావడంతో గ్రామస్తులు రావూరి కిషోర్ బాబు దష్టి కి తీసుక వెళ్లడం తో స్వతహాగా స్పందించిన కిషోర్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన కిషోర్ బాబును బుద్ధారం పంచాయతీలలో పలు గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.

ఇనుగుర్తిలో వైభవంగా బోనాల పండుగ



నవతెలంగాణ- ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలంలో బోనాల పండుగను వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకొని ఆయా గ్రామాలలోని అమ్మవారి దేవాలయాల వద్దకు వెళ్లి బోనాలు సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఏ గ్రామంలో చూసినా బోనాల పండుగ సందడి కనిపించింది. శ్రావణ మాస బోనాల సందడి గ్రామాల్లో కొత్తదనాన్ని తెచ్చింది.

అంగరంగవైభవంగా బోనాల పండుగ వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బోనాల పండుగ వేడుకలను గార్ల మండల కేంద్రం లో, మండలంలోని సుందరయ్య కాలనీలో బుధవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన తీర్థ ప్రసాదాలు, బోనాలతో అయా గ్రామాలలో డప్పు చప్పుళ్ళు, డి జె పాటలతో నృత్యాలు చేస్తూ ప్రదర్శన గా వెళ్లి అయా గ్రామాల సమీపంలోని దేవాలయాలలో అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, పిల్లపాపలు ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి లు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, బి.హతీరాం నాయక్, మోహన్ రెడ్డి, ఎస్.కె యాకూబ్ పాషా, బాబు లాల్ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

2024-2025 విద్యా సంవత్సరములో మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ,తరగతి చదివే విద్యార్థిని విద్యర్థులందరు "నేషనల్ మిన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ స్కీం" పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 11,2024 వరకు అవకాశం కలదని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యర్థులందరు, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యర్థులందరు తప్పక ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనగలరని జిల్లా గిరిజన శాఖ అధికారి సైదా మాలోత్ ఓ ప్రకటనలో తెలిపారు

ఉద్యమకారుడు కుటుంబానికి మాజీ ఎంపీ కవిత పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల లం లో ని ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల తెలంగాణ ఉద్యమకారుడు పీఏసీఎస్ ధన్నసరి మాజీ వైస్ చైర్మన్ అల్లి బీరయ్య మృతి చెందగా ఆ కుటుంబాన్ని మహబూబాబాద్ మాజీ ఎంపీ కవిత పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ు ఈ కార్యక్రమంలో కే సముద్రం మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, ముత్యం వెంకన్న, కమటం శ్రీనివాస్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, మహేశ్వర చారి, ఏర్పుల యాకయ్య, మంచాల యాకరాజ్యం, కంకల కుమారస్వామి, దిశెట్టి సంపత్, పలస ఉపేందర్, పబ్బతి సారంగపాణి, పలుస సంపత్, కంకల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్ ఇంటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చదువుతోపాటు సరి సమానంగా ఉండే ఓపెన్ టెన్త్ ఇంటర్ చదివే విద్యార్థులకు వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని దానికి సంబంధించిన పోస్టర్ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మురాల శంకర్రావు బుధవారం పోస్టర్ను ఆవిష్కరించారు. ఎవరైతే పిల్లలు బడి మధ్యలో మానేసి ఇంటి వద్ద ఉండే వారి కోసం ఓపెన్ ఇంటర్ 10వ తరగతి కోర్సులలో అడ్మిషన్ పొందగలరని చిట్యాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్ రఘుపతి మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ఇంటర్ పేద విద్యార్థులకు ఒక వరమని మాట్లాడడం జరిగింది ఓపెన్ టెన్త్ లో అడ్మిషన్ కావడానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలి పాఠశాల టిసి కలిగి ఉండాలి ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్ కావడానికి పదవ తరగతి పాసైన మెమో ఆధార్ కార్డు కుల దవీకరణ పత్రంతో రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని వచ్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల లో జాయిన్ కాగలరని వారు కోరారు వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ బుర్ర సదయ్య ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జెడ్పిహెచ్ఎస్ చిట్యాల 9490005525 ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి తొలిమొక్కులు ప్రారంభం

నేటి నుండి ప్రారంభం కానున్న గ్రామస్తుల మొక్కులు

నవతెలంగాణ-గణపురం



శ్రావణ మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోచమ్మ తల్లికి విశ్వబ్రాహ్మణ కుల పెద్దల ఆధ్వర్యంలో బుధవారం తొలి మొక్కులు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం విశ్వబ్రాహ్మణ కుల పెద్దల కుటుంబాల ఆధ్వర్యంలో ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వబ్రాహ్మణ కుల పెద్దల పూజల అనంతరం గురువారం నుండి గ్రామస్తులు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించనున్నారుఅమ్మవారికి తొలి పూజలను. కుల పెద్దలు పూజారులు చిలుమోజు పెద్దరాజు శంకర్, భాస్కర్, రాజు, కిరణ్, బాలాజీ నవీన్, చిలుమోజు ప్రమీల వీరలక్ష్మి ,రాధిక, బాలాజీ సరోజన, రాజయ్య, ఉమాదేవి, మమత ఉమ, తదితరులు పాల్గొన్నారు.

దుద్దిళ్ల ప్యానల్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



నవతెలంగాణ-మల్హర్ రావు

తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఏర్పాటు చేసిన ప్యానెల్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష బరిలో ఉన్న అభ్యర్థులను అధిగా మెజారిటీతో గెలిపించాలని పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు నమోదు చేసి మంథని నియోజకవర్గంలోనే మండల సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉండేలా ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త యెఔషి చేయాలన్నారు. క్రియాశీలకంగా తమ బూత్ స్థాయిలో 18-35 సంవత్సరాలలో గల ప్రతి యువంషయువకుయిఱ సభ్యత్వ నమోదు చేయాలన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థులు వీరే..

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - జక్కిడి శివ చరణ్ రెడ్డి(అభ్యర్థి) - సీరియల్ నంబర్ -1, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-బండ కిషోర్‌రెడ్డి(అభ్యర్థి) సీరియల్ నంబర్-43, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు - బొంకూరి అవినాష్ (అభ్యర్థి) - సీరియల్ నంబర్ - 02, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి- నూకల కమల్ (అభ్యర్థి)- సీరియల్ నంబర్ - 06, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - చీమల సందీప్ (అభ్యర్థి) - సీరియల్ నంబర్ - 03, మల్హార్ రావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు- గడ్డం క్రాంతి రణదేవ్ (అభ్యర్థి)-సీరియల్ నంబర్-0.లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-చిట్యాల:

బాలికల వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టి జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.అన్నారు.చిట్యాల మండలం కేంద్రంలో బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను బుధవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు హాస్టల్‌లో స్నానం చేసే గదులకి డోర్ లు లేని పరిస్థితి, హాస్టల్ లోపల చెట్లు ఎపుగా పెరిగిపోయాయి. ఇలాంటి అనేక సమస్యలు తిష్ట వేశాయన్నారు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, ఇంచార్జి వార్డెన్ కేటాయించడం వల్ల ఒకే వార్డెన్ 3 హాస్టల్ ఇంచార్జి గా కొనసాగుతున్నారన్నారు. తక్షణమే పర్మినెంట్ వార్డెన్‌ని కేటాయించాలని వారు కోరారు. రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల లో ఉన్న బాలబాలికల లోకల్ హాస్టళ్ల బలోపేతానికి మౌలిక వసతులు కల్పించడానికి ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్



వార్డెన్ స్థానికంగా గా ఉండి పిల్లల కు రక్షణ కల్పించాలని జిల్లా ఉన్నత అధికారి ప్రతి హాస్టల్ ని సందర్శించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎ విద్యార్థి సంఘ జిల్లా ఇంచార్జ్ చేరిపెల్లి విజయ్ పాల్గొన్నారు..

ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..మొక్కలు నాటిన క్లబ్ సభ్యులు



నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఆవరణలో బుధవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మొక్కలునాటారు. . ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఏరియా ఇంచార్జ్ పెద్ది పర్వీ ఇంపాక్ట్ సెర్టిఫైడ్ ట్రెయినర్ , మోటివేషనల్ స్పీకర్ మాట్లాడుతూ భూపాలపల్లి లో మూడు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ లు ఉన్నాయని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆచార్య జయశంకర్ భూపాలపల్లి కి తాను, స్వామి వివేకానంద క్లబ్ కు గూడూరు నరేందర్ రెడ్డి, మహర్షి క్లబ్ కు కాగితపు శ్రీనివాస్ బాపూజీ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోనుల ఆదేశాల మేరకు ఇంపాక్ట్ వన మహోత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగిందని , దానిలో భాగంగా భూపాలపల్లి ఏరియాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు బిల్లా రాజిరెడ్డి, శంకరమూర్తి, కోరె రాంబాబు, సమ్మిరెడ్డి, కిరణ్, తరుణ్, శేఖర్ నాని, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు

డిప్యూటీ డీఎహెంచ్‌వో

నవతెలంగాణ-రేగొండ

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కొమురయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర వసతి గృహంలో రేగొండ వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు, రక్తనములను సేకరించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. విష్ణు వర్ధన్, అస్మా ఫాతిమా, ఏఎన్ఎం రవళి, ఆశలు హసీనా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

16న కంటి ఆపరేషన్లు

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహా ముత్తారం, మహాదేవపూర్, పలిమేల, కాటారం, మండలంలోని ప్రజలకు తెలియజేయడం ఏమనగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన కంటి ఆపరేషన్‌కి తీసుకెళ్లడం జరుగుతుందని ఎవరైనా కంటి ఆపరేషన్ చేసుకోవాలనుకునే 9391075767 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

మృతుని కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ నికి చెందిన తూడిచెర్ల పెద్ద లస్మయ్య ఒక పత్రిక విలేఖరి తండ్రి. గత కొద్ది రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు బుధవారం వారి కుటుంబాన్ని సందర్శించి వారి కి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమయి మహాదేవపూర్ మండల జర్నలిస్టులు ప్రవీణ్, మిన్ను బాయ్, జనం రాజిరెడ్డి. దేవేందర్ షైతే సాంబయ్య. సాటేపూరి అనిల్, సంత్ దేవుళ్ళపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన దినపత్రిక విలేఖరి, తండ్రి తూడిచెర్ల పెద్ద లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఐకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి బుధవారం కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేసి ఓదార్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, సీనియర్ నాయకులు ఓడేటి రాజిరెడ్డి, రత్న రాజిరెడ్డి, చల్ల మహేష్, జిల్లెల నాగరాజు, కావేటి రాజేశం, నాగుల అశోక్, మాజీ వార్డు సభ్యులు సంధ్య, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన గర్రెపెల్లి ఉమారాణి 66వ జయంతి సందర్భంగా వారి సోదరుడు కొండూరు ముక్తిశ్వర్ దంపతులు తన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన ముక్తిశ్వర్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

యూత్ కాంగ్రెస్ మండల అభ్యర్థుల గెలుపుకై ఐవైసీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాముత్తారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అభ్యర్థి జాటోత్ వంశిరాజ్, ఐవైసీ మండల ఇన్‌ఛార్జ్ నజీర్‌ఖాన్ ఐవైసీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఐవైసీగా పోటీ చేస్తున్న వారిని,18, నుంచి 35 సంవత్సరాల, వాయస్సు గలవారు మీ యొక్క అమూల్యమైన ఓటుతో, 1) జాటోత్ వంశిరాజ్ మహా ముత్తారం యూత్ కాంగ్రెస్ (అభ్యర్థి) సీరియల్ నెంబర్ -01, 2) తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, (అభ్యర్థి) జక్కిడి శివ చరణ్ రెడ్డి, సీరియల్ నెంబర్,- 01 3) తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి,అ భ్యర్థి సీరియల్ నెంబర్,-43 4) యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, బొంకూరి అవినాష్,(అభ్యర్థి) సీరియల్ నెంబర్- 02 5) యూత్ కాంగ్రెస్ పెద్దపెల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నూకల కమల్, (అభ్యర్థి)సీరియల్ నెంబర్,- 06, 6) మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-చీమల సందీప్, (అభ్యర్థి)సీరియల్ నెంబర్,-03 వారిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పిసిసి మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కనుకనూరు మాజీ సర్పంచ్ ఆత్కూరు పోచయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, మహాముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, రజాకర్, రాజేంద్రప్రసాద్, రాకేష్, విజేందర్, నరేష్, రవీందర్, దేవేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

వార్డు కౌన్సిలర్ బానోతు రజిత జుమ్మలాల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఐక్యతతో అలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని 11వ వార్డు కౌన్సిలర్ బానోతు రజిత జుమ్మాలాల్ అన్నారు పెద్ద కుంటపల్లి కాలనీలోని ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి కలిసికట్టుగా సహకారాలందిస్తూ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పెద్ద కుంటపల్లి లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆ వార్డు కౌన్సిలర్ బానోతు రజిత జుమ్మలాల్ దంపతులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రజిత మాట్లాడుతూ పెద్ద కుంటపల్లి తండాలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించుకోవడం సంతోషకరమని, కాలనీవాసులంతా ఐక్యతతో ఏకమై గుడి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డింగిరి లక్ష్మీనరసింహ చార్యులు, అజ్మీర సారయ్య భూక్య రాజు నాయక్, నంగావత్ నాను నాయక్, నంగావత్ రాజేంద్రప్రసాద్, గుగులోతు రాజు, నంగావత్ ప్రకాష్, భూక్యా రాజ్ కుమార్, అజ్మీర సుధాకర్, అజ్మీర తిరుపతి, నంగావత్ తిరుపతి, గురు స్వాములు పోతుల వెంకటస్వామి, అజ్మీర సాంబయ్య ,రామయ్య, స్వామి, బానోత్ రమేష్, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గర్భిణీలు, చిన్నారులకు టీకాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో గర్భిణీలకు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మసుకలి, ఏఎన్ఎంలు కనకదుర్గ శైలజ ఆశ వర్కర్లు, శ్రీదేవి శారదలు టీకా కార్యక్రమం చేపట్టారు.

సింగరేణి ఉద్యోగులకు సత్కారం

నవతెలంగాణ-గణపురం

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, కేటీకే 8 ఇన్క్లైన్ కేటీకే ఓసీ-3 ప్రాజెక్టలలో విశేష కృషి చేసిన ఉద్యోగులను సత్కరించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, తమ విశిష్ట సేవలను గుర్తిస్తూ, ఈ ఉద్యోగులను "అత్యుత్తమ కార్మికులు"గా ప్రకటించడం జరిగింది. కేటీకే 8 ఇన్క్లైన్ లో. దర్వాజ రాజయ్య (సీనియర్ మైనింగ్ సిర్దార్) , పల్లవేన స్వామి (పంప్ ఆపరేటర్) లను "అత్యుత్తమ కార్మికులు"గా ఎంపిక చేశారు. వీరు తమ విధిలో చూపించిన అంకితభావం కృషికి ఈ గౌరవం దక్కింది. అలాగే, కేటీకే ఓసీ-3లో ముప్పోడి రవికుమార్ (ఫిట్టర్). భుక్య కోటేశ్వరరావు (పంప్ ఆపరేటర్) లను కూడా "అత్యుత్తమ కార్మికులు"గా ఎంపిక చేశారు. సంస్థలో వారి నిరంతర కృషి, ప్రావీణ్యం సేవలను గుర్తించి, ఈఅవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సత్కార కార్యక్రమం ప్రాంతీయ స్థాయిలో నిర్వహించబడే వేడుకలలో అధికారికంగా ప్రధానం చేయనున్నారు. ఈఅవార్డులు సంస్థలోని ఇతర ఉద్యోగులకు స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న సంఘటన మంజునగర్ సమీపంలో చోటు చేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి కుందూరుపల్లి 353 జాతీయ రహదారిపై రెండు లారీలు వెనుక నుండి లారీ ముందున్న లారీని ఢీకొట్టడంతో మరో లారీ హై టెన్షన్ పోల్ ను ఢీకొనడంతో నుజ్జు నుజ్జు అయినాయి. హై టెన్షన్ పోల్ సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలకు ఇబ్బంది కలగకుండా వన్ వే చేసి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ మహాసభ విజయవంతం.

నవతెలంగాణ-రేగొండ

జన విజ్ఞాన వేదిక తెలంగాణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 5వ జిల్లా మహాసభను బుధవారం రేగొండ మండల కేంద్రంలో వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ఆచార్యులు నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమి పైన ఉన్న జీవజాలంలో మానవుడి మేధస్సు, విజ్ఞానం వలన ఇతర ప్రాణుల కంటే మెరుగైన జీవన విధానం సాగిస్తున్నాడని, ఇతర జీవులను తన ఆధీనంలో ఉంచుకొని భూమిపై నుండి అంతరిక్షంలోకి వెళ్లి ప్రయోగాలు చేస్తున్నాడని, దీనికి కారణం చదువుకోవడం వలన విజ్ఞానం సంపాదించడమేనని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంచుకుని భారత దేశంలో రాబోయే భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రజనీ కుమార్, ఒల్లాజి లక్ష్మణ్, ఎంపీడీవో ఆంజనేయులు విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ వేల్పుల రాజు, జిల్లా కోశాధికారి బొట్ల కుమార్, నరసింగం, బొట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ జాతిని ప్రపంచానికి తెలియజేయాలి

ఐటీ మాస్టర్ సంస్థ నిర్వాహకులు వేముల శంకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయాలని ఐటీ మాస్టర్స్ సంస్థ నిర్వాహకులు వేముల శంకర్ అన్నారు. హర్ ఘర్ తిరంగా ప్రచార కార్యక్రమం మూడవ ఎడిషన్‌ను ఐటీ మాస్టర్ ఇన్స్టిట్యూషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూట ఇరవై మంది పౌరులకు జాతీయజండాను బహుమతిగా అందించారు. ఈసందర్భంగా వేముల శంకర్ మాట్లాడుతూ భారత పౌరులు తమ ఇళ్లలో సగర్వంగా భారత జెండాను ఎగురవేయడాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా ప్రచార కార్యక్రమం యొక్క మూడవ ఎడిషన్‌ను ఆగస్టు 9 నుండి ఆగస్టు 15 వరకు ప్రకటించిందని, మాన దేశాన్ని బ్రిటీష్ పాలన నుండి విముక్తి కోసం పోరాడిన వారిని గౌరవిస్తూ ప్రతి పౌరులు తమ ఇళ్లలో సగర్వంగా భారత జెండాను ఎగురవేసి మన భారతదేశ ఖ్యాతి ని ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఐటీ మాస్టర్ సిబ్బంది సంగి సురేందర్, శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

గుండె పోటు తో రైతు మృతి..

నవతెలంగాణ-చిట్యాల:

చిట్యాల మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన పులి లింగన్న(49). బుధవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. మంగళవారం రోజున తనకు ఉన్న వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి పొలం పనులు చేసుకొని ఇంటికి వచ్చి అన్నం తిని పడుకోగా రాత్రి సమయం లో ఒక్కసారి గా గుండె నొప్పి లేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పడం తో హాస్పిటల్ కి తీసుకుపోదామనుకునే సమయంలోనే గ్రామం ఉన్న డాక్టర్ వచ్చి చూసే సారికి చనిపోయాడు. దింతో మృతుని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు.

విద్యార్థులు బ్యాంకు రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి అధికారి సునీత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులు బ్యాంకు రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి కెనరా బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత పాల్గొని మాట్లాడుతూ.ఉత్తమ ప్రతిభ కనబరిచే ఎస్సీ ఎస్టీ బాలికల విభాగ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు ఎస్సీ ఎస్టీ బాలికలకు స్కాలర్షిప్ పారా అందజేశారు. ఈకార్యక్రమంలో రీజనల్ ఏటీఎం కేఎస్ మాధవి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు గోనే శ్రీనివాస్, ఎల్‌డీఎం తిరుపతి, వరంగల్ డివిజనల్ మేనేజర్ అలోక్ మిశ్రా, రీజనల్ ఏటీఎం కెఎస్ మాధవి, కెనరా బ్యాంక్ భూపాలపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ అమర్ కుమార్, బ్యాంకు అధికారి నైముసుద్దీన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు వరప్రధాయని కల్యాణలక్ష్మీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదింటి ఆడబిడ్డల కళ్యాణానికి కళ్యాణలక్ష్మి పథకం వరప్ర ధాయనిగా విలసి ల్లుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. మహ బూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో మండలానికి చెందిన 96మంది లబ్ధి దారులకు రూ.96 లక్షల 11 వేల 136 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమొత్తంలో మహబూబాబాద్ పట్ట్టణ కేంద్రానికి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రావడం చాలా సం తోషకరమన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, చుక్కల ఉదయ్‌చందర్, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-గూడూరు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా వార్డులకు వెళ్లి వివిధ వ్యాధులతో చికిత్స పొందు తున్న వారితో మాట్లాడారు. సరైన వైద్యం అందుతుందా అని అడిగి తెలుసు కున్నారు తదుపరి విధుల్లో ఉన్న డాక్టర్ల వివరాలు అడిగి తెలు సుకు న్నారు వైద్యులతో మాట్లాడారు. సరైన వైద్యం అందించాలని ఆదేశి ంచారు. సీజనల్ వ్యాధులు, ఫీవర్ సర్వే, మలేరియా, డెంగ్యూ వ్యాధులకు తీసుకుంటున్న నివారణచర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీలో విస్తృ తంగా జ్వరాలు వస్తున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచి ంచారు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నార్మల్ డెలివరీలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డీసీహెచ్‌ఎస్ వెంక టరాములు, కమ్యూ నిటీ హెల్త్‌సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న లతో కూడా మాట్లా డారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

వయనాడు వరద బాధితులకు విరాళాల సేకరణ

రూ : 10వేల నిధి సేకరణ.

సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు బాణాల రాజన్న కొండ ఉప్పలయ్య



నవతెలంగాణ -మరిపెడ

కేరళ వయనాడు వరద బాధితుల సహాయార్థం నిధిని సీపీ ఐ(ఎం), సీఐటీయూ మండల కమిటీల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఇల్లిల్లు తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా రూ.10 వేల నిధి వసూలైనట్లు నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వాయినాడ్ జిల్లాలో భారీ వర్షాలు పడి ప్రకృతి బీభత్సం వల్ల కొండ చర్యలు విరిగి ఇప్పటివరకు 400 పై చిలుకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది ఇండ్లు భూమిలో కలిసి పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణనష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర బాధల్లో ఉన్నారని వారిని ఆదుకోవడానికి కేంద్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిధిని సేకరిస్తున్నట్లు తెలిపారు. వయనాడ్ ప్రజలకు కేరళ సీపీఐ(ఎం) వెంటనే ప్రభుత్వం చర్యలు ముమ్మరంగా చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గొప్పతనం కమ్యూనిస్టులకే ఉందన్నారు. సీపీఐ(ఎం) సీఐటీయూ పార్టీలు చేస్తున్న విరాళాల సేకరణకు వ్యాపారులు, రాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి ఆదరించారని వారందరికీ సీపీఐ(ఎం) సీఐటీయూ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ మండల నాయకులు బండ వీరస్వామి, కామిడ్ల వెంకన్న , జినక జామ్మూర్తి, పెంద్ర రాము, అనపర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల విస్తరణకు నిధులు

చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శివారు కాలనీ లన్నింటికి దశల వారీగా సీసీ రోడ్ల విస్తరణకు మరికొన్ని నిధులు కేటాయిం చనున్నట్లు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులోని అనంతారం రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ప్రతాపని పాండురంగయ్య, చిదిరాల శరత్, వెంకట్ రెడ్డి, జగన్‌లు పాల్గొన్నారు.

అగస్ట్ 22న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్ మాస్ లైన్) ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మహబూబాబాద్ మండలంలోని ఈదుల పూసపెల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 12 సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి ప్రజానీకానికి రేషన్ కార్డు లేక ప్రభుత్వ సబ్సిడీ సంక్షేమ పథకాలకు అనరులుగా మారుతున్నారన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందించాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్నవారికి రూ.10 లక్షల ప్రభుత్వ సహాయం చేసి ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వ సహాయం చేయాలన్నారు. వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి 12,500 జీవన భృతి, మహిళల స్వయం అభివృద్ధికి నెలకు రూ.2500 ప్రభుత్వ సాయం ఇవ్వాలన్నారు. తదితర డిమాండ్ల పరిష్కారానికి ఆగస్టు 22న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి ఆయా వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిళ్ళకంటి సూర్యం, కె.భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, కందాల రంగయ్య, ఈరెల్లి మల్లేష్ పెరుమండ్ల జానకి రాములు, బండపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ బోనాలు..



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తెలంగాణ సాంప్రదాయ సాం స్కృతిక బోనాలు తొర్రూర్ మండ లంలోని అన్ని గ్రామాల్లో ప్రతి సంవ త్సరం శ్రావణ మాసంలో తెలంగాణ ప్రజలు అత్యంత గొప్పగా నిర్వహించే ముత్యాలమ్మ బోనాల పండుగను బుధవారం పెద్ద ఎత్తున పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, అలంకరించిన బోనాలు చిన్నారి ఆడబిడ్డలు వైభవంగా నిర్వహించి అంగరంగ వైభవంగా పండగ వేడుకలను జరుపుకున్నారు. పాశ్చాత్య సంస్కృతి కి భిన్నంగా భారతీయ సంస్కృతి భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా బోనాలు ముత్యాలమ్మ పండుగ

హాజరైన ఎమ్మెల్యే రామచంద్రా నాయక్



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని గాలివారిగూడెం, వీరారం, అబ్బాయిపాలెం, తదితర గ్రామాలలో శ్రావణమాసం చివరి బుధవారం రావడంతో బోనాలు ముత్యాలమ్మ పండుగలను ఘనంగా నిర్వహించారు. గాలివారి గూడెం గ్రామంలో జరిగిన ముత్యాలమ్మ పండుగకు రామచందర్‌నాయక్ బోనం ఎత్తుకొని గుడి చుట్టూ తిరిగారు. గుడిలోని దేవతల ఆశీర్వాదం తీసుకొని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ముత్యాలమ్మ పండుగకు హాజరైన ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్‌ను గ్రామ పెద్దలు చలమల్ల నర్సింహారెడ్డి, చంద్రకాంతరెడ్డి, సుదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, రాములమ్మ కవితా రెడ్డి, చందు, మాజీ సర్పంచ్ ఏడెల్లి రామయ్య వెంకన్న, దామోదర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు



వేడుకలలో ప్రోటోకాల్ పాటించాలి
అన్ని వసతులు కల్పించాలి
కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం, ఎన్టీఆర్ స్టేడియం లో జరగబోయే 78 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారన్నారు. వేడుకలకు వచ్చే స్వాతంత్ర్య సమరయోధులు, పుర ప్రముఖులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అతిధులకు ప్రోటోకాల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని, గ్రౌండ్‌లో శానిటేషన్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని రోడ్ల భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధిపై ఫోటో ఎగ్జిబిషన్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, జడ్పీ సీఈవో నర్మదా, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఏఓ అభిమన్యుడు, డిహెచ్ఓ మరియన్న స్థానిక తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తా..

ముస్లింల ఆత్మీయ ఐక్యత సమ్మేళన సభలో ...
విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రానాయక్



నవతెలంగాణ-మరిపెడ

ఈదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్ళను, మతం పేరుతో రాజకీయాలకు వాడుకోవటం దురదృష్టకరమని, నేను మాత్రం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానని, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రాంచంద్రానాయక్ అన్నారు. బుధువారం మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు సీతారంపురంలోని మస్జిద్-ఎ-రహమానియ్యా సదర్ కమిటీ ఆధ్వర్యంలో "ఆత్మీయుల ఐక్యత సమ్మేళనం" సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్, ఎంబిటి రాష్ట్ర అధ్యక్షుడు అంజాతుల్లా ఖాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ రామచంద్రానాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు.గత 10 సంవత్సరాల పాలనలో బిజెపి, బీఆర్ఎస్.ప్రభుత్వం ముస్లింలను మోసం చేసిందన్నారు . దేశంలో ఉన్న సర్వ మతాలను ఐక్యం చేయడం కోసం రాహుల్ గాంధీ నేతత్వంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జోడోయాత్ర నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు .ఈ దేశంలో ముస్లింల తర్వాత గిరిజనులు ఏపనినైనా చేసుకొని బతకటానికి సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం, దళిత గిరిజనుల ఐక్యతను చాటుతూ అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నామన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో సంవత్సరానికి 3 వేల ఇండ్లు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వంలో మంజూరైన ఇండ్లు సక్రమంగా నిర్మించకపోగా అర్హులైన వారికి మొండి చేయి చూపారని పరోక్షంగా బీఆర్ఎస్ పై మండిపడ్డారు. రానున్న కాలంలో అర్హులైనవారందరికీ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరిపెడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు మజీద్ నిర్మాణం కోసం తమ దృష్టికి వచ్చిదన్నారు. పరిశీలించి నిర్మాణానికి కృషి చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డిభరత్ చంద్ర రెడ్డి, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షుడు తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అఫ్జల్, మాజీ సర్పంచ్ బానోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష ఎస్.కె అఫ్జల్, బది ఉజ్జమా, సాదిక్, సాజిద్, సర్వర్, యాకూబ్ పాషా, ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

సొసైటీలో రూ.కోటి తొంభై ఎనిమిది లక్షల రుణమాఫీ



సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

సొసైటీలో రూ.కోటి 98 లక్షల రుణమాఫీ అయిందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం రూ.2 లక్షల రైతు రుణమాఫీ రెండు దఫాలుగా మాఫీ చేశారని వారన్నారు. అయితే బయ్యారం స్థానిక సహకార సంఘంలో దాదాపు 778 మంది రైతులకు రూ.కోటి తొంభై ఎనిమిది లక్షల నలభై రెండు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు రైతులకు రుణ మాఫీ కావడం జరిగిందని తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం జారీ చేసిన రుణమాఫీ 2024 పథకం సర్క్యులర్ ఏదైతే ఉందో ఆ నిబంధనల ప్రకారం డీసీసీబీ వారు మొదట పోడు భూముల మీద రుణమాఫీ పొందిన పోడు రైతులకు తిరిగి రుణం మంజూరు చేసే అవకాశం కల్పించరాదని, జిల్లాలో అన్ని సొసైటీలకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ఇదే విషయంపై సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. ఈప్రాంతంలో ఎక్కువ మందికి రైతులు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, వారిలో పోడు పట్టాలు కలిగి ఉండి రుణమాఫీ వచ్చిన పోడు దారులకు రుణమాఫీ మొత్తాన్ని తిరిగే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆసమస్యపై సంబంధిత వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలియపరచడంతో వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడగా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూమి పట్టాలున్న రైతులందరికీ ఎంత రుణమాఫీ అయితే వచ్చిందో ఆరుణమాఫీని పోడు రైతులకు వారి పాస్ పుస్తకాలను సంఘ ఆధీనంలో ఉంచుకొని పూర్తిస్థాయిలో పోడు రైతులకు రుణ సౌకర్యం కల్పించుటకు సర్క్యులర్ జారీ చేశారని వారు తెలియజేశారు. ఈఅవకాశాన్ని పోడు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి యొక్క గ్రామాల్లో పోడుదారులందరికీ తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జులకంటి సీతారాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి
టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల కమిటీ
నల్ల బ్యాడ్జీలతో నిరసన, ర్యాలీ
నివాళులర్పించిన జర్నలిస్టులు



నవతెలంగాణ-గూడూరు

:ఆర్థిక భారంతో ఆత్మహత్యకు పాల్పడిన వరంగల్ జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యోగి రెడ్డి ఆత్మహత్య చేసుకో వడాన్ని నిరసిస్తూ బుధవారం గూడూరు మండల కేంద్రంలో టీయూ డబ్ల్యూజేయూ(ఐజేయూ) గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. గూడూరు అటవీ శాఖ కార్యాలయం నుంచి అంగడి సెంటర్‌లో ఉన్న అమరవీరుల స్తూపం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు . జర్నలిస్టు యోగి రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలి, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణలు మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలిచి ప్రజా సమస్యలపై పోరాడిన యోగి రెడ్డి ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో తన కూతురుతో పాటు ఆత్మహత్య చేసుకోవడం జర్నలిస్టు లోకాన్ని కలిచివేసిందని అన్నారు. కనీసం ఇంటి అద్దె చెల్లించలేని దుస్థితిలో యోగిరెడ్డి కుటుంబం ఉండడం బాధాకరమన్నారు. సమాజ హితం కోసం ప్రతిరోజు అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా ఇలాంటి ఎన్నో ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల హక్కులను కాపాడాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు ఇళ్ల స్థలాల పేరిట కాలయాపన చేశాయని పేర్కొన్నారు. యోగి రెడ్డి ఆత్మహత్యతోనైనా ముగింపు పలకాలని , వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. యోగి రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం రూ, 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల ప్రధాన కార్యదర్శి భూక్యా మంగీలాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య, నాయకులు కమటం సంతోష్, కన్న వెంకటేశ్వర్లు, ఈసం సురేష్, ఎండి యాకుబ్ అలీ, బానోతు నరసింహ, బుర్గు నవనీత్ కుమార్, భీమగాని యాదగిరి, ఎల్లంకి వెంకటేష్, మంతాపురపు యాకయ్య, గంధసిరి రవీందర్ , పానుగంటి అజయ్ కుమార్, దేసు సురేష్ , పెరమండ్ల శ్రీనివాస్, లింగాల కిరణ్ కుమార్, పొన్నం రాకేష్, సుమన్, అంబటి ప్రసాద్, వెంకటాచారి, బ్రహ్మ చారి లు పాల్గొన్నారు.

తొర్రూర్ ఎస్సైగా ఉపేందర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా జి.ఉపేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై జగదీష్ ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా పెద్దవంగర ఎస్సైగా చేస్తున్న ఉపేందర్ తొర్రూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలి

నవతెలంగాణ-గార్ల:

సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీటిని అందించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో బుధవారం జరిగిన అ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మధు మాట్లాడుతూ ఏజెన్సీకి తలాపున ఉన్న గోదావరి జలాలను ఏజెన్సీ ప్రాంతాలకు తరలించకుండా మైదాన ప్రాంతానికి తీసుకెళ్తున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు నోరు విప్పడం లేదని అందోళన వ్యక్తం చేశారు. రోళ్ళపాడు చెరువును రిజర్వాయర్ గా చేసి సీతారామ ప్రాజెక్టు నీళ్లను మళ్లించి ఏజెన్సీ ప్రాంతానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల రెండు న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు జడ సత్యనారాయణ, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, జిల్లా నాయకులు హెచ్.లింగన్న, జి.సక్రు తదితరులు పాల్గొన్నారు.

నేల పాలైన పత్తి చేను.. కౌలు రైతు పరేషాన్..



నవతెలంగాణ-ఇనుగుర్తి

నాలుగు రోజులుగా పొద్దంతా తీవ్రమైన ఎండ.. రాత్రంతా ఈదురు గాలులతో కురుస్తున్న వర్షాలతో తెల్ల బంగారం పంట పూత కొచ్చే సమయంలో మంగళవారం అకాల వర్షంతో దెబ్బతీసింది రైతులను నష్టాల పాలు చేసింది. గత పది రోజులుగా రాత్రి సమయంలో వర్షం కురుస్తూ ఉదయం పూట వ్యవసాయ పనులకు సమయం ఇచ్చుకుంటూ ఉంది. దీంతో మండలంలోని రైతులకు పత్తి పంటపై ఆశలు పుట్టాయి.. అంతలోనే వర్షానికి నేలమట్టమయింది. దీంతో మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన కౌలు రైతన్నకు చెప్పుకోలేనంత దెబ్బ తగిలింది. వివరాల్లోకి వెళితే .మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కౌలు రైతు గూడాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తాను నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి పంట వేశానని, రాత్రి వచ్చిన భారీ గాలివానకు పత్తి చేను మొత్తం నెలమట్టమైందని వాపోయాడు. ఇప్పటివరకు రూ.లక్ష 50 వేల పెట్టుబడి అయిందని, తనని ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని కోరాడు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ మాకే అప్పగించాలి

మరిపెడ దళితుల వినతి



నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించి ఒక కమిటీ హాల్ ను గత 3 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది. అట్టి కమిటీ హాల్‌ను ఆ కమ్యూనిటీకి సంబంధించిన వారికి అప్పజెప్పకుండా మున్సిపాలిటీ పరిధిలోనే ఉంచుకొని మున్సిపాలిటీ అవసరాల నిమిత్తం వాడుకోవడం జరుగుతుందని పేరు మాది వాడుకునేది మీరా.? ఈ ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను మాకే ఇవ్వాలని మరిపెడ దళితులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలోని మున్సిపాలిటీ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్,11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరుశురాములు, గ్రామ పెద్దలు పోస్ట్ వెంకన్న, ఎడెల్లి సైదులు, భాషిపంగు వెంకన్న, భాషిపంగు మల్లయ్య, భాషిపంగు వీరబాబు, గోల్కొండ వెంకన్న, మట్టె జగదీశ్, ఎడెల్లి శివ, భాషిపంగు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రణధీర్ ఆరోగ్యానికి ఎంపీ వద్దిరాజు చేయూత



నవతెలంగాణ -ఇనుగుర్తి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వో సి)ని ఇప్పించారు. ఎంపీ రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన నిరుపేద దుబ్బాక రవి 22ఏళ్ల కుమారుడు రణధీర్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నట్లు తెలిసి మెరుగైన చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు సిఫార్సు చేశారు. ఎంపీ వద్దిరాజు సిఫార్సు లేఖను అధికారులు వెంటనే పరిశీలించి రూ.2లక్షల ఎల్‌వోసీని మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రణధీర్ తండ్రి రవికి బుధవారం ఎంపీ రవిచంద్ర అందజేశారు. ఈ సందర్భంగా రవి ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

యువత యూత్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ నలభై సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా ముదురుకోల సందీప్, పలుస రాకేష్ గౌడ్,ఎండి షబ్బీర్ ఉపాధ్యక్షులుగా గుండా కార్తిక్ ప్రధాన కార్యదర్శిగా, తండా సుమన్, కోశాధికారిగా టేకుల శ్రీకాంత్ సహాయ కార్యదర్శిగా, ఆర్గనైజింగ్ కమిటీ గుండా కమలాకర్ , ముదురు కోల రాజేష్ ముఖ్య సలహాదారులుగా కోమాకుల రమేష్, అడప రమేష్, ముదురు కోల రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, తండ రామయ్య, నలగుర్తి ఉప్పలయ్య, పలుసా వెంకన్న, తండ శ్రీను, అరిగె విజేందర్, ప్రవీణ్, తండ సంపత్, ఎటురోజు సత్యనారాయణ, పబ్బతి రాజేందర్, పబ్బతి సారంగపాణి, ఏటురోజు పరిపూర్ణాచారి, ముదురుకోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో ఘనంగా బోనాల పండుగ

పోలీసుల భారీ బందోబస్తు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణంలో బుధ వారం బోనాల పండుగను మహి ళలు అత్యంత వైభవంగా జరుపు కున్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని ముత్యా లమ్మ గుడి వద్ద ముత్యా లమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఆ తల్లికి మొక్కులు చెల్లించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలను చేపట్టారు. మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించారు.